# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

Hundredth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 10th July, 1968.

The House met at Half-Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

## ORAL ANSWERS TO QUESTIONS.

### LOANS FOR DEVELOPMENT OF FRUIT GARDENS

2565—

*5317 Q.— Sri T. C. Rajan (Palamaner):— Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether it is is a fact that nearly 32 lakhs of rupees were given as loans in the year 1957-61 towards development of Fruit Gardens which are being misused by loanees;

(b) whether it is a fact that information regarding recovery of Short-term loans amounting to Rs. 5 lakhs disbursed in the year 1957-62 for the development of fruit gardens which should have been recovered by 1964 was not available in the outstanding recoveries;

(c) what would be the outstanding recoveries so far;

(d) have the loanees fully fulfilled the conditions of the loans;

(e) what are the steps that the Government has taken against those who have failed to fulfil the conditions; and

(f) what are the names of loanees those who have taken more than Rs. 10,000 as loan?

The Minister for Agriculture (Sri P. Thimma Reddy):— An amount of Rs. 31,76,882 was given as long term loans and an amount of Rs. 5,47,724 was given as short term loans.

(b) The figures of recoveries effected so far are awaited from all Collectors.

(c) Rs. 38,08,402-69 P.

(d) No, Sir. Some loaneees have not fulfilled the conditions of the loans.

(e) In case of loanees against whom summary recovery orders are issued actions is being taken by the Revenue Department as per Revenue Recovery Act.

(f) There are no such cases.

శ్రీ టి. సి. రాజన్ :—ఈ లోన్సు 57 నుంచి 61 వరకు యిచ్చారు. 10 సంవత్సరాలు అవుతోంది—కలెక్టర్సు నుంచి రిపోర్ట్సు రాకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చిన్న ఇబ్బంది ఉన్నది. కొంతమంది తోటలు వేశారు. వర్షాభావంతో ఎండిపోవడం జరిగింది. Recovery orders వేశారు. నేను వచ్చిన తరువాత అప్పీల్ చేస్తే—తోటలు వేడి మించిన కారణాలతో ఎండి పోయినప్పుడు—instalments తో వసూలు చేయాలి, సమ్మరీ వసూళ్లు చేయకూడదు అన్నప్పుడు మళ్ళీ పునర్విచారణకు పోయినది.

శ్రీ ఆర్. రాజగోపాల్ రెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :—కొన్ని లక్షలు యిచ్చామని చెబుతున్నారు. జిల్లాలవారీగా వివరాలు చెబుతారా ? కడప జిల్లాలో చెప్పండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి : —కడప—57-58 లో 40 వేల చిల్లర, 58-59 లో 1 లక్ష 10 వేలు ; 59-60 లో 52 వేలు ; 60-61 లో 42 వేలు ; Rs. 2,76,000 has been given to Cuddapah.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) : —32 లక్షల లోన్స్ యిచ్చారు. దీనివల్ల Fruit Garden average ఎంత కల్టివేషన్‌లోకి వచ్చింది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : —ఆ వివరాలు లేవు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—38 లక్షలు బకాయీలున్నవన్నారు.

Sri P. Thimma Reddy :—These are loans given to be recovered not subsidised.

శ్రీ డి. వెంకటేశం :—కాని దీనిని వసూలు చేయడంలో సాధకబాధకాలున్నవని చెప్పారు. దాదాపు 10 సంవత్సరాలప్పుడు తోటలు నాటి national calamities వల్ల వసూలు కాలేదని అన్నారు. అసలు 10 సంవత్సరాలక్రితం నాటారో లేదో ఏ certificate ను బేస్ చేసి ఉత్తర్వు జారీ చేశారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కొన్ని చోట్ల చచ్చిపోయినవి. గుంతలు తీసి నాటినారు. Revenue entries ఉన్నవి. చచ్చిపోయినవి. ఏమి చేయాలని గవర్నమెంటుకు రిపోర్టు చేసిన కేసులున్నవి.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—Instalments కట్టవలెను కదా ? Due అయినప్పుడు వసూలు చేయకుండపోవడం తరువాత కొంతకాలానికి నోటీసు యివ్వడం జరిగింది. ఇప్పుడు loan amount spread over చేశారా ? కొత్త లోన్సు యివ్వకుండా పోతున్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇవ్వడం, వసూలు చేయకుండా పోవడం లేదు. It is being recovered under the Land Revenue Recovery Act. వసూలు చేయకుండ పోవడం లేదు. అసలు తోట వేయకుండ ఉంటే—we have to recover summarily.

శ్రీ ఎ. మాధవరావు :—Land Revenue Act క్రింద ఏ ఒక్కటైనా లోన్ వసూలు చేశారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : —ఎక్కువ చేశాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—Loans యిచ్చేటప్పుడు ఆలోచన లేకుండ చాలా ఉదారంగా యిచ్చి, యిక యిప్పుడు డబ్బు లేదని అంటున్నారు. తిరిగి వసూలు చేసేటప్పుడు సమస్యగా ఉంటున్నది. మొక్కలు వేస్తే నష్టపడిన వారున్నారు. అసలు మొక్కలు లేకుండ తోటం పేర డబ్బు తీసుకొని కట్టనివారున్నారు. పెద్ద పెద్ద మొత్తాలు 10 వేలు అంత పెద్దవి కాకుండా, నాలుగయిదు వేల కంటె ఎక్కువ యివ్వకుండ చూస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది సమస్య కాదు. Highest amount given is Rs. 3,000 only. Subject to a maximum of Rs. 3,000 for an individual loanee and then short-term loans subject to a maximum of Rs. 400 per loans. జాగ్రత తీసుకొనే రిపోర్టు మీద ఆధారపడి యిచ్చారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఎన్ని సంవత్సరములవరకు interest లేదు?

Sri P. Thimma Reddy ;—These were advanced (short term loans) for rejuvenation of the existing old orchards at 65 acre subject to a maximum of Rs. 450 per individual loanee. This is for rejuvenation—short term loans—and then the long term loans subject to a maximum of Rs. 3,000. చాల జాగ్రత్త తీసుకునే యిచ్చారు. కాని experts ప్రతిరోజు ఉంటారుకదా? (నవ్వు)

శ్రీ బి. గంగసుబ్బరామరెడ్డి (కాళహస్తి) :—ఎకరానికి యింత యిచ్చిన తరువాత ఎన్ని సంవత్సరాలు interest లేదు? crop కూడ వచ్చిన తరువాత interest కట్టుతారా? subsidy ఉన్నదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సబ్సిడీ లేదు. కొన్ని సంవత్సరాలైన తరువాత కలెక్షన్ మొదలుపెట్టుతారు. Interest is 4½% or so.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—లోన్సు కట్టడం లేదన్నారు. న్యాయంగా తీసుకొన్న మొత్తంకన్న ఎక్కువ ఖర్చుపెట్టి శ్రమచేసి climatic conditions సరిగా లేక నష్టపడితే వారి విషయంలో reconsider చేయుటలో వాయిదా యివ్వడమో లేక తోసేసే విషయం ఆలోచన వున్నదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తోసేసే విషయం ఆలోచనలో లేదు. వాయిదాలు యివ్వడం ఆలోచనలో ఉన్నది.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) :—"Misuse by lonees" అన్నారు. Misuse చేసిన కేసులు తమదృష్టికి ఏమి వచ్చినవి? గాడ్రెన్సు పెంచితే నష్టమైనదని, write off చేయమని వ్రాస్తే write off చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—'Misuse' అంటే బావి త్రవ్వితే పడదు. మన డబ్బు వాడితే వసూలు చేస్తున్నాము; write off చేసే క్వశ్చన్ యిందులో లేదు.

శ్రీ కె. మునిస్వామి (సత్యవేడు) :—సత్యవేడు తాలూకాలో హరిజనులకు lands assignments యిచ్చారు. ఆ భూములు సాగుకు లాయకు కాదు అన్నారు,

విచారిస్తే పళ్ళ తోటలకు అనుకూలం అన్నారు. అట్లాంటి వారికి యీ లోన్సు యిస్తారా.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Information లేదు, ఆలోచన చేయవలసిన విషయం అని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఈ long term loans, short term loans గార్డెన్సు పెంచి పళ్లు పండించటానికి కదా? ఈ లోన్సు యిచ్చి పది సంవత్సరాలైనది. కాని పళ్లు పండలేదు. ఈ loans write off చేస్తే బాగుంటుందికదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తెలియని సంగతులు తెలిసినట్లు చెప్పితే కష్టము.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ప్రత్తిపాడు) :—గవర్నమెంటు loans ఎక్కువగా ఏ జిల్లాలో యిచ్చినది? East Godavari District లో యిచ్చిన loan యెంత? ఇంకా recovery అవవలసిన loan యెంత?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—East Godavari District లో కాకినాడ అక్కడ యిచ్చి ఉండేది రూ. 1,72,000. అక్కడ తోటలు వేసినట్లు మంచి reports వస్తున్నాయి.

శ్రీ ఎం. వీరరాఘవరావు :—ఎక్కువ లక్షలు ఏ జిల్లాలో యిచ్చారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—శ్రీకాకుళం జిల్లాలో 2½ లక్షలు. విశాఖపట్టణం జిల్లాలో రూ. 2½ లక్షలు. Krishna District Vijayawada nearly Rs. 2½ lakhs. అనంతపురం జిల్లా 2½ లక్షలు. కడప జిల్లా 2½ lakhs. చిత్తూరుజిల్లా Rs. 2½ lakhs. ఇవి రెండు లక్షలకుపైగా ఉండేటటువంటివి.

శ్రీ జె. మల్లారెడ్డి (పెద్దపల్లి) :—ఇప్పుడు వ్యవసాయ శాఖ చేసే మంచి పనులలో యిది ఒక మంచి పని అని నేను భావిస్తున్నాను. పండ్లతోటలు నాటటం అనేది శాశ్వతమైన విషయం. దీనితో అనేక సంవత్సరాలపాటు మన రాష్ట్ర రైతులు లాభపడేటటువంటి విషయం. డబ్బు దీనికి చాల తక్కువ ఉన్నది. ఈ కార్యక్రమానికి తక్కువ చేస్తున్నారు కాబట్టి ప్రతి సంవత్సరం ఎక్కువ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌరవనీయ సభ్యులతో నేను ఏకీభవిస్తాను.

శ్రీ టి. సి. రాజన్ :—నా ప్రశ్నలో (బి) లో short term loans క్రింద 5 లక్షలు యిచ్చి వుండేది ఈ outstanding recoveries list లో కనబడడంలేదు. ఆ వివరాలు లేవు. నిజమేనా అన్నదానికి answer చెప్పలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Recovery ఉన్నది.

శ్రీ టి. సి. రాజన్ :—దానికి వివరాలే లేవు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఎందుకంటె జిల్లాలమీద ఇచ్చి వుండేవి. Collectors నుంచి రావాలి. Collectors అంటే తహసిల్‌దార్ నుంచి రావాలి. They were not available to collect all the facts.

శ్రీ టి. సి. రాజన్ :—కలెక్టర్స్ దగ్గరనుంచి వివరాలు చేరలేదు అనేది నిజమేనా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నిజమే.

### PAYMENT TO CANE SUPPLIERS

2566—

*5367 Q.—Sri P. Madhusuhana Reddy (Kamareddy):— Will the hon Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Management of the Nizam Sugar Factory, Bodhan is not paying the price of Rs. 110 per tonne as determined by the Government on 13-12-967 to the suppliers of Banswada and Bodhan ;

(b) if so, the nature of immediate action, Government propose to take in the matter in the interests of suppliers; and

(c) whether the Government is aware of the fact that the Nizam Sugar Factory, Bodhan is not entering into contracts with the suppliers for the supply of cane from Banswada during 1968-69, and the action taken by the Government on this complaint of contravention of Sugarcane Act?

Sri P. Thimma Reddy :— (a) No, Sir.

(b) Does not arrise.

(c) It is reported that the factory had entered into agreements for the supply of a quantity of 35,607 tonnes of cane till about over 24.6. 1968 from Banswada Taluk which is more than due average quantity of cane supplied by the cane growers inthe area. No specific instances of rejection by the factory of the offers of cane supply by cane growers are stated to have been brought to the notice of Cane Commissioner who is the authority to take action in the matter.

ఒక గౌరవ సభ్యుడు :—వచ్చే season కొరకు Cooperative sector sugar factory గాని బోధన్ sugar factory గాని చెరకు సప్లయిదారులకు ప్రభుత్వం గత సంవత్సరం 110 రూపాయలు ఏ మాదిరిగా నిర్ణయించారో అదే మాదిరిగా వచ్చే సంవత్సరం కూడ ధర నిర్ణయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—Government of India fixed prices 76 Rupees and odd. అది basic price. వచ్చే సంవత్సరం cane ఎట్లా వుంటుందో supply position చూసుకొని నిర్ణయించడం జరుగుతుంది.

### COLLECTION OF RAILWAY CESS BY EX-DISTRICT BOARD OF NELLORE

2567—

*1502 (Q) Q.—Sri R. Mahananda :— Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the erstwhile District Board, Nellore has collected Railway cess, standing that a Railway line will be constructed from Padugupadu to Donokonda (via) Kanigiri in Nellore District and how much was collected; and

(b) whether the State Government propose to recommend this line to the Central Government?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy):—(a) The defunct District Board Nellore was getting Railway Cess prior to 1920 and thereafter, there were no collections to that fund. As the connected old records are not available, it is not known whether the Railway Cess under reference was collected for the construction of

Railway line from Padugupadu to Donakonda (via) Kanigiri in Nellore or for other purposes.

(b) There is no such proposal.

శ్రీ ఆర్. మహానంద :—అసలు ఎంత వసూలు చేశారు అనేది ఏమైన లెక్కలు ఉన్నాయా? వసూలు అయితే డబ్బు ఎక్కడ ఉన్నది. ఆ డబ్బును దేనికోసం utilize చేస్తున్నారు?

శ్రీ టి. రామస్వామి :—1937-38 లో లెక్కచూస్తే 5,83,979 రూ.లు ఉన్నది. ఇప్పుడు 21,454 రూపాయలు ఉన్నది. ప్రతిసంవత్సరం దానిలోనుంచి ఖర్చుపెడుతున్నారు.

శ్రీ ఆర్. మహానంద :—ఏ purpose కోసం వసూలు చేశారు. ఇప్పుడు ఏ purpose కోసం ఖర్చుపెడుతున్నారు. అలా ఖర్చుపెట్టేది గవర్నమెంటు permission తీసుకొని ఖర్చుపెడుతున్నారా?

శ్రీ టి. రామస్వామి :—Railway lines వేయడానికి వసూలు చేశారు. రూపాయికి మూడు పైసలు. నయాపైసలు కాదు. పూర్వపు పైసలు. తరువాత ఈ డబ్బు 1920 లో లప్సుచేయడమైనది. అది capital works కోసం ఖర్చు పెడుతున్నారు. Roads, buildings, schools వీటికి Government permission తో, గవర్నమెంటు sanction తో ఖర్చుపెడుతున్నారు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—B కి లేదు అని చెప్పారు. కాని ఒంగోలు నుంచి నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్‌కు line ఒకటి proposal ఉన్నది. అది Government of India కు పంపించారు. కనిగిరి నుంచి దొనకొండ నుంచి రావడం అనే ఆ ఆలోచనను కూడ పొందుపరచి Government of India కు recommend చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—ఈ line గురించి ఆలోచన లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఒక line ఉన్నది. ఒంగోలు నుంచి కనిగిరి మీదుగా హైదరాబాద్‌కు. ఇది కూడ అంతే. ఒంగోలు నుంచి కనిగిరి, దొనకొండ, నాగార్జున సాగర్ నుంచి పోవచ్చుగదా! ఆ విధంగా ఏమైన recommend చేసి పంపించే దానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ టి. రామస్వామి :—ఆలోచిస్తాము. దీనికి కూడ ఆలోచించడానికి అభ్యంతరం ఏమి లేదు.

శ్రీ ఎ. మాధవరావు :—1925 దాకా railway fund వసూలు చేశారని ఉన్నది. Accounts లేవు అన్నారు. అటువంటి సందర్భంలో దానికోసం earmark చేసినది గవర్నమెంటువారు మార్చి యింకొక దానికి ఉపయోగించడానికి అధికారం ఎక్కడైనా ఉన్నదా? దానిని ఎప్పుడైనా ఆలోచించారా ?

శ్రీ టి. రామస్వామి :—Account లేదని కాదు. Account ఉన్నది money ఉన్నది. ఇది ఏ line కోసం వసూలు చేశారు, అది మాత్రం లేదు.

శ్రీ ఎ. మాధవరావు :—మార్చే దానికి అధికారం ఉన్నదేమో ఎప్పుడైనా ఆలోచించారా ? Have you consulted any legal opinion that it could be used for other purposes ?

శ్రీ టి. రామస్వామి :—నేను చెప్పడానికి నాదగ్గర information లేదు అనుకోండి. అప్పుడు ఆలోచించే ఉంటారు. Legal opinion consult చేసే యివి ప్రతి సంవత్సరం ఖర్చు పెడుతూనే ఉన్నారు. 1937 లగాయితు ఖర్చు పెడుతూ వస్తున్నారు

శ్రీ ఎ మాధవరావు :—అట్లా అయితే ఆ fund నిలిపివేయకూడదు ? ఇంక దేనికోసం ? ఆ fund ఉపయోగించనప్పుడు వసూలు చేయడం నిలిపివేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— 1920 లో వసూలు చేయడం ఆపు చేశాము. ఇవ్వాళ వసూలు చేయడం లేదు.

Mr. Speaker :—Under the Madras Local Cess Board, railway cess fund can be diverted for some other work-capital work. The only thing is in two special meetings, they have got to sanction it and then obtain the sanction of the Government before spending that money. It is true that this thing is ear-marked for a particular purpose, but they can divert it by getting a resolution passed in two special meetings and finally get the approval of the Government.

### SEIGNIORAGE FEES

2568—

*5141 Q.— Sarvasri P. Subbaiah, K. Govinda Rao (Anakapalli) and S. Vemayya (Sarvepalli) :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state.

(a) whether it is a fact that cesses on seigniorage fees remitted by M/s. Andhra Cement Co., Ltd. Nadikudi Mines, Guntur District has not been paid to the local bodies i. e., Nadikudi Gram Panchayat Piduguralla Panchayat Samithi, Guntur Zilla Parishad since 1-10-1960;

(b) whether it is a fact that the Sarpanch, Nadikudi Gram Panchayat has issued legal notice to the Government under section 80 of C. P. C. through the Advocate Sri J. Janakiramarao on 5-7-67;

(c) if so, the action taken for immediate payment;

(d) whether there is any proposal with the Government to authorise the Tahsildar, Palnad Tq., to adjust the amounts of cesses on seigniorage fees also to the concerned local bodies regularly, like cesses on land revenue to save the delay; and

(e) if not, the reasons therefor?

Sri T. Ramaswamy:— (a) & (c) Orders for adjustments of the cess on seigniorage fees due to the P. R. Institutions upto the period 31-3-62 were issued on 14-3-1963.

Action for the adjustment of the cess amount due for the period 1962-63 onwards will be taken after the accounts under the A. P. Land Revenue (Enhancement) Act, 1967, are settled.

(b) Yes, Sir. The legal notice was received by the Government on 12-7-1967.

(d) Necessary instructions have been issued on 22-6-68 to the Tahasildar, Palnad and the Collector, Guntur.

(e) Does not arise in view of answer to (d).

శ్రీ పి. సుబ్బయ్య :—Necessary instruction అంటే యివ్వమనే orders pass చేశారా లేకుంటే ఏదైన వారిపైన యింకా ఆలోచన చేసి పరిష్కారం చేయమని చెప్పారా ?

శ్రీ టి. రామస్వామి :—1962 వరకు యిచ్చేయమని orders చేశాము. 4-2-68 న payment కూడ చేసినట్లు ఉన్నది. 1962 తరువాత ఈ accounts తేలేవరకు యివ్వడానికి అవకాశం లేదు. Accounts 31-7-68 కి దాదాపుగా తేలుతాయని రెవెన్యూ బోర్డువారు చెప్తున్నారు. తరువాత యిస్తాము.

శ్రీ కె. గోవిందరావు :—62 నుంచి 68 వరకు, అంతకుముందు వసూలు చేసినటువంటిది అంతా ఏమి చేస్తున్నారు. ఇదంతా వారికోసం remit చేసిన account. గవర్నమెంటు రెవెన్యూస్‌లో కలుపుతున్నారా ? ఏమి చేస్తున్నారు ?

శ్రీ టి. రామస్వామి :—కొంచెం ఆలస్యం అయింది. 16-2-66 వ తేదీన ఆయన గ్రామ పంచాయితీ సరపంచ్, నడిపూడి. గవర్నమెంటుకు వ్రాశారు మాకు సెస్సులు adjust చేయవలసిందని తరువాత Collector తో correspond చేసిన తరువాత ఆయన 7-2-67 వ తేదీన సెస్సు యిచ్చేయవచ్చునని గవర్నమెంటుకు వ్రాశారు. ఈ లోపున Supreme Court వారు Land Revenue Enhancement Act రద్దు చేయడంవల్ల accounts మళ్ళీ settle చేయవలసిన అగత్యం కలిగింది.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—జిల్లా పరిషత్తుకు ఎంత పర్సెంటేజ్ ; పంచాయితీ సమితికి ఎంత పర్సెంటేజ్ ; ఎంత ఎమౌంట్ పే చెయ్యాలని ఆర్డర్స్ పాస్ చేశారు ?

శ్రీ టి. రామస్వామి :—జిల్లా పరిషత్తుకు అయిదు పార్టు అయితే పంచాయితీ సమితికి-ఆరు ; పంచాయితీకి-ఏడు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—సీనరేజ్‌కు సంబంధించి వసూలు చేసినప్పుడు వారి పోర్షన్ వారికి ఎప్పటికప్పుడు యివ్వాలి. దానికి సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఎందుకు అడ్డం పెడుతున్నారు ?

శ్రీ టి. రామస్వామి :—సెస్ రెవిన్యూపై ఆధారపడి వుంటుంది. అది అగ్రికల్చరల్ లాండ్ కానీ, ఇతర ఉపయోగముల నిమిత్తం కానీ లాండ్ రెవిన్యూ రద్దు చేసినప్పుడు యిది కూడా రద్దు చేయబడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ ఇన్‌ఫర్ మేషన్ కరెక్టు కాదు సీనరేజ్‌కు, లాండ్ రెవిన్యూకు సంబంధం లేదు. సీనరేజ్‌లోని పోర్షన్ వారికి యివ్వాలి. సుప్రీం కోర్టు జడ్జిమెంటు లాండ్ రెవిన్యూ అడిషనల్ ఎసెస్‌మెంట్‌కు సంబంధించినది. మరి వారు అట్లా ఎందుకు చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—అది ఎగ్జామిన్ చేయించండి.

శ్రీ టి. రామస్వామి :—ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ ఎస్. వేమయ్య :—ఈ సెస్‌కు, లాండ్ రెవిన్యూకు సంబంధం వున్నది కాని, సీనరేజ్, మైన్స్-ఫారెస్టు వగైరాల కన్నింటికీ సంబంధం లేదు. దానికి, దీనికి సంబంధం లేకుండానే వసూలు చేయవలసి వుంటుంది. మంత్రిగారు పొరబాటుగా చెబుతున్నారు. అది ఎగ్జామిన్ చేయిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— స్పీకర్‌గారు కూడా చెప్పారు ; ఎగ్జామిన్ చేయిస్తాను.

### P. H. CENTRE AT BETHAMPUDI

2569 —

*2448 Q. — Sri T. Purushothama Rao (Wardhanpet) :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the primary health centre at Bethampudi in Sudimella Panchayat Samithi, Khammam district has been constructed with an amount of Rs. 10,000 from the Bethampudi Panchayat Funds ;

(b) if so, whether there is any provision to construct Primary Health Centres from the Panchayat Funds which are to be built with public contributions ;

(c) whether the Panchayat is empowered to sanction and construct Primary Health Centres and whether the Collector can approve it ;

(d) whether there is any rule that the local bodies should not contribute more than 1/6th of the total deposit ; and

(e) the action taken so far by the Government in this regard ?

Sri T. Ramaswamy :— (a) No Sir, No Primary Health Centre building has been constructed either at Bethempudi or Sulhanagar the sanctioned place for location of the Primary Health Centre. But the Gram Panchayat, Bethampudi contributed a sum of Rs. 8000 for construction of the Primary Health Centre.

(b) No Sir,

(c) No Sir,

(d) No Sir,

(e) The matter is under consideration of Government.

శ్రీ ఆర్. మహానంద :— ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడానికి పది వేల రూపాయిల డొనేషన్. రెండెకరాల భూమి వుండాలి. ఇక్కడ ఎనిమిది వేల రూపాయిలు మాత్రమే వసూలు చేశారు అంటున్నారు. ఎనిమిది వేలే వసూలు చేస్తే కాన్‌స్టిట్యూట్ చేయడానికి అధికారం లేదు? పదివేలు, రెండెకరాలు వుండాలి. అది ఎట్లా జరిగింది. అలాగే, దీనికి సంబంధించి బిల్డింగ్స్ కట్టడానికి గవర్నమెంటు కొంత గ్రాంట్ శాంక్షన్స్ చేయడం, కడుతూ మధ్యలో అది ఆగిపోవడం జరిగింది. అయిదారు సంవత్సరాలుగా ఆ గోడలు అట్లాగే వున్నవి. కంప్లీట్ చెయ్యడానికి గవర్నమెంటు మళ్ళీ గ్రాంట్ రిలీజ్ చేస్తుందా?

శ్రీ టి. రామస్వామి :— గవర్నమెంటు యింకా ఎక్స్‌ట్రాగా గ్రాంట్ ఏమీ రిలీజ్ చెయ్యదు. 28 వేల రూపాయిలు యివ్వడం జరిగింది. ఆ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌పై బాన్ యింపోజ్ చెయ్యడంవల్ల కన్‌స్ట్రక్షన్ జరగడం లేదు.

శ్రీ మహమ్మద్ రజాబాలి (ఖమ్మం) :— ఖమ్మం జిల్లాలో హెల్త్ సెంటర్స్ ఏర్పాటు విషయంలో రూల్సుకు భిన్నంగా పంచాయితీ నిధులనుంచి ఎందుకు ఖర్చు పెట్టారో చెబుతారా?

శ్రీ టి. రామస్వామి :—ఇది శాంక్షన్‌కు విరుద్ధమే. ఎందుకంటే—గవర్నమెంటు పి.హెచ్.సి. బిల్డింగ్సుకు శాంక్షన్ చేసినప్పుడు యివి ప్రజలనుంచి వసూలు చేయమన్నారు. ఇక్కడ కలెక్టరు శాంక్షన్ పొందడం జరిగింది. కలెక్టర్ శాంక్షన్ యివ్వడం కూడా పొరబాటే పంచాయితీ ఆక్టు ప్రకారంగా కలెక్టర్ యిటువంటి పర్పసెస్‌కు శాంక్షన్ చేయడానికి అధికారం వున్నది ; అయితే జిల్లా పరిషత్స్ అండ్ పంచాయత్స్ ఆక్టు ప్రకారంగా యిది శాంక్షన్ చేసేటప్పుడు ప్రజల నుంచి వసూలు చేయాలని గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్స్ వున్నవి. ఇది పొరబాటే. ఎగ్జామిన్ చేస్తున్నాం.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి (పర్కాల) :—మంత్రిగారు యిది పొరబాటు అని అంగీకరించారు. పొరబాటు జరిగినందుకు ఆ అధికారులపై చర్య తీసుకున్నారా ?

శ్రీ టి. రామస్వామి :—ఆదే మనవిజేశాను. ఈ విషయం ప్రభుత్వ కన్‌సిడరేషన్‌లో వున్నది.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి :—ప్రజలనుంచి వసూలు చేయాలని రూల్సులో క్లియర్‌గా వున్నది. కాని, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ రాజకీయాలకు లోబడి పంచాయితీ ఫండ్సు నుంచి కొన్ని చోట్ల రిలీజ్ చేయడం, కొన్ని చోట్ల ప్రజలనుండి వసూలు చేయడం జరుగుతున్నది. ఇంకా కన్‌సిడరేషన్ ఏమిటి ? రూల్సుకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు అంగీకరిస్తున్నారు. ఇంక చర్య తీసుకోవడంలో ఆలస్యం ఎందుకు ? లేక మాఫీ చేయదలచుకున్నారా ?

శ్రీ టి. రామస్వామి :—యాక్షన్ తీసుకోవడానికైనా వారినుంచి ఎక్స్‌ప్లనేషన్ తీసుకోవాలి. ఊరికే, మరునాడే యాక్షన్ తీసుకోవడం కష్టం.

శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టి (ఆదోని) :—స్టేటులో ప్రతి పంచాయితీ సమితికి ప్రైమరీ హెల్త్ సెంటర్ యివ్వాలని వున్నది. ఆ ప్రకారంగా అన్ని పంచాయితీ సమితులకూ యివ్వడం ముగిసినదా ? రెండవ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు కూడా నెసిసిటీ వుంటే యిస్తామన్నారు. ఆ విధంగా ఏ ఏ సమితులకు యిచ్చారు ?

శ్రీ టి. రామస్వామి :—అది వేరే ప్రశ్న. ఇది బేతంపూడికి సంబంధించిన ప్రశ్న.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—'ఆ విషయం ప్రభుత్వ కన్‌సిడరేషన్‌లో వున్నది' అన్నారు. ఎప్పటినుండి కన్‌సిడరేషన్‌లో వున్నది ? ఇప్పటికి ఎంత కాలం పట్టింది ?

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడే. ఈ ప్రశ్న వేసిన తరువాత ; కలెక్టరు నుంచి రిపోర్టు వచ్చిన తరువాత.

### ANDHRA RATNA PUMPING SCHEME

2570—

* 5500 Q.—Sarvasri Y. Venkata Rao (Vemur), and Thulabendula Nageswara Rao (Mangalagiri) .—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether there is any proposal to construct a bridge over the "Andhra Ratna Pumping Scheme" on the main canal, Krishna Western Division ; and

(b) if so, the amount of the estimate and the reasons for the delay in the execution of the work?

Sri T. Ramaswamy (a) No Sir.

(b) Does not arise.

శ్రీ టి. నాగేశ్వరరావు :—ఇది బకింగ్‌హామ్ కెనాల్ యొక్క ప్రక్క కాల్వకు గండి కొట్టారు—ఆంధ్ర రత్న పంపింగ్ స్కీము యిన్‌స్టాల్ చేసినప్పుడు, ఇది వరకు బస్ సర్వీస్ రన్ అవుతూ వుండేది. ఈ గండి తరువాత అది ఆగిపోయింది; తెనాలికి బెజవాడకు మధ్య, మేము సిద్దారెడ్డిగారికి, డాక్టర్ కె.యల్. రావు గారికి రిప్రజెంట్ చేశాము సంవత్సరం క్రిందట వచ్చినప్పుడు. వారు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను ప్రపోజల్స్, ఎస్టిమేట్సు పంపించవలసినదిగా ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి వున్నారు. మంత్రిగారు యిప్పుడు ఏమీ లేదు అంటున్నారేమిటి? దానిని గురించి ఆలోచిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—జిల్లా పరిషత్తులో యిటువంటిదేమీ లేదని మనవి చేశాను. వారు representation యిచ్చిన సంగతి నాకు తెలియదు. నా వద్ద ఇన్‌ఫర్‌మేషన్ లేదు.

శ్రీ వై. వెంకటరావు :—తెనాలి టు విజయవాడకు యీ రూట్ ద్వారా ఆరు మైళ్ళు తగ్గుతుంది. సమ్మర్‌లో ఆర్.టి.సి బస్సెస్ కొంత డైవర్షన్ తీసుకుని ఒకటి రెండు నెలలు ప్లయ్ చేశారు. చాలా ముఖ్యమైన రూట్ యిది. వెంటనే బ్రిడ్జి కట్టించడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—ఇది చాలా ముఖ్యమైనది కావచ్చు, నేను వ్యతిరేకించడం లేదు. డబ్బు కావాలి, ఎస్టిమేట్సు రావాలి. మనవద్ద డబ్బు వున్నదో లేదో చూడాలి.

## REORGANISATION OF TEXT BOOK COMMITTEE

2571—

* 5687 Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganuru):—Will the hon. Minister for Education, be pleased to state:

(a) whether the State Text Book Committee has been reorganised;

(b) if so, when was it done; and

(c) the duties assigned to the committee?

The Minister for Education (Sri T. V. Raghavulu):—(a) & (b) The State Text Book Committee was last reconstituted in 1965 and it was to function for a period of two school years from 1-6-65. The two year period of the Committee expired on 31-5-67. Thereafter it has been considered that there is no need to reconstitute the Committee in view of the expansion of the scheme of Nationalisation of Text Books.

(c) The duties of the reconstituted State Text Book Committee, when it was in existance during the school years 1965-66 and 1966-67 were as follows:—

(i) To consider such text books as may be submitted to it by the Secretary, Andhra Pradesh State Text Book Committee and to advise

Government in the Education Department in regard to their suitability for being recommended or prescribed as the case may be as text-books for several classes in recognised schools in each subject and language ;

(ii) to advise the Education Department as to the steps to be taken for the preparation and publication of new text books when necessary ; and

(iii) to report on any matter concerning text-books, which may be referred to it by the Secretary, State Text Book Committee, Director of Public Instruction or Government.

శ్రీ సి. వి. కె. రావు :—టెక్స్టుబుక్ కమిటీని రద్దు చేశామంటున్నారు. ఎందుకంటే—నేషనలైజ్ చేశామన్నారు. నేషనలైజేషన్ క్రింద ఎన్ని టెక్స్టుబుక్స్ వేశారు ? బయట ఎన్ని వేశారు ?

శ్రీ టి. వి. రాఘవులు :—టెన్త్ క్లాస్ వరకూ.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—టెక్స్టుబుక్‌లో నేర్పే పాఠాలు ప్రిస్క్రయిబ్ చేసేవాటి గురించి కూడ ఆలోచించవలసిన బాధ్యత వున్నదికదా. అది కూడ కమిటీ బాధ్యతయేనా ? ఇంతవరకు సెలక్టు చేయబడ్డ టెక్స్టుబుక్స్‌లో పాఠాలు చాల లోపభూయిష్టంగా వున్నాయని, మనజాతి అవసరాలకు, జాతి దృక్పధానికి, సాంస్కృతిక పురోగమనానికి, సామ్యవాద ధోరణికి అవసరమైన పాఠాలు చాల తక్కువ వున్నాయని, దాదాపు లేవు అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఆ దృక్పధంతో తిరిగి టెక్స్టుబుక్స్ కమిటీ పునర్నిర్మాణానికి పూనుకుంటారా ?

శ్రీ టి.వి. రాఘవులు :—పునర్నిర్మాణావశ్యకత లేదు. అకడమిక్‌మాటర్సులో సమర్థులు యోగ్యులు, అర్హులు అనబడేవారు ఆ కమిటీలలోవుండి ఆయా పాఠ్య గ్రంథాలను నిర్ణయించేటప్పుడు శ్రద్ధవహిస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పే సూచనలలో ఎవరికి ఏ విధమైన భేదాభిప్రాయాలు లేవు

శ్రీ ఎం. ఎ. రామచంద్రారెడ్డి (మెదక్) :—టెన్త్‌క్లాసుకు లెవెన్త్‌క్లాసుకు కూడ లాంగ్వేజి బుక్స్—ఒకే బుక్స్ వున్నాయి. అట్లా ఎందుకు వున్నాయి ?

శ్రీ టి. వి. రాఘవులు :—సెపరేట్ క్వశ్చను వేయాలి.

శ్రీ ఎం. ఎ. రామచంద్రారెడ్డి :—అది టెక్స్టుబుక్స్ కమిటీతో సంబంధం లేదా ?

శ్రీ టి. వి. రాఘవులు :—టెక్స్టుబుక్ కమిటీ వెళ్ళిపోయింది, ఇప్పుడు హై పవర్ కమిటీ అని వుంది.

శ్రీ ఎస్. వేమయ్య :—నేషనలైజ్ చేశారు. స్కూల్సు తెరచి 6 నెలలు అయినప్పటికీ కూడ బుక్సు ప్రింటులో నుంచి బయటకు రాక నానా యిబ్బంది పడే పరిస్థితి వస్తున్నది. ఈలే లేకుండా స్కూల్సు తెరవగానే సకాలంలో బుక్స్ అందించడానికి ఏయే చర్యలు తీసుకున్నారు ? ఇప్పుడు పుస్తకాలు ఎప్పుడు వస్తాయని ఎక్స్‌పెక్ట చేస్తున్నారు ?

శ్రీ టి. వి. రాఘవులు :—గత సంవత్సరం ఒక ఇంగ్లీషు పుస్తకం గురించి జాప్యం జరిగింది. అది బెంగుళూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు నుంచి రావాలి. మాన్యుస్క్రిప్టు రాలేదు అని రెండు దఫాలు యీ సభలోనే నేను మనవి చేశాను.

తక్కిన పుస్తకాలు సకాలంలోనే అందాయి. ఈ సంవత్సరం నేను సబ్జక్ట్ టు కరక్షన్ చేప్పేది ఏమంటే—ఒక్క లెక్కల పుస్తకం తప్ప తక్కిన పుస్తకాలన్నీ రిలీజ్ అవ్వడంకూడ జరిగింది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—టెక్స్టుబుక్సు కమిటీని అబాలిష్ చేసినతరువాత యీ బుక్స్ ఎవరు సెలక్టు చేస్తున్నారు? వెనుక ఎవరైనా వ్రాసివుంటే సెలక్టు చేసేవారు. ఇప్పుడు ఎవరితో వ్రాయిస్తున్నారు. ఏ పద్ధతిలో వ్రాయిస్తున్నారు, నా-నఫిషియల్స్ వుంటారా, జాతీయప్రయోజనాలకు అనుకూలంగావుండే భావాలు వున్నవారున్నారా? లేకపోతే అఫిషియల్స్ మెటీరియల్ గ్యాదర్ చేసి పుస్తకాలు పబ్లిష్ చేస్తున్నారా?

శ్రీ టి. వి. రాఘవులు :—హై పవర్ కమిటీ వున్నది. దాని పర్యవేక్షణ క్రింద కేవలం పుస్తకాల ప్రచురణకోసం సబ్ కమిటీ వున్నది.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యశెట్టి (సింగనమల) :— మంత్రిగారు సబ్‌కమిటి అంటున్నారు. అందులో ఎవరెవరు సభ్యులు?

శ్రీ టి. వి. రాఘవులు :—ఆ భోగట్టా నాదగ్గరలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—హై పవర్ అంటున్నారు. అది గాలిలో వుందేమో మంత్రిగారికి తెలియదట. సబ్ కమిటి వుందట. అదికూడ వారికి తెలియదట. ఈ కమిటీలు వారికి తెలియకుండా ఎట్లావున్నాయి? వారికి ఎందుకు తెలియలేదు?

మిస్టర్ స్పీకర్ :—హై పవర్ కమిటి అంటే అందులో సభ్యులెవరు, నానఫిషియల్స్ వున్నారా అని అడుగుతున్నారు.

శ్రీ టి. వి. రాఘవులు :—నాకు తెలియదు. ఆ భోగట్టా యిక్కడలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—టెక్ట్స బుక్స్ కమిటీలు వున్నాయా అంటే లేవు అన్నారు. నేషనలైజ్‌డ్ బుక్స్ ఎట్లావస్తున్నాయనేదానికి మంత్రిగారికి డిపార్టు మెంటు ఇన్‌ఫరమేషను యివ్వకపోతే ఎట్లా కుదురుతుంది? వారు తెలుసుకోకుండా యిక్కడకువచ్చి- దానికి మమ్ములను ఏమిచేయమంటారు? కమిటీలో ఎవరో తెలియకుండా- మంత్రిగారు ఎందువల్ల రాంగ్ ఇన్‌ఫరమేషన్, షార్టు ఇన్‌ఫరమేషన్ యిస్తున్నారు? మమ్ములను కాన్ఫిడెన్సులోకి తీసుకొని వారు ఎందుకు చెప్పడంలేదు? పుస్తకాలు సరిగాలేవు, అడగడానికి వీలులేకుండా ఎవరున్నారో తెలియదు, కమిటీ వుందంటున్నారు. దీనికి కారణం ఏమిటి?

శ్రీ టి. వి. రాఘవులు :—1965 లో వేసిన కమిటీని గురించి అడిగారు. ఆ టెక్స్టట్ బుక్స్ కమిటీ రి ఆర్గనైజ్ అయినదా అన్నారు. రెండు సంవత్సరాలు వున్నది, ఆ తరువాత ఆ కమిటీ పీరియడ్ పెంచలేదు, రద్దుచేయడం జరిగింది అని చెప్పాను. తరువాత నేషనలైజేషను స్కీము క్రింద హై పవర్ కమిటీ, దానిక్రింద మూడు సబ్ కమిటీలు-- ఒకటి ప్రొడక్షనుకు, రెండవది సేల్సుకు, మూడవది మామూలు ఇతరవిషయాలు చూడడానికి— పనిచేస్తున్నాయని చెప్పాను స్థూలంగా. మరి కమిటీ సభ్యులు ఎవరుఅంటే నాదగ్గరలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—టెక్స్టట్ బుక్స్ కమిటీ గురించి ప్రశ్న వచ్చింది. దానిని రద్దుచేశారు. జాతీయం చేసినతరువాత హై పవర్ కమిటీ పెట్టారు. దానిమీద యీ ప్రశ్న వచ్చిందికదా. సబ్ కమిటీలు వున్నాయన్నారు. సబ్ కమిటీల సంగతి అట్లా వుంచి అసలు హై పవర్ కమిటీ ఏమిటి, దాని విధులు ఏమిటి? సభ్యులు ఎవరు? శాసనసభ్యులకు యీ విషయాలు తెలిసివుంటే మాకుకూడ తృప్తి అవుతుంది కదా.

శ్రీ టి. వి. రాఘవులు :—ఇదివరకు వుండే స్టేటు టెక్స్టట్ బుక్స్ కమిటీ చేసే విధులలో మొదటి, రెండవ విధులనుకూడ యీ కమిటీ చేస్తుందని మనవిచేశాను. ఇప్పటికే పుస్తకాలు........

శ్రీ సి. జంగారెడ్డి :—హై పవర్ కమిటీ సభ్యులు ఎవరు అంటే చెప్పకపోతే ఎట్లా? వారిపేర్లు బయటకువస్తే మేము షాక్ అయి అడ్డంపడిపోతామా? ఓర్జెజి ఎక్కువవుందా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఈ సమాధానం తరువాత అయినా వచ్చేటట్లు చేయండి.

Mr. Speaker :—Please get full information regarding the personnel of that High Power Committee and the persons on the various Committees.

Sri T. V. Raghavulu :-I have no objection to furnish that information.

Mr. Speaker:—Please furnish that information to the House so that if necessary they might send supplementary questions.

శ్రీ సి. జంగారెడ్డి :—ఆ పుస్తకాలలో తప్పు వ్రాస్తున్నారు. గాంధిజీని తుపాకితో కొట్టితే, కత్తితో పొడిచినట్లు వ్రాయడం జరిగింది. ఇంత తప్పుగా పుస్తకాలలో వ్రాయడం........

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—గాంధిని తుపాకితోకొట్టారా, కత్తితోకొట్టారా అనే వివాదం— ఆ సమస్య ఎందుకు వచ్చింది?

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయం గురించి వివరాలు లేవు, హవుస్‌కు ఇన్‌ఫరమేషను ఫర్నిష్ చేస్తాను, ఫర్నిష్ చేసిన తరువాత ప్రశ్నలు వుంటే అడగవచ్చు అంటున్నారు మంత్రిగారు.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి (ఎల్లారెడ్డి) :—11వ క్లాజు బుక్స్— మాథమాటిక్స్ బుక్ ఇంతవరకు రాలేదని చెప్పారు. ఇప్పటికి రెండు నెలలు అవుతోంది. మూడవ నెలలో టెస్టు వుంటుంది— క్వార్టర్లీ ఎగ్జామినేషన్సు వస్తాయి. ఎప్పుడు యీ పుస్తకం వస్తుంది, ఎగ్జామినేషన్సు ఎట్లా?

శ్రీ టి. వి. రాఘవులు :—ఈ నెలాఖరుకు వస్తుంది. ఆ టెక్స్టట్ బుక్ వ్రాసినాయన గుండెజబ్బు మనిషి. ఆయన మదరాసులో వుంటారు. ఆయనఎవరోకాదు డాక్టరు మీనాక్షి సుందరం. తరువాత ఇంకొకాయన ఎడిటరు. ఇవన్నీ చూడటం బల్కీ వాల్యూమ్ అయింది. రాత్రింబగళ్లు వారు పనిచేస్తూనే వున్నారు. ఈ నెలాఖరుకు వస్తుందని నా భోగట్టా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— స్కూల్సు క్లోజ్ అయినప్పుడే ఎందుకు యీ పని తీసుకోరు ?

శ్రీ టి. వి. రాఘవులు :— సంవత్సరం పొడుగునా చేస్తున్నారు. ఒక్క రోజున కొనేది కాదు టెక్స్టబ్ బుక్ అంటే.

శ్రీ ఎ. భాస్కరరావు(కంకిపాడు) :—సిలబస్ ననుసరించి పాఠ్య పుస్తకాలు వ్రాసే రచయితకు ప్రభుత్వం యిచ్చే పరిహారం ఏమిటి ? పర్మనెంటు రచయితల లిస్టు వున్నదా, లేక క్రొత్త వారికి కూడ స్థానం యిస్తున్నారా ?

శ్రీ టి. వి రాఘవులు :— ఈ బుక్స్ అన్నీ కూడ అడ్వర్టయిజ్ చేసి కాంపిటెంటు రైటర్సు యిచ్చిన బుక్సు అసెస్ చేయించి సెలక్టు చేస్తారు. పరిహారం ఎంతెంత యిస్తారో నాకు తెలియదు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య సెట్టి :— ఆ టెక్స్టబ్ బుక్ వ్రాసే రచయిత గుండె జబ్బుతో వున్నారంటున్నారు. ఆ బుక్కు వ్రాయడానికి వేరే రచయిత కనబడలేదా ? అటువంటివారు వుంటే వారికి యిచ్చి వ్రాయించుతారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— ఒకే సబ్జక్టుమీద అనేకమంది పంపుతారు. అందులో ఏది మంచి బుక్ అనేది సెలక్టు చేస్తారు. వారికి తెలియని రీతిగానే అట్టలు చింపేసి, మంచి బుక్కు అనుకుంటే సెలక్టు చేయడం జరుగుతుంది. జరిగిన తరువాత కన్సల్టేషను వీలులేకుండా అనారోగ్య పరిస్థితిలో వుంటే దానికి మనం ఏమి చేయగలము.

శ్రీ టి. సత్యనారాయణ :— ప్రశ్న ఒకటి ప్రత్యుత్తరం మరొకటి అన్నట్లుగా వుంది. వారికి పరిహారం ఏమి యిస్తున్నారు అంటే ఒక లిస్టు వుంది, అట్లా సెలక్టు చేస్తారు అంటున్నారు. హై పవర్ కమిటీ అంటే విద్యాశాఖ మంత్రిగారికి తెలియదు. ఎట్లా ?

శ్రీ టి. వి. రాఘవులు :— నేను చెప్పిన దానికి కావలసిన భోగట్టా ఇస్తాను.

DELAY IN THE RECEIPT OF MANUSCRIPTS OF TEXT BOOKS

2572—

* 4925 Q.—Sri Dhanenkula Narasimham (Udayagiri) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that there was delay in receipt of the manuscripts of text books to be printed by the Local presses during 1966-67 ;

(b) the amount remaining unspent for the said reasons out of the allotment made for the year under the said head ;

(c) whether the printing of the text books has been delayed thereby ; and

(d) the names of those private presses which were entrusted with this work ?

Sri T. V. Raghavulu :—(a) There was delay in the receipt of maus ripts of text books for classes VIII and IX to be printed during 19t 6-67.

(b) Rs. 8.04 lakhs was the amount remaining unspent for the above reason of the allotment made for the purpose in 1966-67 ;

(c) Though there was some delay in printing during 66-67, the release of Nationalised Text Books, except English Reader for Class IX, was not delayed, either due to late receipt of manuscriptse or due to delay in printing (d) A Statement is laid on the table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE VIDE ANSWER TO CLAUSE (D) OF THE L. A. Q. No. 4925 (STARRED) (* 2572)

| S.No. | Name of the Book | Name of the local private press |
|---|---|---|
| (1). | (2) | (3) |
| 1. | Telugu Detailed Tex for Class VIII | M/s. Yuva Press, Hyderabad. |
| 2. | Social Studies for Class VIII | -do- |
| 3. | Telugu Reader for Class IX | M/s. Swarajya Printing Works Secunderabad. |
| 4. | English Non-Detailed Book I for Class VIII | -do- |
| 5. | Composite Mathematics for Class IX | -do- |
| 6. | Telugu non-detailed first language Book I for Class VIII | M/s. Boys Town Industrial Training Centre, Hyderabad |
| 7. | Telugu non-detailed first language Book II for Class VIII | M/s. Venkatram Paper Products, Hyderabad. |
| 8. | Physical Science for Class VIII | -do- |
| 9. | Biological Science for Class VIII | -do- |
| 10. | Physical Science for Class IX | -do- |
| 11. | Telugu non detailed 1st language Book I for Class IX | M/s. Chari & Co., Secunderabad. |
| 12. | Telugu Reader, and Language for Class VIII | M/s. Avon Printing Works Hyderabad. |
| 13. | Telugu non-detailed II language for Class VIII | -do- |
| 14. | Telugu non-detailed Book I for Class IX | M/s. Layton Press, Hyderabad. |
| 15. | English non-detailed book II for Class IX | -do- |
| 16. | Hindi Reader, II Language for Class VIII | M/s. Jyothi Press, Hyderabad. |
| 17. | Hindi Reader, 1st language for Class VIII | -do- |
| 18. | General Mathematics for Class VIII | -do- |
| 19. | General Mathematics for Class IX | -do- |
| 20. | Social Studies for IX | -do- |
| 21. | Hindi Reader 2nd Language for Class IX | M/s. Shivaji Press, Secunderabad. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 22. | Hindi non-detailed 1st Language, Book-II for Class IX | M/s Sivji Press, Secunderabad. |
| 23. | Hindi Non-detailed 1st Language for Class VIII | M/s. Sri Lakshmi Art Press, Hyderabad. |
| 24. | Sanskrit Reader for Class VIII | -do- |
| 25. | Sanskrit Reader for Class IX | M/s. Sri Lakshmi Art Press, Hyderabad. |
| 26. | Hindi Reader 1st Language for Class IX | M/s. Nagendra Printing Press, Secunderabad. |

శ్రీ ధనెంకుల నరసింహం :— ముద్రణాలయాలను ఎన్నిక చేయడంలో ప్రభుత్వం ఏదైనా పక్షపాతం చూపిందా ? జాప్యం జరగకుండా ముమ్ముందు సక్రమంగా పుస్తకాలు అందించడానికి ఏ చర్యలు తీసుకున్నారో చెబుతారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— జాప్యం కలుగలేదు. ఈ డబ్బు సప్లిమెంటరీ గ్రాంటుగా వచ్చింది. బడ్జెటులో లేదు. ఇచ్చిన డబ్బును మార్చిలోపల ఖర్చు చేయగా మిగిలింది 8 లక్షలు అని మనవి చేసాను. జూన్ లోపల ఇంగ్లీషును తప్ప అన్నీ అందించామని మనవి చేసాను.

శ్రీ డి. వెంకటేశం :— 25 ప్రవేటు ప్రెస్సులకు ఆర్డర్లు పెట్టాం అన్నారు. గవర్నమెంటు ప్రెస్సులో ప్రింట్ చేస్తే ఎక్కువ అవుతుందా ? ప్రవేటు ప్రెస్సులలో ప్రింట్ చేస్తే ఎక్కువ అవుతుందా ? What is the percentage of difference between the National Printing Press and Private enterprise ?

శ్రీ టి. వి. రాఘవులు :— ఇది చాలా పెద్ద ప్రశ్న. Text books, nationalise చేయడం లాభమా, నష్టమా ? వ్యాపారదృష్టిలో మంచిదా, చెడ్డదా- ఇది అంతా policy matter:

శ్రీ డి. వెంకటేశం :—గవర్నమెంటు ప్రెస్సులో ప్రింటు చేయడంవల్ల జాప్యం అవుతోంది. ప్రవేటు ప్రెస్సులో తొందరగా అవుతోంది, దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుందా అని అడిగాను.

శ్రీ టి. వి. రాఘవులు :—దేనివల్ల వ్యయం తక్కువ అవుతుంది—తొందరగా ఏది వస్తుంది—ఇవన్నీ పాలసీ వ్యవహారంతో సంబంధించినది.

శ్రీ ఎస్. వేమయ్య :—ప్రభుత్వం ఇంతపెద్ద మెషీనరీ పెట్టుకొని ఎందువల్ల ప్రవేటు ప్రెస్సులకు ఇవ్వవలసివస్తున్నది ? ప్రవేటు ప్రెస్సులను select చేసేటపుడు ఏఏ principles బట్టి సెలక్టు చేస్తున్నారు ? బేసిస్ ఏదైనాఉంటే సెలవిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—ఇదంతా జరిగిపోయిన విషయం. అప్పటి రోజులలో హటాత్తుగా రెండు క్లాసులకు ఒకసారి నేషనలైజ్ చేయాలన్నప్పుడు time లేక ప్రవేటు ప్రెస్సులకు ఇచ్చి పని చేయించారు. అంతకుముంచి ఏఏ ప్రాతిపదికపై ప్రవేటు ప్రెస్సులకు ఇచ్చారో నా వద్ద ఫోగట్టాలేదు.

Sri G. Sivaiah :—Is it a fact that the Government is diverting the attention of the people towards capitalist society by creating artificial scarcity of text books ? Is it the planned policy o: Government ?

Sri T. V. Raghavulu :—I do not think there is any basis for such conclusion.

Sri G. Sivaiah :- You have created artificial scarcity. When the books were available through private stores you have not got them. Perhaps you are diverting the attention of the people. Is it the plan of the Government ?

Sri T. V. Raghavulu :- It is certainly not the plan of the Government. I do not appreciate the logic.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :—పాఠ్యపుస్తకాలు క్రిందకు వచ్చేసరికి చాలా జాప్యం అవుతోంది. 26 ప్రవేటు ప్రెస్సులలో ప్రింటు అవుతోంది అన్నారు. ప్రతిజిల్లా head quarters లోను ప్రెస్సులకు ఇస్తె తొందరగా release అవుతాయేమో ఆలోచిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—అదంతా గతం గురించి, ఇంకా జరుగుతున్నట్లు చెబుతున్నారు. అదేమీలేదు.

శ్రీ వి. సి. కేశవరావు :—సకాలంలో అచ్చువేసి ఇవ్వని ప్రెస్సులమీద ఏవైనా ఆంక్షలున్నాయా ? తొందరగా ప్రింటు చేయడానికి ఏమైనా మార్గాలు వెదుకుతున్నారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—అనుకున్న time లో ఇవ్వకపోతే జరిమానాలు వేస్తారు. కొంతమందికి వేయడంకూడా జరిగింది.

శ్రీ సి. జంగారెడ్డి :— తెలంగాణా ప్రాంతానికి Text Book Depot హైదరాబాదులో open చేయడంవల్ల పుస్తకాలు వచ్చిన వెంటనే హైదరాబాదు సిటీకే సరిపోతున్నాయి. పల్లెటూళ్ళకు అందడంలేదు. జిల్లా head-quarters లో కూడా డిపోలు పెట్టడానికి ఆలోచిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—ఆలోచిస్తాను.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—వ్రాత ప్రతులలో జాప్యం జరుగుతోంది అన్నారు. వాటిని పంపవలసిన వారిలో ఎవరైనా గుండెజబ్బు వారున్నారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—నాకు తెలియదు.

శ్రీ ఎ. మాధవరావు ;—Huge amounts lapse అయినట్లున్నది. ఎందువల్ల lapse అయినాయి ?

శ్రీ టి. వి. రాఘవులు :—1966–67 బడ్జెటు ఎస్టిమేట్సులో ఇది లేదు, 17 లక్షలు పైచిలుకు సప్లిమెంటరీ గ్రాంట్సుగా పొందాము. అందులో మార్చిలోపల 9 లక్షలు ఖర్చు చేసాము; 8 లక్షలు మిగిలింది. 1967 జూన్ లోపల అంతా ముద్రణ అయినది; ఖర్చు అయినది. Unspent అంటే ఆర్థిక సంవత్సరంలో మిగిలిపోయింది అని అర్థం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—ఇదివరలో ప్రవేటు ప్రెస్సులకు ఇచ్చామని అన్నారు. ఇప్పుడు ఎట్లా print చేస్తున్నారు ? కొటేషన్లు పిలిచారా ? ఏ పద్ధతిలో వారికి ఇచ్చారు ?

శ్రీ టి. వి. రాఘవులు :—కొటేషన్లు పిలిచే ఇచ్చారు. ఇప్పుడు మన ప్రింటింగ్ ప్రెస్సులోనే జరుగుతోంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :-- మనకు కావలిసినది చక్కని text books ఎక్కువ సంఖ్యలో సకాలంలో పిల్లలకు దొరికేటట్లు చేయడం, దీనిని దృష్టిలో పెట్టుకుని కమిటీ ఆధ్వర్యంలో పుస్తకాలు తయారుచేయించి వాటిని frequent గా మార్చడం చేయకుండా ఒకసారి మంచి text books తయారైన తరువాత కనీసం అయిదు సంవత్సరాలైనా వాటినే ఉంచి పరీక్ష ఫలితాలు రాకుండానే మార్కెటులో దొరికేటట్లు ఆలోచిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— ఈ ఆలోచనలన్నీ చేసారు. పెటిన text booksను ప్రతి సంవత్సరం మార్చడంలేదు. కనీసం మూడు సంవత్సరాలైనా వాటిని ఉంచుతున్నారు.

శ్రీ ప్రగడకోటయ్య (చీరాల):—Nationalisation of text books అనేపాలసీ అమలుచేయడంలో ఇంతవరకు వచ్చిన అనుభవం దృష్ట్యా పాత పద్ధతికి మరలేదృష్టి ఉన్నదా ?

శ్రీ టి. వి. రాఘవులు :— అటువంటి ఆలోచనలేదు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్) :—నేషనలైజు టెక్స్టు బుక్కు బాగా ఉన్నాయా లేదా అనే మాట అటుంచి ఖరీదులు యెట్లా ఉన్నాయి. ఇదివరకు కొన్న ధరల కంటె చౌకగా అందజేస్తున్నారా ? నో ప్రాఫిట్ నో లాస్ అనే బేసిస్‌మీద అమ్ముతున్నారా లేక ప్రాఫిటబులుగా అమ్ముతున్నారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— ఇదివరకటి ధరల మీదనంటే ధరవరలు ప్రతి వాటికి పెరుగుతున్నాయి. ఇప్పుడు బుక్కు పెద్ద లాభ దృష్టితోగాని వ్యాపార సంస్థగా నిర్వహించడము లేదు.

శ్రీ ఆర్. మహానంద :— పుస్తకాలు ప్రయివేటు ప్రెస్సులకు యివ్వడంలో గవర్నమెంటు ప్రెస్సుకి యేదో పనులు ఉన్నందువల్ల త్వరగా చేయడానికి యిచ్చినా మన్నారు. గవర్నమెంటు ప్రెస్సుకి యే యే పనులు యెన్‌ట్రస్టు చేసి ఉన్నారు ?

శ్రీ టి. వి. రాఘవులు :—గవర్నమెంటు ప్రెస్సుకి పని యెక్కువ ఉండటం వల్లకాదు. మనం చేయవలసిన పనికంటె కావలసిన యెక్విప్మెంటు, స్టాఫులేని కారణం చేత మనం చేయాలి కనుక బయట చేయించాము. ఇప్పుడు మనకు యెక్విప్మెంటు ఉంది. చేయిస్తున్నాము.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య శెట్టి :— మంత్రిగారు కొన్ని టెక్స్టుబుక్కు కొన్ని ఆలస్యమయినవని ఆయనే శెలవిచ్చారు. అటువంటి ఆలస్యమయిన టెక్స్టుబుక్కు విషయంలో పిల్లలకు క్వార్టర్లీ యెగ్జామినేషనుకు యెగ్జెంప్షను యిస్తారా ? లేటయినవి ప్రెస్సులకు పెనాల్టీ వేసాము అన్నారు. వేటికి వేశారో శెలవిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :— పెనాల్టీ వేసినటువంటి ప్రెస్సుల పేర్లు. మెసర్సు స్వరాజ్య ప్రింటింగు ప్రెస్సు- సికిందరాబాదు, 250 రూపాయలు కాంపోజిటు లెక్కలు యిచ్చారు. వారికే మళ్లా 430 రూపాయలు. ఫిజికలు సైన్సుకు 410 రూపాయలు, మెసర్సు వెంకటరామ ప్రొడక్సు. హైదరాబాదు. తరువాత ఓట్జన్ ప్రెస్సు. హైదరాబాదు 510 రూపాయలు. జ్యోతి ప్రెస్సు. 671 రూపాయలు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య శెట్టి :— మొదటి ప్రశ్నకు సమాధానం రాలేదు.

శ్రీ టి. వి. రాఘవులు :—కొన్ని అంటున్నారు. కొన్ని కాదు. ఒకె పుస్తకం అని చెబుతున్నాను. గౌరవ సభ్యులు విపరీతార్థం తీస్తున్నారు.

## AGRICULTURE CO-OPERATIVLS

2573—

* 2719 Q.—Sri P. Gunnayya (Patapatnam) :—Will the hon. Minister for Co-operation be pleased to state:

(a) the district-wise number of Agricultural Co-operative Societies in Andhra Pradesh ; and

(b) the amount of loans for various purposes granted by the Government to each of these societies during 1965–66 and 1966–67?

The Minister for Co-operation (Sri K. Vijayabhaskara Reddy) :- (a) and (b) :—A statement is placed on the Table of the house.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[ Answer to Legislative Assembly Question No. 2719 (starred) (*2573) ]

(a) :—

The District-wise number of Agricultural Credit Societies in Andhra Pradesh.

| | Name of district | No. of Societies (as on 31-12-1965) |
|---|---|---|
| 1. | Srikakulam | 1339 |
| 2. | Visakhapatnam | 498 |
| 3. | East Godavari | 699 |
| 4. | West Godavari | 323 |
| 5. | Krishna | 701 |
| 6. | Guntur | 1007 |
| 7. | Nellore | 1056 |
| 8. | Chittoor | 857 |
| 9. | Cuddapah | 681 |
| 10. | Kurnool | 697 |
| 11. | Anantapur | 683 |
| 12. | Khammam | 479 |
| 13. | Nalgonda | 722 |
| 14. | Mahbubnagar | 918 |
| 15. | Warangal | 540 |
| 16. | Kareemnagar | 874 |
| 17. | Nizamabad | 588 |
| 18. | Adilabad | 554 |
| 19. | Hyderabad | 597 |
| 20. | Medak | 914 |
| | Total | 14672 |

(b) :—

Loans given for construction of godowns during 1965-66.

| Sl. No. | Name of the Society | | Loan (in rupees) |
|---|---|---|---|
| 1. | Ramapuram Large Sized Co-operative Society | | 5000 |
| 2. | Sridevi Gudekal Large Sized Co-operative Society | | 6250 |
| 3. | Parla Rural Bank | | 17500 |
| 4. | Chinnagottigallu | -do- | 6000 |
| 5. | Kallur | -do- | 2500 |
| 6. | Vallivedu Karvetigaripalli | -do- | 2500 |
| 7. | Poli Multipurpose Co-operative Society | | 5000 |
| 8. | P. Tangutur | -do- | 5000 |
| 9. | Kanagudur | -do- | 4850 |
| 10. | M..nerampalle | -do- | 5000 |
| 11. | Ankalammapugudur Large Sized Co-operative Society | | 5350 |
| 12. | Nuthimadugu | -do- | 1125 |
| 13. | Art akatta Multipurpose Co-operative Society | | 1875 |
| 14 | Nawabpalem | -do- | 2500 |
| 15. | Sanivaragupeta | -do | 425 |
| 16. | Bhimadole Large Sized Co-operative Society | | 1875 |
| 17. | Badamudi Large Sized Co-operative Society | | 1875 |
| 18. | Bandapuram Multipurpose Co-operative Society | | 3125 |
| 19. | Gummanapalle Large Sized Co-operative Society | | 1875 |
| 20. | Lingapalem Multipurpose Co-operative Society | | 1250 |
| 21. | Dommeru | -do- | 1250 |
| 22. | Pedupadu Large Sized Co-operative Society | | 1875 |
| 23. | Bhogapuram | -do- | 6250 |
| 24. | Nagaram Rural Bank | | 17500 |
| 25. | Kothakota Large Sized Co-operative Society | | 5000 |
| 26. | Therlam | -do- | 1250 |
| 27. | Sarva Kota Multipurpose Co-operative Society | | 2500 |
| 28, | Kotabommali Large Sized Co-operative Society | | 1875 |
| 29. | Ghantasala | -do- | 5625 |
| 30. | Mangalapuram | -do- | 5625 |
| 31. | Damanellore Multipurpose Co-operative Society | | 2500 |
| 32. | Adavuladeevi | -do- | 2000 |
| 33. | Ammanabrolu | -do- | 2500 |
| 34. | Kothapatnam Pallipalem | -do- | 2500 |
| 35, | Muppavaram | -do- | 6250 |
| 36. | Pedavadlapudi | -do- | 1600 |
| 37. | Nakkalampeta | -do- | 5000 |
| 38. | Rudravaram | -do. | 2500 |
| 39. | Rayanapadu | -do- | 2500 |
| 40. | Mylavaram | -do- | 2500 |
| 41. | Vattigudipadu | -do- | 3274 |
| 42. | Vanuduram | -do- | 2500 |
| 43. | Sobhandripuram | -do- | 2500 |
| 44. | Gowdavaram | -do- | 5000 |
| 45. | Wyra Large Sized Co-operative Society | | 2625 |
| 46. | Devarakonda | -do- | 2500 |
| 47. | Gokinepalli | -do- | 2500 |
| 48. | Palavancha | -do- | 3750 |
| 49. | Kurepalli | -do- | 2818 |

| Sl. No. | Name of the Society | | Loan (in rupees) |
|---|---|---|---|
| 50. | Burgampadu Rural Bank | | 5625 |
| 51. | Maniguda Multipurpose Co-operative Society | | 2500 |
శ్రీ ప్రగడ కోటయ్య :—ప్రత్యేకంగా మంత్రిగారి దృష్టికి తీసుకురానవసరం లేదు. అక్కడ ఈ రోజు 60 గ్రామాలవారు త్రాగటానికి నీరులేక ఇబ్బంది పడుతున్నారు. గుంటూరు చానల్ దగ్గుపాడు వరకు పొడిగించాలని మొత్తం ఆయకట్టు చేరిందని ఇర్రిగేషను మినిష్టరు గారు చెప్పారు దానిని విచారించవలసిన పనిలేదు. మినహాయించబడిన ఆ గ్రామాలన్నిటిని నాగార్జునసాగర్ ఆయకట్టులో కాని, గుంటూరు ఛానల్ స్కీము ఆయకట్టులోకాని చేరుస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : త్రాగునీటి ఇబ్బందిని దృష్టిలో వుంచుకొని చేసింది కాదు. పొగాకు బాగా పండే గ్రామాలలో ఫారిన్ ఎక్స్‌చేంజ్ వచ్చే ప్రాంతాలను ఎలిమినేట్ చేసి చేటు భూములకు ఇచ్చారు. మంచినీటి కొరకు కాల్వను అంత దూరం తీసుకు వెళ్ళటానికి వీలులేదు. ఏదైనా పొలాలు, పొగాకు సరిగా పండని గ్రామాలు వుంటే ప్రభుత్వం ఆలోచించి చర్య తీసికొంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 1961లో list తయారుచేశారు. తాడికొండ ఏరియా పొగాకు వుంది కనుక చేర్చటానికి వీలులేదని అన్నారు. అవి సలైన్ లాండ్, మేము కొనము అనివారు రిజెక్ట్ చేసిన తరువాత దీనిని చేర్చారు. ఇప్పుడు పర్చూరు ఏరియా సలైనలాండ్ అయినది కనుక మేము కొనటం లేదని టొబాకో కంపెనీలు చెబుతున్నాయి కనుక రికన్సిడర్ చేయవలసివుంది.

Sri K. Brahmananda Reddy :—No commitment of any kind can be made, Sir. Under Nagarjunasagar, the original plan, as to extend the benefits to as many taluks as possible and espicially to the poor soils in the area. The original intention was also to extend the benefit to as many people as possible. Therefore, keeping all these things and also the availability of water also in view, it is a matter to be thought of at a later stage and no commitment will be made now.

కాబట్టి ఇదంతా దృష్టిలో పెట్టుకోవాలి 50 మైళ్ళ కాల్వలో మొత్తం నాగార్జునసాగర్‌ను వాడుకోటానికి అవకాశం వుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి :— పెదనందిపాడు క్రింద 50 వేల ఎకరాలు, 19 వేల ఎకరాలు last year include చేశారు. అక్కడ సాయిల్ టెస్టుకు పంపించారు. అది సలైన్‌లాండ్ పనికిరాదు అని రిపోర్టు పంపించారు దానిని ప్రభుత్వం రికన్సిడర్ చేయాలి.

SriK· Vijayabhaskara Reddy :-As the hon. Chief Minister said, we cannot commit any thing at this stage. ఏదైనా వుంటే availbility of water దృష్టిలో వుంచుకొని, రిపోర్టు బట్టి ఆలోచిస్తాము.

ఒక గౌ. సభ్యుడు :—నాగార్జునసాగర్ మొదటిదశ పూర్తి వరకు అయినప్పుడు బాపట్ల తాలూకాలో ఇప్పుడు మినహాయించిన గ్రామాలన్నీ మొదలు సర్వే చేయబడ్డాయి. ఆ గ్రామాలు మినహాయిస్తున్నారు కాబట్టి అంత విస్తీర్ణాన్ని పూర్తి ఆవతం పొడిగించటానికి వీలవుతుందా ?

Sri K. Vijayabhaskara Reddy :— Notice Sir.

## PLANNING COMMISSION

S. No. 2594-D

S. N. Q No. 6530-R Q; -Sri Vavilala Gopalakrishnayy :- Will the hon. Minister for Planning & Law be pleased to state:

(a) whether the Secretary Planning Commission has asked the States to send detailed estimates of their receipts; and non-plan expenditure both on revenue and capital accounts for the five years beginning from April, 1st 1969 before the end of June, 1968;

(b) whether our Government have sent the same to Planning Commission; and

(c) if so, whether a copy of it be placed on the Table of the House?

The Minister for Planning and Law (Sri K. V. Narayana Reddy) :—(a) Yes Sir.

(b) The assessment of resources is still under finalisation.

(c) Does not arise at present·

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏ ప్రాతిపదికమీద ఆలోచిస్తున్నారో మీరు అడిగారా?

శ్రీ కె వి. నారాయణరెడ్డి :—ప్లానింగు కమీషన్‌వారు 69-70 నుండి 73-74 వరకు రిసీట్సు అంచనాలు పంపించాలని ప్రొఫార్మా పంపించారు, దానికొరకు 66-68 ఎక్కౌంట్స్ కావలసి వుంది. ఎక్కౌంటెంట్ జనరల్‌గారిని అడిగాము. ఆ ప్రొఫార్మా ప్రకారం 31 జులై లోపల పంపించటానికి అంచనాలు తయారవుతున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇవాళ డిస్కషన్స్‌కు ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెడుతున్నారు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—దానికి. దీనికి సంబంధం లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మనం ఎంత అడిగాము, వారు యెంత యిస్తామన్నారు? All India Annual Plan final చేశామని ఎనౌన్స్ చేశారు. దానిలో ఏమి వున్నది?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—మీరుఅడిగింది 1969-70 నుండి 1973-74 వరకు అంచనాల గురించి ఎస్టిమేట్ చేస్తున్నాము. జూలై 31 వ తేదిలోపు పంపించా లనుకొంటున్నాము.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### KODANDARAM SWAMY TEMPLE, JAYAVARAM

2575—

* 5361 (Y) Q.—Sri E. Vadapalli ;—Will the hon. Minister for Endowments be pleased to state:

(a) the extent of land (in acres) owned by Sri Kodandarama Swamy temple situated at Jayavaram village, Ongole taluk, Guntur district; and

(b) the manner in which the said land is leased out?

A:—

(a) Ac. 41.02 cents.

(b) An extent of Ac. 32.60 cents is in the possession of Smt. Divi Lakshmi Tayaramma, widow of the late Archaka. Sri Hanumacharyulu. The Commissioner appointed an Executive Officer to take charge of temple at once and obtain possession of the land from the widow of the late Archaka. The remaining extent of Ac. 8·42 cents is in the possession of the Bhajantries for rendering service. As the Bhajantries are not rendering service, a suit has been filed in the District Munsiff's Court, Ongole by the trustees for taking possession of these lands.

The question of leasing the lands will arise only after they are taken possession of.

### AGRICULTURAL POLYTECHNICS

2576—

* 6128 Q. Sri Tulabandula Nageswara Rao :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government propose to establish agricultural Polytechnics in the State in view of the great dearth of trained technicians to operate farm machines and demonstrate new processes and techniques in agriculture with which the farmer is not acquainted;

(b) whether the Government propose to introduce at least diploma courses in farm science (i.e., agriculture, horticulture, processing of foods etc.,) in all the existing Polytechnics in case it is not posssible to set up agricultural polytechnics separately;

(b) if so, when; and

(d) if not, the reasons therefor?

A :—

(a) No, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) There are already three Agricultural Colleges at Rajendranagar, Bapatla and Tirupathi with an admission capacity of 420. Besides there are three Agricultural Schools at Ghantasala, Krishna District, Suryapet, Nalgonda District and Yemmiganur, Kurnool District for giving theoritical and practical training in agriculture to the sons of farmers for a period of one year. Agriculture is also taught as one of the subject at the following colleges and schools.

1. Hindu College, Guntur.
2. Narsapur College, Narsapur, West Godavari District.
3. Govt. Multipurpose High School, Ana tapur.
4. Govt. Multipurpose High School, Pentapadu, West Godavari Dist.
5. Govt. Multipurpose High School, Nalgonda.
6. Govt. Multipurpose High School, Adilabad.
7. Govt. Multipurpose High School, M hbubnagar.

GROUP EXECUTIVE OFFICERS

2578—

* 5101 Q.—Sarvasri K. Appalanaidu and N. Raghava Reddy:—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether there is any proposal before the Government to form some Panchayats into a group and appoint Group Executive Officers; and

(b) if so, when it will be implemented?

A:—

(a) Yes, Sir.

(b) No final decision has so far been taken by the Government.

APPOINTMENT OF V. M. & KARNAM AS MEMBER AND ACCOUNTANT OF THE PANCHAYAT

2579—

* 5545 Q.—Sri T. C. Rajan:—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) whether the Government is contemplating to appoint Village Karnam as Accountant and Village Munsiff as an Ex-Officio Member without right to vote for the Panchayat; and

(b) when it would come into force?

A:—

(a) No Sir.

(b) Does not arise.

PANCHAYAT EXTENSION OFFICERS

2580—

* 1721 Q.—Sri G. Narayana Reddi:—Will the hon. Minister for Panchayat Raj be pleased to state:

(a) why the Government have delayed in implementing the G. O. Ms. No. 1737, dated 31-7-1958 for fixation of seniorty of Extension Officers for Panchayats; and

(b) is it a fact that the Public Service Commission and General Administration Departments have instructed the Panchayat Raj Department to follow the G.O. strictly, if so, what is the action taken by the Panchayat Raj Department ?

A:—

(a) The question of fixation of inter-se-seniorty of Extension Officers (Pts.) in accordance with the order of rotation prescribed under the special rules will arise, after the services of all the candidates, selected by the Andhra Pradesh Public Service Commission including those who were appointed by transfer, are Regularised in that category.

(b) No Sir, this does not arise since the seniority has to be fixed according to the order of rotation prescribed in the Special Rules and the General Rules for reservation of appointment and with reference the order of preference shown in the list of candidates selected by the Andhra Pradesh Public Service Commission.

### Re-Classification of Upper Primary Schools

2582—

*5584 Q.—Sri K. Muniswamy :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any proposal with the Government to re-classify the present Upper Primary Schools as Higher Elementary Schools throughout the State ;

(b) if so, from when ; and

(c) if not, the reasons thereof ?

A:—

(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise.

### Financial Assistance to Consumer Co-operatives

2583—

*5353 (P) Q.—Sri Vavilala Gopalakrishnaiah :—Will the hon. Minister for Co-operation be pleased to state :

(a) whether the Government of India have sent a Circular indicating their willingness to grant financial assistance to Consumer Co-operative Stores for starting small plants to manufacture bread ; and

(b) if so, what was the action our Government have taken so far ?

A :—

(a) Yes, Sir.

(b) The State Registrar of Co-operative Societies has sent up proposals very recently for the setting up a Bakery Unit at Visakhapatnam Central Co-operative Store, Visakhapatnam and they are under consideration of the Government.

### VENKATESWARA DEVASTHANAM BOORAGAMANDA

2585—

* 5560 Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that most of the moveable and immoveable properties of Venkateswara Devasthanam of Booragamanda, Punganur taluk, Chittoor district are being disposed of ;

(b) if so, will the Government propose to take steps to restore those properties ; and

(c) what are the properties of that Devasthanam ?

A :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

(c) The temple owns an extent of Ac. 53-16 cents of land besides moveable property of silver, brass and copper articles.

### PIG REARING CENTRE

2586—

* 5987 Q.—Sri B. Niranjana Rao :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether any recommendations pertaining to Pig rearing in the state have been made in the Seminar held at Gannavaram, Krishna District in March, 1968 ;

(b) the steps taken by the Government to implement the said recommendations ;

(c) the number of pigs reared by the State Government ; and

(d) the revenue derived through the sales depots of pork in the State during 1967-68 ?

A :—

(a) Yes, Sir.

(b) The recommendations pertaining to pig rearing have been received from the Government of India recently, and they are under examination by the Director of Animal Husbandry. Some of the recommendations are already being implemented.

(c)

| Breed | Sex | | Total |
|---|---|---|---|
| | Male | Female | |
| Large white Yarkshire | 469 | 394 | 863 |
| Land race | 70 | 25 | 95 |
| Black & White | 6 | 4 | 10 |
| Country Cross | 28 | 22 | 40 |
| | | | 1008 |

(d) A sum of Rs. 1,24,476.94 was realised towards sale of fresh pork during 67-68.

TRANSFERS OF RURAL MEDICAL PRACTITIONERS

2588—

* 5555 Q.—Sri T. C. Rajan :— Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that the Samithi Presidents are transfering the Rural Medical Practitioners, though the Government has strictly prohibited such transfers and also against the terms of agreement ;

(b) if so, the action proposed by the Goverement to stop the transfers ;

(c) whether there is any proposal with the Government to constitute an ad-hoc committee consisting of R. D. O., Samithi President, Local M.L A., and representatives from teachers to deal with the frequent transfers of teachers ; if so, when ?

A :—

(a) Yes, Sir.

(b) Instructions have already been issued to Block Development Officers of Panchayat Samithis not to transfer Rural Medical Practitioners without prior approval of Government.

(c) No, Sir.

WATER SUPPLY SCHEME

2590—

*1505 Q. - Sri K. Eswara Reddy :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it is a fact that water has not been supplied so far to Devanakonda Karumanchi, Gonegondla firkas of Pattipadu taluk, Kurnool district, though the sinking of wells, construction of reservoirs ond installation of taps have been completed under nationalised rural water supply scheme ; and

(b) if so, when steps will be taken to supply water to the said firkas ?

A : —

(a) The piped water supply schemes in 43 villages of Karumanchi, Devanakonda, and Gonegondla firkas in Pathikonda taluk of Kurnool District were completed and handed over to the Panchayats concerned in running condition for further maintenance by them. In some of these villages the Oil Engines went out of order. Since these engines are of foreign make, the spare parts required for repairing them are not available in the market. Therefore, water is not being supplied to these villages.

(b) The water supplv will be restored as soon as the oil engines which went out of order are replaced by the Panchayat concerned by new cil engines of local make or electric motors wherever there is electricity.

ENGLISH MEDIUM SCHOOL AT VIZAG.

2591—

* 5604 Q.—Sri P. Sambasiva Raju :—Will the hon. Minister for Education be pleased to state ;

(a) whether there is any propsal with the Government to start an English Medium residential school in Visakhapatnam ; and

(b) if so, whether it will be opened during 1968-69 ?

A :—

(a) No, Sir.

(b) Does not arise.

SHIFTING OF NAGARJUNA ENGINEERING COLLEGE

2592—

* 5794 Q.—Sri B. Niranjana Rao :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether Government have taken any decision to shift the Nagarjuna Engineering College ; and

(b) if so, the place to which the College is going to be shifted ?

A :—

(a) and (b) The matter is still under consideration of Government in any case, it will not be possible to shift the College during this academic year.

TRUSTEES OF VENKATESWARASWMI TEMPLE, ELURU

2562—

* 5362 (D) Q.—Sri M. Venkatanarayana :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) the names of the trustees of Sri Venkateswaraswami temple at Padamaraveedhi of Eluru ; and

(b) the details of the properties owned by the said temple ?

A :—

(a) There is no Board of Trustees for the temple. It is being managed by the Executive Officer of Temple at Eluru ;

(b) The temple owns Ac. 16.87 cents of land as detailed below : —

(i) Ac. 4-29 cts. in R. S. No. 37/1 and 39 in Burayagudem Village.

(ii) Ae. 5-50 cts. in R. S. No, 172 in Manuru Village.

(iii) Ac. 7-08 cts. in R. S. No. 52 in Gowravaram Village.

Total : Ac. 16-87 cents.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—Sarvasri C Subba Rayudu, P. Basi Reddy, M. B. Raja Rao, T. G. L. Thimmayya, D. Venkatesam, Mareppa and Govinda Doss have given notice under Rule 70 of the Assembly Rules for discussion on a matter of urgent public importance regarding the drought conditions in Rayalaseema. The notice reads like this :

"Under Rule 70 of the Rules of the Andhra Pradesh Legislative Assembly and Conduct of Business, we beg to give notice of our intention of raising a discussion on a matter of urgent public importance regarding drought conditions in Rayalaseema area :—

EXPLANATORY NOTE

"Last year the whole of Rayalaseema Area was affected due to severe drought and famine conditions. Consequently relief measures were taken up by the Government. Unfortunately even this year, uptill now due to failure of monsoon pre-sowing agricultural operations could not be conducted in most of the places. In all places sowings have not yet begun inspite of the fact that the sowing season has almost come to an end particularly in red soil area. This has accentuated the already prevailing drought conditions in Rayalaseema. The water table in the said area has completely gone down and there is a threat about the scarcity of drinking water and also failure of irrigation wells. Even the Tungabhadra Reservoir has not received much supply of water. Hence the necessity of discussion in the House."

(Mr. Deputy Speaker in the Chair.)

శ్రీ సి.హెచ్. సుబ్బారాయుడు (తాడిపత్రి) :—అధ్యక్షా, నా notice లో యిచ్చినట్లుగా దురదృష్టవశాత్తున ఈ సంవత్సరం యింతవరకు కూడా వర్షాలు లేవు. ఆ సంగతి సభ్యులందరికీకూడా తెలుసు. ప్రతి రెండేండ్లకూ ఒకమారు కూడా ఆ ప్రాంతంలో వర్షాలు రాకుండా పోవడం, పైరులు నష్టపడడం, అంతేకాకుండా పశుగ్రాసాలకుకూడా ప్రజలు చాలా యిబ్బందులు పడడం, అదే కారణమో కాని ఈ సంవత్సరం పెన్న పక్కన వుండేటటువంటి ఊళ్ళలో కూడా, తాగడానికికూడా మంచి నీళ్ళు బావులలో లేకుండా పోయేటటువంటి పరిస్థితి ఇప్పుడు వచ్చింది. అందులోనూ మా అనంతపురం జిల్లాలో అన్నీ ఎర్ర నేలలు, యిసుకనేలలు. ముంగారు వర్షాలు మే నెల ఆఖరున వస్తే కాని, జూన్ మొదటివారంలోనో, లేక రెండవవారంలోనో వస్తేకాని విత్తనాలు వేయడం, ముంగారు జొన్నగాని, పొగాకుగాని పండడానికి అవకాశాలు వుండేవి. ఇప్పుడు జూలై మధ్యస్థంకూడా వచ్చింది. విపరీతమైన గాలికూడా వుంది. ఇంతవరకూ వర్షాలుకూడా లేవు. కనుక ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఈ విషయంలో ఏమైనా ఆలోచన చేసి యింకా relief పనులు కలుగ జేయడం మెదలైన వసతులు కల్పిస్తే తప్ప ఆ ప్రాంతంలోని ప్రజలు విపరీతమైన బాధలకు గురికావలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే చాలా కష్టంగా వున్నది అచ్చటి ప్రజలకు. కనుక ఈ విషయాలన్నిటిని గురించి కూలంకషంగా చర్చించడానికి మన ముఖ్యమంత్రిగారు దయచేసి రెండు గంటలు అవకాశం యిచ్చినట్లయితే అది చాలా బాగా వుంటుంది. మా సాధక బాధకాలనన్నింటిని గూర్చి చెప్పుకోడానికి, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అవకాశాలుకూడా ఏర్పడుతవి. మన ప్రభుత్వం Central Government యొక్క దృష్టికి కూడా తీసుకురావడానికి అవకాశం ఏర్పడుతుంది అనేటటువంటి దృష్టితోనే నేను యీ నోటీసు ఇవ్వడంకూడా జరిగింది. దానికి అనుమతి తప్పకుండా యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ముఖ్యమంత్రిగారు ఏమైనా చెవుతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అలాగే. తమరు యిష్టం వచ్చిన తేదీ ఏదో నిర్ణయించి two hours discussion పెట్టండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది తరువాత నిశ్చయం చేసుకుందాము.

Sri P. Subbiah :—As early as possible the date may be fixed up Sir.

Mr. Deputy Speaker :—We will decide.

CALLING ATTENTION TO MATTERS URGENT PUBLIC IMPORTANCE

*re*:—Fire accident at Bhaskararaopet, Vijayawada on 10-6-68.

Sri G. Sivaiah : Mr. Speaker, Sir, you know very well that about 1000 houses were brought down to ashes due to a fire accident at Bhaskararaopet. Vijaywada on 10-6-68. These fire accidents have become common in that area particularly during summer. There were many such fire accidents in the last year and also previous years all over in Vijayawada. In many places only poor peoples' houses were brought down to ashes. The Government failed to take adequate steps to prevent such fire accidents. There was much destruction of the property and thousands of people have been rendered homeless. In Vijayawada, last year before last, you are very well aware that even fire service engines could not enter into these areas to put down fire. As the fire accidents are common in those areas, is it not the duty of the Government to at least provide a way or a street or some other provision to allow these fiire engines to put off those fires? They could have taken preventive steps and avoided them. Having seen such accidents, should they not open a fire service station in such poor localities, where, at a minute, call, they can go and put out the fire? Government have not taken adequate steps. Government sanction lakhs and crores of rupees for the buildings in cities. But in these poor slums, you know very well that 5000 people who are residing with 1000 families have been rendered homeless. Sir, the Government could have provided certain temporary sheds with asbestos sheets granting Rs. 1,000 or 1,500 for each family. That would cost only 10-15 lakhs of rupees. Instead of spending Rs. 2.5 crores to construct a thousand houses for the landlords and business people this money could have been utilised for the same poor people. About 10,000 houses can come up. Such steps Government does not feel like taking because they have no sympathy for the poor people. I only feel sorry that they are not taking this outlook. Therefore, I would like to suggest to the Government at least to take steps like this : provide 3 to 5 cents of land for them to construct houses. This could be done very easily in the surrounding areas. Sir, then fire extinguishing material should be supplied because we know very well about these fire accidents. They should be provided sand and also water during summer days, to put out fire accidents. I do not know how the non-provision of fire services is tolerated at such localities.

The Government should take at least now, immediate steps to construct asbestos sheds to provide them the houses. Let the Government not be held responsible for allowing such fire accidents in future.

Sri V. B. Raju:— Mr Deputy Speaker, Sir, on 10-6-68 at 4-15 p. m. fire broke out in the thatched hut of Sri Ghulam Avalayya, Bhaskararaopet, Vijayawada town. The cause of accident as reported by the Collector is not known. However the Superintendent of Police of Krishna who investigated into the matter considered it as purely accidental. 463 houses and the samans in those houses were gutted. There was no loss of human life or cattle life. The total value of the property thus lost is Rs 2,25,670. Among the houses burnt include the Congress office, the Church and a drama rehearsal hall. Rice was distributed to the victims at the rate of one kilogram each for two days on 11th and 12th. Some of the victims were sheltered in the R. C. M. School and Arundalpet choultry. Out of 463 victims 455 deserving victims were granted relief, at the rate of Rs. 50 each amounting to Rs, 22,900. Sir, this is all that could be done according to rules. About the fire fighting equipment and fire extinguishing arrangements, as the hon. Member put it there is much to do and only financial stringency is coming in the way and nothing else. The will of the Government is there for the purpose. Very recently the Government has asked the Board to come with proposals to provide relief even though non-official or voluntary organisations immediately on an emergent basis. I have requested the Minister for Health and Medical to include relief also under welfare and for certain part of the Welfare Fund being made available for relief purposes. As you know, Sir, raffles are permitted for the building up of Welfare Fund and if relief is also included in the terms of reference to that Welfare Fund Committee, immediately something more substantial than this could be done and we hope that the programme will catch the imagination of the general public in the districts and they will evince more interest in these raffiles for the promotion of Welfare Fund. The Government is thinking of a long range plan for providing fire-proof material. It is a very costly affair and on a gigantic scale if we have to do for all these hutments now and provide fire proof materlal, it goes to crores of rupees. The Government has not been able to find the resources. As to how they could be built up. Sir, immediately, the Government cannot commit itself in this matter.

*re* :—Fire accident at Kodur, Bandar Taluk, Krishna District on 15-61968.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, ఇది ఒక చిన్న కుగ్రామం. అక్కడ 20 యిండ్లువున్నాయి. అందులో 10, 11 యిండ్లు పూర్తిగా దగ్ధమైపోయినాయి. పంచాయతీ సమితివారికి ఆ గ్రామస్తులుకూడా శ్రమదానంచేసి యేర్పాటుచేసిన పాఠశాల కూడా కాలిపోయింది. ఆ గ్రామం నేను పోయి చూచివచ్చినాను. అక్కడ ప్రజలు అంతా బీదవారు-landless poor-Collector గారు ప్రతిచోట 30 రూపాయల కంటె ఎక్కువ యివ్వడం లేదు. ప్రభుత్వం వారు యివ్వమని చెప్పినప్పటికినీ రూ. 50 లు యివ్వడం లేదు. కనుక అక్కడ రూ. 50 లు యిచ్చేట్లు; తరువాత అక్కడ P. W. D. కి చెందిన ఒక మురుగు కాలవవున్నది. అక్కడ రాళ్ళు వున్నాయి, వాటిని కొట్టుకొనుటకు permission యిచ్చేదానికి యేర్పాటు చేయవలసిందిగా నేనుకోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, 15-6-1968వ తేదీనాడు 11-00 గంటల సమయమప్పుడు కోడూరు కుగ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. 5 యిండ్లు కాలిపోయినాయి. 8 పశువులు చచ్చిపోయినాయి. 4 గడ్డివాములు తగలబడ్డాయి. 97 బస్తాల ధాన్యం తగులబడిపోయింది. ఇది పూర్తిగా ఒక ఉపద్రవంగా, accidental గా వచ్చింది. కాని ఎవరు దాంట్లో ద్రోక్యం కలుగజేసుకున్నట్లు లేదు. అంటే దీనికి ఎవరూ కారణం కాదు. నష్టపడ్డ ఆస్తి రూ. 24 వేలు అని అంచనా వేయబడింది. 5 యిండ్లు కాలిపోయినాయని మనవిచేశాను. ఈ ఐదుగురికీ రూ. 50 ల చొప్పున వెంటనే సహాయం చేయబడింది. ఇప్పుడు గౌరవ సభ్యులు కోరినట్లుగా తాటిచెట్లు, తాటి ఆకులు వారు కొట్టుకొనడానికి, తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వం కలెక్టరుకు వ్రాస్తున్నది.

*re* :—Fire accident at Gudala Amalapuram Taluk, East Godavari District. in the third week of June, 1968.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం తాలూకా, గూడాల గ్రామంలో 1968 జూన్ మూడవ వారంలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. చాలామంది హరిజనుల గుడిసెను తగులబడిపోయినాయి. వారు యిండ్లు వాకిళ్ళు లేక చాలా యిబ్బందుల్లో వున్నారు ఈ విషయంలో ప్రభుత్వం చేసిన సహాయం ఏమిటి? ప్రభుత్వం ఏదో రూ 50 లు యిస్తామన్నారు. అది కూడా వారికి యింతవరకు ముట్టనట్లుగా వార్తలు అందుతున్నాయి. దానిపైన ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, 21-6-68 తేదీన గూడాలగ్రామంలో ఈ ప్రమాదం జరిగింది. 70 సంవత్సరాల వయస్సుగల ముసలి వంటచేస్తున్న సమయంలో యింటికి నిప్పు అంటుకున్నది. ఆమెకూడా చనిపోయినది. 10 యిండ్లు కాలిపోయినాయి. పశువుల నష్టం జరుగలేదు. 40 వేల రూపాయల ఆస్తినష్టం కలిగింది? 10 కుటుంబాలకు, కుటుంబానికి రూ. 50 ల చొప్పున రూ. 500 వెంటనే సహాయం చేయబడింది. చనిపోయిన ముసలామె కుమారునికికూడా విరాళం యివ్వబడింది.

*re* :-FAMINE CONDITIONS IN EAST AND WEST GODAVARI DISTRICTS

శ్రీ ఎం. వీరరాఘవరావు :—అధ్యక్షా! తూర్పు గోదావరి జిల్లాలో మెట్ట తాలూకాలైన, ప్రత్తిపాడు తాలూకా, తుని తాలూకా, పెద్దాపురం తాలూకా, రాజమండ్రి తాలూకా, పిఠాపురం తాలూకా, ఎల్లవరం తాలూకాలలో గత 3 సంవత్సరాలనుంచి వర్షాలు లేని కారణంగా కరువు యేర్పడి, అటు రైతులు, ఇటు పేద ప్రజానీకం ఎన్నో యిక్కట్లకు గురి అయినారు. ఈ సంవత్సరం కూడా వర్షాలు లేవు. వర్షాలు లేవు అందువల్ల యిది మామూలు కరువు అని అనుకుంటే, అది మామూలు కరువు కాదు. ఎప్పుడూ మా పెద్దలుగాని, మేముగాని ఎరుగని పరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి. నూతులు Complete గా ఎండిపోయినాయి. ఎక్కడా కూడా నీరు లేదు. గ్రామాల్లో వున్న రైతులు బోర్‌వెల్స్‌వద్దకు పోయి ప్రజలు రాత్రి, పగలు తిరిగి మంచినీరు

తెచ్చుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జనానికి పనిపాటలు లేవు. ఈ జిల్లాలోని ఈ ఆరు తాలూకాల్లోని ప్రజలు డెల్టా ప్రాంతాలకు పోయి కొంత కాలంపాటు తల దాచుకొని, అక్కడ పని చేసుకుని తిరిగి మరల వస్తున్నారు. మన గవర్నమెంటు Famine Relief grant క్రింద రూ. 20 లక్షలో, 30 లక్షలో యిస్తే అది రమారమి ఒక నెల రోజులకే వస్తుంది. పనిపాటులు కల్పించడానికి జిల్లా కలెక్టరుగారు, జిల్లా Revenue Officer గారు వారి సిబ్బంది సహాయంతో జాగ్రత్తగా distribute చేసి, పనిపాటులు కల్పించడానికి ప్రయత్నం చేసి, కృషి చేసారు. కాని సుమారు 4 లక్షల జనాభా నివశించే ప్రాంతాల్లో ఈ కరువు పరిస్థితులు యేర్పడి జనం కటకట లాడుతున్న పరిస్థితుల్లో 20 లక్షలో, 30 లక్షలో కేటాయించినంత మాత్రాన, కరువు పనికి, చాలవు. ఇదే సందర్భంలో గత మార్చి నెలలో రివిన్యూ మంత్రిగారిని తూర్పు గోదావరి జిల్లాలో వున్న కరువు ప్రాంతాల్లో పర్యటించవలసింగా నేను assembly లో కోరగా, వారు ఏప్రిల్ నెలాఖరులో గాని, మే నెల మొదటి వారంలో గాని వచ్చి చూస్తామని శెలవిచ్చారు. కాని వారు రాలేదు. తదుపరి జిల్లా కలెక్టరుగారిని అడిగి తెలుసుకొనగా ముఖ్యమంత్రిగారు కూడా మన జిల్లా వచ్చి పర్యటిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రిగారి దయ కూడా మా జిల్లా ప్రజలమీద కలుగలేదు. ఇట్టి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగారిని మేము కోరేదేమంటే, యదార్థ పరిస్థితులు ఎట్లా వున్నాయో, ఆ జిల్లాలో వున్న జనం పరిస్థితి ఏమిటో చూడమని. అక్కడ బియ్యం పరిస్థితి ఎట్లా వున్నది యిప్పుడు ? బియ్యం దొంగ రవాణాను ప్రభుత్వం అరికట్టలేకపోతున్నందున విశాఖపట్టణం జిల్లాకు విపరీతంగా బియ్యం ఎగుమతి అగుచున్నది. ఆ పరిస్థితుల్లో ధాన్యం రేటు బాగా పెరిగిపోయింది. Millers rates బాగా పెంచారు. బోధన్ బియ్యం, అక్కుళ్ళు కలిసిన కత్తీ బియ్యం కుంచం రూ. 5 అమ్ముతున్నారు అంటే అక్కడ జనం ఏ విధంగా జీవించగలరో ప్రభుత్వానికి ఊహించుకుంటే అర్థం అవుతుంది. ఇట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుని ప్రజానీకాన్ని ఆదుకోవలసిన బాధ్యత వున్నది. కాని మామూలు పరిస్థితులే వున్నాయి కదా అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినట్లయితే ప్రజానీకం కడుపు బాధను తట్టుకోలేక దోపిడీలు, దొంగతనాలు మొదలైనవి చేయవలసిన పరిస్థితులు యేర్పడుతాయని మాకు చాలా భయంగా వున్నది. ఇవి అన్నీకూడా అప్పుడప్పుడు జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువస్తూనే వున్నాం. జిల్లా కలెక్టరుగారు కూడా శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. కాని, రివిన్యూ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని నేను కోరేది ఏమంటే ఈ 6 తాలూకాల్లో వున్న జనాభా, సుమారు 4 లక్షలు, పనిపాటులు లేకుండా మాడిపోతున్నారు గనుక తిరిగి October నెలాఖరు రకు పనిపాటులు కల్పించే పరిస్థితి యేర్పాటు చేసి ఆ జనాన్ని కాపాడాలని కోరుతున్నాను. October వరకు పనిపాటలు కల్పించాలంటే అధమం ఒక కోటి రూపాయలైనా కేటాయించి, ఆ ప్రజానీకాన్ని ఆదుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి మీద, ప్రభుత్వం మీద వున్నదని నేను మనవిచేస్తున్నాను. కనుక తీవ్రమైన చర్యలు వెంటనే తీసుకోవాలని, ప్రజలను కాపాడాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా ! ఈ Call attention 10 రోజుల క్రిందట యిచ్చాను౦డి. పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా యేర్పడింది. అప్పుడు వున్నటువంటి పరిస్థితులు, మాకు వచ్చినటువంటి వార్తలు, పత్రికలలో వచ్చిన వార్తలనుబట్టి పశ్చిమ గోదావరి జిల్లాలాంటి ప్రాంతంలో కూడా, delta ప్రాంతంలో కూడా, వర్షాలు లేవని, త్రాగడానికి కూడా నీళ్ళు లేవని తెలిసింది. అక్కడనుంచి, గుండుగొలను, పూళ్ళకైకరం, మొదలైన చోటనుంచి రైతాంగం హైదరాబాదుకు రావడం, మేమంతా కలసి Chief Engineer గారి వద్దకు, Irrigation మంత్రిగారి దగ్గరకు వెళ్ళడం, త్రాగడానికి కూడా నీళ్ళు లేని దైన్యమైన పరిస్థితులు యేర్పడ్డాయని చెప్పడం కూడా జరిగింది. అయితే అదృష్టవశాత్తు, భగవంతుని దయవల్ల, ఇటీవల వర్షాలు కురిసాయని, delta ప్రాంతంలో బాగా కురిసినట్లున్నా, మెట్ట (up land) ప్రాంతాల్లో, పోలవరం, కొవ్వూరు, చింతలపూడి వగైరా ప్రాంతాల్లో వర్షాలు లేనట్లు వార్తలువస్తున్నాయి. అదే నిజమయితే, యిప్పటికీ వర్షాలు పడకపోతే, చాలా ప్రమాదకరమైన పరిస్థితులు యేర్పడుతాయని నేను చెబుతున్నాను. బియ్యం ధరలుకూడా పెరిగిపోయినట్లు, వ్యవసాయకూలీలకు చేయడానికి పనులుగాని, కొనుక్కోడానికి బియ్యంగాని, సరియైన ధరలకు దొరకడంలేదని తెలుస్తున్నది. అదేనిజమైతే ప్రభుత్వంవారు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా! తూర్పుగోదావరి జిల్లాలో, ఈ క్షామపరిస్థితులకు గురిఅయిన ప్రాంతాల్లో ఉద్యోగం కల్పించడానికి పనులు తీసుకోవలసిందని ప్రభుత్వం ఆదేశించి, ఆ కార్యక్రమంకొరకు 33 లక్షల, 63 వేల రూపాయలు sanction చేసింది. 10 లక్షల, 95 వేల రూపాయలు Chief Engineer, పంచాయితీరాజ్, department-- 4 లక్షల రూపాయలు Chief Engineer, Major Irrigation– 80 లక్షల, 42 వేల రూపాయలు Chief Engineer, Minor Irrigation– పోగా 9 లక్షల, 56 వేల రూపాయలు Roads and Buildings Chief Engineer, తరువాత 70 వేల రూపాయలు Chief Conservator of Forests, aforestration కొరకు– ఈ రకంగా 33 లక్షల, 63 వేల రూపాయలు కేటాయించబడింది. ఇది April వరకేకాకుండా– మొట్టమొదట అనుకున్నది April మాసాంతం వరకు ఈ కరువుకాటక పరిస్థితులు వుంటాయి, ఆ తరువాత వుండవు, వ్యవసాయ పనులకు దిగుతారు అని, వర్షాలుకూడా June 7 నుంచి కురుస్తాయని అనుకుని ఉద్దేశం చేయబడింది. కాని పరిస్థితి బాగా లేకపోవడంవల్ల October వరకుకూడా ఈ కార్యక్రమం నడపవలసిందిగా Collectors కు ఆదేశం ఇవ్వబడింది. ఇదేకాకుండాఅప్పుడు మొత్తం రాష్ట్రానికి 4 కోట్ల, 5 లక్షల రూపాయలు ఈ కరువు కాటకపరిస్థితులకు ఎదుర్కొనడానికి ఇవ్వబడింది. దీంట్లో 3 కోట్ల రూపాయలు ఈ పనులకొరకూ, ఒక కోటి రూపాయలు డిస్ట్రిక్టు తక్కావీ అప్పులకొరకూ, ఇంకో 20 లక్షల రూపాయలు రెవిన్యూబోర్డు దగ్గర మంచినీళ్లుగాని, లేక ఇతర అవసరాలకుగాని ఉపయోగిస్తుందనే ఉద్దేశ్యంతో ఉంచబడది. ఐతే యిది చాలదు అని కోరడంవల్ల 28, జూన్ 68వ తేదీన యింకో కోటి రూపాయలు అదనంగా మం[illegible] కూడా జరిగింది. గౌరవసభ్యులు

సుబ్బరాయుడుగారు కోరినట్లుగా ఒక్క తూర్పుగోదావరే కాకుండా తక్కిన జిల్లాలలో ఎక్కడైతే వర్షాలు సరిగా సకాలంలో కురవలేదో ఆ ప్రాంతాల పరిస్థితులుకూడా ఈ సభలో చర్చించడం జరుగుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించి చాలా జాగరూకతతోనే ఉన్నది. కేంద్రప్రభుత్వాన్ని కూడా ఈ విషయంలో సహాయం కొరకు అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఈ విషయంలో సహాయంకొరకు అభ్యర్థించింది. కేంద్రప్రభుత్వం ఈ విషయంలో సానుభూతితో పరిశీలిస్తుందని ఆశిస్తున్నాను. పశ్చిమగోదావరిలోకూడా యిదేవిధంగా కార్యక్రమం తీసుకోబడ్డది. నేను అక్కడికి వెళ్ళినప్పుడు ఈ విషయమై చర్చించినాను. 21 లక్షల రూపాయలు పశ్చిమగోదావరికి యివ్వబడ్డది. 9 లక్షల 55 వేల రూపాయలు ఛీఫ్ ఇంజనీరు, పంచాయితీరాజ్, 4 లక్షల 48 వేల రూపాయలు ఛీఫ్ ఇంజనీరు, మైనరు యిరిగేషను 6 లక్షల 62 వేల రూపాయలు చీఫ్ ఇంజనీరు రోడ్సు అండ్ బిల్డింగ్సు, 37 వేల రూపాయలు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు- ఈ విధంగా 21 లక్షల రూపాయలు పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయింపు జరిగింది. పనులు జరుగుతున్నాయి. ఇంకా ఏవైనా పనులు జరుగుటలో ఆలస్యం అయితే మొదట యిచ్చినట్లు జూన్ ఆఖరివరకే కాకుండా- పొరపాటున ఏప్రిల్ అని చెప్పినాను. ఏప్రిల్ కాదు జూన్ ఆఖరువరకే కాకుండా అక్టోబరు ఆఖరివరకూ ఈ పనులు జరిపించవచ్చునని ఆదేశం యివ్వబడ్డది. నేను యిదివరకు వాయిదాచేసినట్లు తూర్పుగోదావరిజిల్లా పర్యటనచేస్తాను. ఆ వాయిదాని కాపాడుకుంటాను. గౌరవసభ్యులు ఈ విషయంలో ప్రభుత్వం అలక్ష్యం చేస్తున్నదనే ఆందోళన పడవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వీరరాఘవరావు :— అధ్యక్షా ! తూర్పు గోదావరి జిల్లాలో బియ్యం రేట్లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ధరలు అదుపులో పెట్టడానికి ప్రభుత్వం పూను కోవడం లేదు, Food Corporation of India వారు నిల్వలు విడుదల చేసి ప్రజలను కాపాడటానికి కూడా పూనుకోవడం లేదు. ఈ విధంగా నిర్లక్ష్యం చేయడంలో ప్రభుత్వం యొక్క అభిప్రాయమేమిటో మాకు తెలీడం లేదు. తదుపరి-అక్టోబరు నెలాఖరు వరకూ కరువు పనులు పొడిగించడానికి ఆర్డర్సు చేశామని రెవెన్యూ మంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. Grant ఎంతవరకూ increase చేశారు? ఇంకా ఎంత చేయబోతున్నారు? మంత్రిగారు ఎప్పుడు మా area లో పర్యటన చేస్తారో తెలవిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— నేను యిప్పుడే మనవి చేసినట్లుగా 33 లక్షల రూపాయలు మంజూరు అయిపోయినాయి. ఇంకో కోటి రూపాయలు రాష్ట్రం మొత్తంమీద అదనంగా యిచ్చినాము, ప్రతి జిల్లాకు విభాగం చేసి తెలియపర్చుమని రెవెన్యూబోర్డు వారికి చెప్పినాము. బియ్యపు ధర విషయంలో నేను యిదివరకు మనవిచేసినాను. Collectors కు ఆదేశం యివ్వబడ్డది. గోడౌన్‌లో ధాన్యం వున్నది. ఎక్కడైనా సరే ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా— ప్రభుత్వం-కిలో ఫైన్ రైస్ రూపాయి 5 పైసలు ; కోర్సు 87 పైసలు retail shop నుండి గాని, link shop నుండి గాని consumer కి అందవలెనని నిర్ణయించింది-దాని కన్నా 10 శాతం ఎక్కువ అయిన పక్షంలో ప్రభుత్వం యొక్క ఆర్డరు కొరకు వేచివుండనక్కర లేకుండానే గోడౌన్ల

నుండి విడుదలచెయ్యాలనీ, ఒకవేళ ఏ గోడౌన్‌లోనైనా బియ్యంలేకపోతే ఆ విషయం ప్రభుత్వానికి తెలియపరిస్తే వెంటనే ఆ గోడౌన్‌కు బియ్యం సరఫరా చేయడం కూడా జరుగుతుంది. హైదరాబాదులో ఈ మధ్య ఆ విధంగా release చేయడంవల్ల వెంటనే 10 రూపాయలు క్వింటాల్‌కు ధర తగ్గిపోయింది. ఆ విషయం చాలా మంది గౌరవ సభ్యులు కూడా యిక్కడ చెప్పినారు. కనుక గౌరవ సభ్యులను కూడా నేను ప్రార్థిస్తున్నాను—కలెక్టరు గారితో కాంటాక్ట్ చేసి ఏ ప్రాంతాలలోనైనా సరే ధర పెరిగినట్లయితే వెంటనే గోడౌన్ నుంచి release చేయడానికి ప్రయత్నం చేయవలసినదని చెప్పినాము. ఒకవేళ collectors చేయకపోతే ప్రభుత్వానికి తెలియపరుస్తూ ప్రభుత్వం వెంటనే తగుచర్య తీసుకుంటుంది.

శ్రీ ఎం. వీరరాఘవరావు :— ఇంతవరకూ ఏమిచర్య తీసుకోలేదండి. నేను నిన్ననే East-Godavari నుండి వచ్చినాను, అక్కడ గ్రామాల్లో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయి. మీరు వెంటనే చర్య తీసుకోకపోతే చాలా ప్రమాదాలు ఏర్పడతాయి.

శ్రీ సి. వి. కె. రావు :— రెవెన్యూ మంత్రిగారు East-Godavary లో ఎప్పుడు పర్యటిస్తారో శలవిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :— ఈ session అయిన తరువాత, ఈ నెలాఖరు లోపునో, ఆగస్టు మొదటివారంలోనో తూర్పు గోదావరిలో జిల్లాలో పర్యటిస్తాను.

re: Alleged entry of a Revenue Inspector into a House of a particular individual at Kakumanu village, Bapatla taluk, for collection of land revenue.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— నా Call Attention గురించి మనవిచేసే ముందు—మంత్రిగారు కరువు ప్రాంతాల గురించి పరిస్థితి గురించి ఒక టైము ఫిక్సు చేస్తే discuss చేద్దాం అన్నారు. తరువాత మత కల్లోలా కులతత్వాలు గురించి discuss చేసుకుందామని కూడా నిన్న అన్నారు. కనుక ముఖ్యమంత్రిగారితో ఆలోచించి ఒక Programme త్వరగా ప్రకటనచేస్తే బాగుంటుందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ Call Attention Motion రెండు సమస్యల గురించి యివ్వడం జరిగింది. మొదటిది—కాకుమాను అనే గ్రామంలో ఎడ్ల సీతారాం గారి యింట్లో గత నెల 20 వ తేదీన రెవెన్యూ యినస్పెక్టరుగారే ప్రవేశించి, నోటీసు ఏదీ యివ్వకుండానే—ఒక బర్రెను జప్తును చేయడం జరిగింది. ఏ రకమైన నోటీసు కూడ యివ్వబడలేదు. బర్రెను జప్తు చేసిన తరువాత ఎంతడబ్బు కట్టాలో తెలుసుకొని, కొంతడబ్బు కట్టిన తరువాత ఆ కట్టిన డబ్బుకు ఒక రసీదు యిస్తూ— బర్రెను జప్తు చేసినందుకు ఖర్చులు అయిందని మరో 10 రూ.లు వారు పుచ్చుకొని రసీదు కూడా యివ్వలేదు. రసీదు అడిగితే యిది గవర్నమెంటుకు వెళ్లిపోయే డబ్బుకాదట్టి రసీదు

యివ్వవలసిన అవసరంలేదని సమాధానం చెప్పాము. ఈ విధంగా రెవెన్యూ officials తమ అధికారాన్ని దుర్వినియోగంచేసి, highhanded గా వ్యవహరించడం జరిగిందనే విషయంగురించి ఒక ప్రస్తావన ఇందులో చేయబడినది. రెండవది కడపజిల్లాకు సంబంధించినది. ఆ వివరాలు శ్రీ రత్నసభాపతిగారు మనవిచేస్తారు. ముఖ్యంగా నేను మనవి చేసేది ఏమిటంటె 1967వ సంవత్సరం Land Revenue లో Enhancement కు సంబంధించి చేసుకున్న నిబంధనలనూ, రూల్సునూ, regulations నూ యింతవరకూ రాష్ట్రి మొత్తం మీద ఎక్కడకూడా రెవెన్యూ అధికారులు అమలుచేయకుండా అక్రమంగా, జులుంచేసి వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి ఎన్నిసార్లు తీసుకువచ్చినా వారి సహజమైన విధానాన్ని అనుసరించి - మీ ఉత్తరం అందింది, చర్య తీసుకుంటున్నాం అనీ, దానికి సంబంధించిన అధికారులకు పంపడం అయింది అనీ సమాధానం మాత్రం వస్తుంది కాని దానిమీద ఏమి విచారణ జరిగిందో, ఏమిచర్య తీసుకున్నారో అనేది 6 నెలలు గడచినా petitioners కు తెలియచేయడం జరగలేదు. ఆ పిటషన్లకు అతీ గతీలేకుండా పోతున్నది. ఇది చాలా శోచనీయమైన విషయం చట్టనిబంధనలలో వున్న ఏ ఒక్కటీకూడా అమలుజరగడం లేదు. ముఖ్యంగా Form II అనేది రాష్ట్రి మొత్తంమీద యింతవరకూ ఏ రెవిన్యూ అధికారీకూడా జారీ చేయలేదు. Form II అనేది ప్రతి పట్టాదారుకు యివ్వాలనే దాన్నిగురించి వారు ఏమి చెబుతున్నారంటే-పట్టా ఎవరి పేరుతో వున్నదో వారిపేరనే యివ్వాలిగాని మిగతా వారికి యివ్వవలసిన అవసరంలేదని అధికార్లు చాలా బాహాటంగా, ఖచితంగా ఋబర్దస్తీగా చెబుతున్నారు. కాని, అధ్యక్షా, Section 2 లో పట్టేదారు అనే definition తమరు పరిశీలించండి. "Pattedar includes every person who holds land directly under the Government under a patta or whose name is registered in the land Revenue Accounts of the Government as a pattedar or as an occupant or as a khatadar and who is liable to pay land revenue." ఈ definition యొక్క అర్థం, మనకు తెలిసినంతవరకు, land revenue చెల్లించవలసిన ప్రతిఅసామి, ఆఖరికి భూమి కలిగినటువంటి భూస్వామి కాకపోయినప్పటికినీ, ఖాతాదారుగా భూస్వామి తరఫున ఎవరైతే ఈ శిస్తు చెల్లించవలసినటువంటి కౌలుదారు ఉంటాడో ఆ కేటదారుకూడా ఖాతాదారు అనే పేరుతో ప్రతివాడు కూడా పట్టేదారు నిర్వచనం క్రిందికి వస్తాడు అని Section 2 లో స్పష్టంగా చెప్పిఉన్నా, మేము అందరికి ఇవ్వవలసిన అవసరంలేదని రివిన్యూ అధికారులే చెప్పుతూఉంటె, ఈ చట్టాన్ని గౌరవించి అమలుపరచవలసినటువంటి ఉద్యోగస్థులే దీనిని లెక్కచేయక పోయినప్పుడు. మన రివిన్యూమంత్రిగారి అధ్యక్షతను సభచేసి తగలబెడితే తప్పు అవుతుందేమో ఆలోచించండి. రివిన్యూ ఉద్యోగస్థులే రివిన్యూ చట్టాలను ఖాతరు చేయనప్పుడు అమలుజరపక పోయినప్పుడు, ఇతరులకేమి అవసరం ఉన్నది అని నేను అడుగుతున్నాను. ఈ విధంగా ఈ చట్టమును ఉల్లంఘిస్తున్నారు. వందన్నర కేసులు తీసుకొనివస్తేఏమి చర్య తీసుకొంటున్నారు. దీనికి ఎన్ని పంచవర్ష

ప్రణాళికలు పడుతుందో నాకు అర్థంకావడం లేదు. ఒక కేసుఅయినా బహిరంగంగా విచారణకు పెట్టండి, మేము రుజువుచేయకపోతే మామీద prosecution చేయండని అడుగుతున్నాము. కాని ఒకటీ విచారణ చేయరు. ఈ జబర్దస్తీ, జులుము నిరంకుశంగా జరిగిపోతున్నది. ఇది రాజ్యమో, అరాచకమో నేను చెప్పలేకుండా పోతున్నాను. ఇకనైనా ఈ incident ఒకటేకాదు, వందన్నర incidents ఉన్నాయి. పూర్వము వ్రాసినవాటికి ఏమిగతి పట్టిందో తెలియదు. మంత్రిగారికైనా సమాధానము వచ్చిందేమో తెలియదు. అందువల్ల ఇది serious matter. ఇకనైనా ప్రభుత్వాన్ని చట్టాన్ని గౌరవించాలను కొన్నారో లేకపోతే మా ఇష్టం అనే జబర్దస్తీ పద్ధతిలో ఉన్నారో దయచేసి నష్టపరచాలని తమద్వారా రివిన్యూ మంత్రిగారిని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

రెండవ aspect, అధ్యక్షా, ఇందులో.... ...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇందులో లేదే.

శ్రీ జి. లచ్చన్న :—Agenda లో ఇవ్వకపోతే మా తప్పు కాదండి. మేము ఇచ్చిన నోటీసులో ఉన్నది.

Mr. Deputy Speaker :—All right.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట)-:అధ్యక్షా, ఈ call attention notice లో నాకు సంబంధించినంతవరకు అటువంటి విషయం ఒకటి ఉన్నదనుకోండి, చాలా ముఖ్యమైన విషయం ఇది. ముఖ్యమంత్రిగారు జాగ్రత్తగా వినవలెనని కోరుతున్నాను. Another such instance took place on 15-6-68 in Konarajupalli, Sidhout Taluk, Cuddapah District. The Tahsildar followed the Revenue Inspector and V. M. forcibly entered into the houses of 8 ryots and taken their bulls and other articles. No single notice in any form was served on any one of these ryots. They were not told how much they have to pay either towards arrears or towards the present fasli. V. M's oral version was the basis of the action the V. M. in his venture in the guise of this illegal attachment. Inspite of repeated request of the ryots for the relevent notice, the Sub-Collector refused and the bulls were taken using very filthy language. Though these 8 ryots have only one pair of bulls meant for the cultivation, they have been dragged out along with the cattle out of the village with the help of the police, thus violating the provisions of the Land Revenue Recovery Act and were taken to the neighbouring village were they were kept without any food. I am afraid that they are still under that miserable condition without being handed over to the concerned ryots. The ryots are thus put to lot of loss and distress and as such an urgent matter of public importance' అధ్యక్షా, ఇందులో నేను చదివేశాననుకోండి. మంత్రిగారుకూడా ఈ విషయం దర్యాప్తు చేయించి ఉంటారు. వారికి వచ్చినటువంటి వార్తనుబట్టికూడా ఉన్నటువంటి వ్యవహారాన్నిబట్టి, ఇది dispute చేయడానికి వీలులేనటువంటి incident అనికూడా

నేను మనవి చేసుకొంటున్నాను. ఇట్లాంటి పరిస్థితి ఈ గ్రామంలోనే ఒక గ్రామంలోనే కాదు, కడప జిల్లాలో చాలా గ్రామాలలో జరిగినాయి. ప్రతి గ్రామంలోకూడా రివిన్యూ officials పోలీసువాళ్ళను తీసుకొని ఇళ్ళలోకి దూరడము, వాళ్ళు అయ్యా మాకు నోటీసులు ఇవ్వండి, పాత బాకీలు ఏంత కట్టాం, ఇప్పుడు ఫస్లీకి ఎంత కట్టాలి అని అడిగినప్పటికినీ, అవన్నీ తరువాత చూసుకొంటాము, ముందు మేము చెప్పినంత మాకు ఇచ్చుకోవడం తరువాత appeal చేసుకోవడంసి ఉంటుంది గాని ఈ రోజు మీరు డబ్బు ఇవ్వనిదే మేము పోవడానికి వీలులేదు అని, అట్లా వాళ్ళు ఇవ్వలేనటువంటి పరిస్థితులలో వాళ్ళందరినికూడా బయటికి లాగడం, వాళ్ళ agricultural implements గాని, వాళ్ల పశువులనుగాని లాగుకొని పోవడం జరుగుతున్నది. ఇవి మొత్తంపైన కడప జిల్లాలో చాలా గ్రామాలలో జరుగుతున్నాయి. వాటినిగురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. మంత్రిగారికి కూడా తెలిసి ఉంటుంది. ఈ పరిస్థితులన్నీ చూస్తే medieval ages లో, ఎప్పుడూ autocratic king regimeలో జరిగినటువంటి విషయాలు మనకు జ్ఞప్తికి వస్తుంది. పోలీసువాళ్ళకు తీసుకుపోవలసిన అవసరం ఏమున్నదండి. ప్రజాస్వామికములో పన్నులు వేసిన తరువాత ప్రజలు కడతారు. వాళ్లకు బాధ లేకుండా కష్టము లేకుండా వసూలు చేయవలసినటువంటి ప్రాథమిక సూత్రము ప్రభుత్వము అనుసరించవలసి యుంటుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ తతంగము ప్రభుత్వం నడిపించింది అంటె నాకు భయమేస్తుంది. ఆఖరుకు 2, 3 alternatives ఉన్నాయి రైతుకు. ఆత్మ గౌరవం చంపుకొని లొంగిపోవడం అన్ని అవమానాలకు, insults కు లోనుకావడం, మర్యాదగా బ్రతకడానికి అవకాశం లేకుండా పోతుంది. ఆస్తిపాస్తులను అమ్ముకొని, ఆత్మాభిమానంతో గౌరవంగా బ్రతకడానికి వీలులేకుండా పోతుంది. మూడవది, మరి మంత్రిగారు, తిమ్మారెడ్డిగారు ఒక సలహా యిచ్చారు. ప్రతిచోట యిస్తున్నారు, చాలా సంతోషము. ఈ revenue officials దుర్మార్గంగా మా ఇళ్లలోకి వచ్చి పశువులను బయటికి తీసుకొని పోతే, వాళ్లను తన్నండి అని. ఆ విధంగా అనంతపురంలో చెప్పారు. ఆయన సలహాను అనుసరించి ఇద్దరు తహశీల్దారను తన్నారు. వరంగల్‌లోకూడా చెప్పారు. మా పురుషోత్తమరావుగారు దానికి సాధ్యము. మంత్రిగారినుంచి ఆ సలహా వచ్చిందంటే సలహాను అనుసరించాలా ? The concerned Minister is not there.

Sri V. B. Raju :—It is a serious allegation.

Sri B. Ratnasabhapathi ;—It is not an allegation. It is a suggestion which has come out from the Minister we are out to follow it now. ఇట్లా పరిస్థితులలో, ఇంత బ్రహ్మాండమైన తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతూ ఉంటే మంత్రిగారు కూడా ఏమి చేస్తారు, పాపము ! రైతులకు బాంధవులు గనుక ఆయన చెప్పవలసినటువంటి సలహా చెప్పారేమో, అయితే రివిన్యూ మంత్రిగారిని తన్నాలని చెప్పలేదు లేండి. దుర్మార్గమైనటువంటి పద్ధతులు ఈ రోజు గ్రామాలలో అనుసరిస్తున్నారు (interruption) అందుకనే రివిన్యూ మంత్రిగారికి దెబ్బలు

తగలనంతవరకు జరుగుతుందేమో ఈ తతంగము. వారిద్దరి మధ్య ఏమున్నదో నాకు తెలియదు.

శ్రీ సి. వి. కె. రావు :—Medieval యుగంలో ఉంటున్నామండి. ఇప్పుడు మనం తిమ్మారెడ్డిగారి యుగంలో ఉన్నాము. What is in operation for Thimma Reddy is in operation every where......

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, మొట్టమొదట కలెక్టరుగారి రిపోర్టు చదువుతాను. ఇది గౌ॥ ప్రతిపక్ష నాయకులు విశ్వసిస్తారని ఆశిస్తున్నాను. "Sri Y. Sitaramiah of Kakumanu village has to pay an amount of Rs. 144-78 Paise towards the land revenue both arrears and current on Patta No. 930 of Kakumanu village. Notices in Form I and VI prescribed under the A. P. Land Revenue Enhancement Act of 1967 were served on the individual."

This is the wording he has used. "Were served on the individual on 10-1-1968 and 8-3-1968." This is actually the factual statement that the Collector has made. I would request the Hon'ble Opposition Leader to verify.

Sri G.Lachanna—Just for information, Sir. ఆ గ్రామం నేను గత నెల 30వ తేదీన స్వయంగా మరొక సందర్భంలో వెళ్ళి యుంటిని. శ్రీ యడ్లపాటి సీతారామయ్యగారు బహిరంగ సభలో చెప్పడమే కాకుండ వారు వ్రాసి యిచ్చిన ఉత్తరం ఉన్నది. ఇది నమ్ముతారో, కలెక్టరుగారి రిపోర్టు నమ్ముతారో చూడండి. ఇది లేకుండా చర్చించుకుంటే లాభం లేదు. ఇది బహిరంగ విచారణ జరిపిస్తే ఏది నిజమో రుజువు అవుతుంది. కాకుమాను గ్రామం స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి "యార్లగడ్డ సీతారామయ్య ఇంట్లో లేని సమయంలో యీ గ్రామ మునసబు, కర్ణం, రెవిన్యూ ఇన్స్పెక్టర్, స్పెషల్ తాశిల్దార్— ఇంట్లోకి పోయి సీతారామయ్య మేనత్తను శిస్తు చెల్లించమని అడుగగా ఆమె 'మావాడు వస్తాడు, చెల్లిస్తాడు' అని చెప్పగా సరేనని తల ఊపి పోయి, వారికి తెలియకుండ జప్తు నోటీసు లేకుండ, సావిడ దగ్గరకుపోయి బర్రెను జప్తు చేసి తీసుకువచ్చి నిముషముల మీద జప్తు ఖర్చు రూ. 25లు అని చెప్పి జాలి తలచినట్లు తలంచి రూ. 10లు వసూలు చేసి పైగా అది గవర్నమెంటుకు పోతుందని చెప్పినారుగాని దానికి రసీదు యివ్వలేదు. ఈ అక్రమం ప్రజల దృష్టికి తీసుకురావలసినదని ప్రభుత్వానికి తెలియజేయవలసినదని కూడ కోరుతున్నాను." ఇది యడ్లపాటి సీతారామయ్య సంతకం పెట్టిన ఉత్తరం మంత్రిగారు యిక్కడ కలెక్టరుగారి రిపోర్టు చదువుతున్నారు—ఇది ఎట్లా ఉన్నదంటే — ఎవడైనా దొంగతనం చేస్తే అతని తండ్రిని పోయి నీ కొడుకు దొంగతనం చేశాడుట, నిజం చెప్పమని అడుగుతున్నట్లున్నది.

శ్రీ వి. బి. రాజు :—లచ్చన్నగారుగాని నేనుగాని నిజం దగ్గరకు—ఎంత దగ్గరగా పోతామో అంతా ప్రయత్నం చేయాలి. We shall get nearer truth.

శ్రీ జి. లచ్చన్న :—ఒక నోటీసు యిచ్చి విచారణకు పెట్టండి.

శ్రీ వి. బి. రాజు :—నా information కు, యిచ్చిన నోటీసు పుస్తకంకూడ యిక్కడకు పంపారు. దానిలో వై. సీతారామయ్య సంతకంకూడ ఉన్నది. Notice serve చేసిన విషయం మనవిచేస్తున్నాను. The Collector has stated that—on 10-1-1968, Notice No. 1 was served and on 8-3-1968 No. 6 was also served. It was served means, it was served on the person and the person's signature is also here. I do not disbelieve it. It is any forged signature·

శ్రీ జి. లచ్చన్న :—నేను Call attention లో—జప్తు చేసే సందర్భంలో notice యివ్వకుండ ఇంట్లో జొరబడ్డారని—చెప్పాను.

శ్రీ వి. బి. రాజు :—నోటీసు serve చేయబడ్డా, చేయలేదంటే ఇది చదివాను.

శ్రీ జి. లచ్చన్న :—నోటీసులో చాలా ఉన్నవి. మీ నోటీసుకు తెచ్చిన దానికి ఇంతవరకు సమాధానం యివ్వలేదు. జప్తు సమయంలో ఏ నోటీసు యివ్వలేదని Call attention notice లో చెప్పారు.

శ్రీ వి. బి. రాజు :—Form I notice విషయంలో మీరు తృప్తి పడితే— I am not going to disbelieve.

శ్రీ జి. లచ్చన్న :—తృప్తి మీకు ఉంటుందిగాని ప్రజలకు ఉండదు.

శ్రీ ఎం. వెంకటనారాయణ : —Point of information, Sir. ప్రతిపక్షాలు ప్రభుత్వంలో ఉంటే కలెక్టర్సుయొక్క రిపోర్టుమీద ఆధారపడతారా? లేక అలాంటి ఉత్తరాలమీద ఆధారపడతారా?

శ్రీ జి. లచ్చన్న :—వెంకటనారాయణగారికి, లచ్చన్న మంత్రిగా ఉన్నప్పుడు జరిపించిన విచారణ తెలియదు. ప్రతి పెటిషన్‌మీద—the petitioner may be informed and enquiry may be conducted —అని వ్రాసారో లేదో ముఖ్యమంత్రి గారిచేత పాత రికార్డ్సు తీయించి చదివించుకోమని చెబుతున్నాను.

Sri V. B. Raju :—We should believe everything till it is proved that it is not actually believable.

శ్రీ వి. బి. రాజు :—కలెక్టరు రిపోర్టులో వ్రాసినది నిజం కాదని ఋజువు అయ్యేవరకు యిది నిజమని నమ్మితీరాలి గదా? ......As Sri Sitaramayya did not pay January and February kist amount though contacted several times three coriander bags were destrained from his house after observing the usual formalities prescribed under the land revenue Recovery Act on 9-3-1968. The destrained property was put to sale in the office of the Deputy Tahsildar, Ponnur on 12-4-1968 as the defaulter did not choose to pay the arrears of land revenue before the date notified for sale. The sale of the destrained property fetched an amount of Rs. 120. After taking an amount Rs. 23.89 towards incidental charges incurred on the transport and safe custody etc., of the property

destrained, the balance of Rs. 96.61 Paise was credited to the account of the defaulted under Patta No. 930. అంతవరకు దాని విషయంలో తగాదా లేదు.

శ్రీ జి. లచ్చన్న :—నేను 27 వ తేది చరిత్ర అడుగుతున్నాను

శ్రీ వి. బి. రాజు :—ఇదంతా continuous story like Ramayana.

శ్రీ జి. లచ్చన్న :—1,800 పర్వాలు వ్రాయగలిగిన మహాభారతం వారి చరిత్ర.......

Sri V. B. Raju :—The defaulter and his father were requested several times by the Village Munsif, Kakumanu subsequently to pay the balance of Rs. 48.17 Paise and also Rs. 37·28 still due from them. His father, Sri Venkatasubbiah who is also a member of the Joint Family has to pay this amount of Rs. 37.26. But the defaulter did not pay any heed.

Sir, according to the report on 27-6-1968 to which the Hon'ble Leader of the Opposition has referred, the Revenue Inspector, Kakumanu and the Village Munsif proceeded to the house of the defaulter and demanded payment of the amount of Rs. 48.17 plus the amount of Rs. 37.28 which was due from his father after duly presenting the demand notice under the Revenue Recovery Act, issued by the Revenue Inspector. This is not Land Revenue Enhancement Act. This is Land Revenue Recovery Act. As the defaulters refused to receive the copies of demand notice, they were served by affixture. As the amount was not paid a she-buffaloe with the calf of the dafaulters was destrained.

Mr. Deputy Speaker :-Please complete that report. Read out the whole statement·

Sri V. B. Raju :—He has made a very important allegation. The receipt under Sec. 9 of the R. R Act for the destrained property was handed over to the father of the defaulter under proper acknowledgment. There is also acknowledgment. On the same day evening the defaulter's father paid the amount of Rs. 48.17 Paise due on behalf of his son and also an amount of Rs. 37.28 Paise payable by him plus the incidental charges of Rs. 10 and obtained receipts from the Village Munsif The destrained property was thereupon released under proper acknowledgment again. The amount recovered was brought to the Village Account XXX and remitted into the treasury. అంతా సక్రమంగా జరిగిపోయింది డబ్బు యిచ్చి రసీదు తీసుకొన్నారు. పైగా యిక్కడ పనికల్పించారు. ఇదికూడ సక్రమంగా జమ అయిపోయింది. It would thus be seen that the Revenue Inspector and the Village Officer observed all the formalities prescribed under the R. R. Act under the A. P. Land Revenue Enhancement) Act, 1967 in the recovery of the dues from the

defaulters. అధ్యక్షా, ఒక వేళనేను మున్సిఫ్‌గా ఉండి, వారు (లచ్చన్నగారు) రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అయితే యీ పనిరాకపోతే ఏమి చేస్తాము ?

శ్రీ జి. లచ్చన్న : — మనస్సుద్ధరము పోతే అటువంటి తప్పుడు పనులుచేయము. ఒకవేళ వారుచేసినా నేను తప్పు అని చెపుతాను. మనస్సుద్ధరం ఉన్నప్పుడు అలా జరగదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది సాధ్యం కాదు.

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వాన్ని రెవెన్యూ మంత్రిని ఊరికే తిట్టిపోస్తే ఎలా ? నిజం యిట్లా కనబడుతున్నది.

శ్రీ జి. లచ్చన్న :—వారు యిక్కడ తప్పుడు information యిస్తున్నారు, అసలు వాళ్ళ నాన్నగారు యింట్లో లేరు. ఆమె మేనత్తగారు యింట్లో ఉండెను. ఆమె ఆగండి ఆగండి అంటే జబరదస్తీగా చేయడం జరిగింది. తరువాత తండ్రిగారు రావడం జరిగింది. చాల చక్కగా Plan ప్రకారం scientific గా వ్రాసిన సమాధానం మీరు నిజం అని నమ్మడం సహజం అనుకోండి. కాని అబద్ధం. 27వ తేదీన ఎంత డబ్బు వసూలు అయింది కలెక్టరుగారిద్వారా తాసిల్దారుగారి ద్వారా ?

Sri V. B. Raju :- On 2?-8-1968, Revenue Inspector, Kakumanu and the Village Munsif proceeded to the house of the defaulters and demanded payment of an amount of Rs 48.17 plus Rs. 57.28 Paise. తరువాత సీతారామయ్యగారి తండ్రికూడ యింత డబ్బు కట్టారు. 10 రూపాయలు కట్టారు.

శ్రీ జి. లచ్చన్న :—రసీదు ఉన్నది. ఆ రోజున 100 రూపాయలు కట్టిన రసీదు వాళ్ళ సంతకంతో ఉన్నది.

శ్రీ వి. బి. రాజు :—100 రూపాయలు దేనికోసం కట్టారు ?

శ్రీ జి. లచ్చన్న :—జబరదస్తీవల్ల కట్టినది.

శ్రీ వి. బి. రాజు : — Loan లెక్క క్రిందనా ?

శ్రీ జి. లచ్చన్న :—Manipulation చేసి ఎలా సమాధానం యివ్వాలో యిప్పుడు మీ reply లోనే కలెక్టరు ఎలా సమాధానం యిస్తే సరిపోతుందో చెప్పండి. I stand on this allegation. Can the Minister kindly conduct a public enquiry ? If I fail to prove it, I am liable to be prosecuted Will he please conduct an enquiry ?

((Interruption)

Will the hon. Minister kindly answer straight to my question. Will he please conduct a public enquiry ? If I fail to prove then I am liable to be prosecuted.

Sri V. B. Raju :—On the suggestion of the hon. Member I will ask the Collector to personally enquire into the matter.

Sri G. Latchanna :—No, no. I want public enquiry giving notice to me because I have made an allegation here.

Sri V. B Raju :—I will also take this information. I will write a letter. I will see that the Secretary writes a letter to the Collector saying that the Collector should personally enquire and send a report on the basis of what has been said. I will certainly do it.

Sri G. Latchanna : —My only humble submission is whether I can be given a notice when the enquiry goes on because I am the person who made the allegation.

Sri V. B. Raju :—I will ask the Secretary to request the Collector to intimate the hon. Member when the Collector actually is going to make the enquiry and when he is going to the village and all that.

Sri G. Latchanna :—No question of intimation. As an accused I may be given a notice to prove the allegation.

Sri V. B. Raju :—How can the hon. Member be an accused?

Sri G. Latchanna :—Because I have made the allegation.

Sri V. B. Raju :—The hon. Member is depending on the information that is sent to him and I am depending upon the information that is sent to me. Therefore, we both are not accused here. Even if he wants to become an accused, I do not want to become an accused.

శ్రీ జి. లచ్చన్న : —వారు ఎప్పుడూ సహజంగా నిందితుడుగా ఉండడానికి యిష్టపడరుగాని చరిత్రమాత్రం శాశ్వతంగా నిందితుడిగా ఉంచుతుంది.

Mr. Deputy Speaker.—About what Sri Ratnasabhapathi has said do you want to say anything ?

శ్రీ వి. బి. రాజు :— రత్నసభాపతిగారు రెండో విషయం ఏదైతే చెప్పారో దానికి దీనికి సంబంధంలేదు.

శ్రీ బి. రత్నసభాపతి :—అది తేల్చుకుందాము.

శ్రీ వి. బి. రాజు :— తేల్చుకోవడంకాదు. I didn't expect my colleague would say like that.

Sri B. Ratnasabhapathy :—Please ask him to explain my point.

Sri V. B. Raju.—The District Revenue Officer, Cuddapah enquired into the matter. It is a fact that destrain of properties belonging to eight persons in Komarajupally was effected by the Village Officer for non-payment of land revenue. The affected parties filed two civil suits in the District Munsif Court, Nandalur questioning the attachment It is reported that the Court ordered release of the destrained cattle on the deposit of the land revenue dues and feeding charges of the cattle and the cattle were being restored to the parties. Since the matter is sub judice no further particulars can be disclosed.

శ్రీ బి. రత్నసభాపతి :—Subjudice అనేదానికి సంబంధించినంతవరకు అలా ఉంచండి. నాకు యిప్పుడు కావలసిన information మీరు rules లో నిర్ణయించిన ఫారమ్స్ serve చేశారా ? ఆ తరువాత Land Revenue Recovery Act కు సంబంధించినటువంటి నోటీసులు destrain చేయకముందు వారికి యిచ్చారా ? ఆ ఊరిలో factions ఉన్నాయి. ఆ factions కు సంబంధించి, V.M. యొక్క oral version మీద base చేసి పోలీసువాళ్ళు వాళ్ళ యిళ్ళలో జొరబడి ఈ దుర్మార్గం చేయడం న్యాయమేనా ? వారు ఆ suit లో కూడ యిప్పన్న తెలియపరచి relief తీసుకున్నారు. కాని దుర్మార్గంచేసిన fact నిజమేకదా ! That is why the Court has given that relief ఈ విధంగా దుర్మార్గాలు తమరి ఆధ్వర్యాన నడిపిస్తూ ఉంటే ఎట్లా న్యాయం జరిగేది ? ఇది ఎట్లా కొనసాగాలి ? దీనికి మోక్షం ఉన్నదా ?

శ్రీ వి. బి. రాజు :—కోర్టులో వారు డబ్బుకట్టారు. Restrain చేశారుగదా; Reveue Officers పొరపాటు చేసినట్లయితే కోర్టులో బైటకు వస్తుంది. కోర్టు జడ్జిమెంటు వచ్చిన తరువాత ప్రభుత్వం action తీసుకుంటుంది. వాళ్ళు రసీదులు యిచ్చారాలేదా కోర్టులో సాక్ష్యం రావాలి.

Sri B. Ratnasabhapathy:—Is the hon. Minister convinced that it is all a fact now that it is proved in the Court ?

Sri V. B. Raju.—I do not want to give any opinion now till the matter is disposed in the Court. After the matter is disposed of in the Court if the officers have transgressed their limits, naturally action will be taken.

శ్రీ బి. రత్నసభాపతి :—వాళ్ళు చేసినది అన్యాయమని కోర్టు ఒప్పుకున్నది.

శ్రీ జి. లచ్చన్న :—కోర్టులో ఉన్నదాని మీద వారు opinion యివ్వడం న్యాయం కాదు. వారికి అవసరం అయినవి యిస్తూ ఉంటారు. మనకు అవసరమైనవి యివ్వరు. మేము యిప్పుడు opinion అడిగాము. కోర్టులో stay order యివ్వడం నిజమా అబద్ధమా ! మేము actual information అడుగుతున్నాము.

శ్రీ బి. రత్నసభాపతి :—Illegal అని యిచ్చారు.

Sri V. B. Raju :—It was not illegal. The affected party filed two civil suits in the District Munsif Court, Nandalur questioning the attachment. It is reported that the Court ordered release of the destrained cattle on the deposit of the land revenue dues. వీరు deposit చేయించిన దానిని బట్టి release చేయించారు.

Sri B. Ratnasabhapathi : – The case has been disposed of ..

శ్రీ జి. లచ్చన్న :— Case admit చేస్తూ orders pass చేశారా ?

శ్రీ వి. బి. రాజు :—ఆ case యింకా Court లో ఉన్నది. Restrained property release చేశారు. మనకు యింకా అవకాశం ఉన్నది గదా ! Court Judgement రాగానే యింతకన్న మంచి అవకాశం ఉన్నది గదా !

శ్రీ బి. రత్న సభాపతి :— Court Judgement వచ్చినది.

శ్రీ వి.బి. రాజు :— Judgement వచ్చినదా ?

శ్రీ బి. రత్నసభాపతి :— అదేగదా తమరి దగ్గర ఉంచేది ?

శ్రీ వి బి. రాజు :— Destrained cattle release చేశారా అంటే........

It is reported that the Cou t ordered release of the destrained cattle on the deposit of the land revenue dues and feeding charges, and the cattle were being restored to the parties. Since the matter is sub-judice no further particulars can be disclosed.

Mr. Deputy Speaker :— No more discussion on this.

Sri P. Subbiah :— It is not discussion, Sir.

Mr. Deputy Speaker :— Please sit down.

*re* : Scarcity of drinking water in Hindupur, Anantapur district.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :— అధ్యక్షా, వర్షాలు రాష్ట్రం మొత్తం పైన పడలేదు, ముఖ్యంగా రాయలసీమ–అనంతపురం జిల్లాలో వర్షాలు లేకపోవడం వల్ల బావులు పూర్తిగా ఎండిపోయాయి. ఆ ప్రక్కనే వున్న మైసూరు రాష్ట్రంలో కూడా వర్షాలు పడకపోవడంవల్ల పెన్నార్ కొల్వలో కూడా నీరు లేదు. అక్కడ వున్న బావులన్నీ ఎండిపోవడం జరిగింది. హిందూపూర్, ఎక్కువ జనాభావున్నటు వంటిది, ఫస్టుక్లాస్ మునిసిపాలిటీగా తయారుకావలసినది ; నీటి అవసరాలు ఎక్కువగా వున్నప్పటికి, మూడు బావులు ప్రస్తుతం నదిగడ్డపై త్రవ్వడం. కాని, చాలదని కొత్తగా యింకొక బావి త్రవ్వడం జరిగింది. అయితే, యీ వర్షాభావం వలన ఆ బావిలో కూడా నీరు లేకపోవడం జరిగింది. టౌన్‌లో ప్రైవేట్ వెల్స్ దండిగా వున్నవి. మునిసిపాలిటీ కొంత డబ్బు ఖర్చుపెట్టి సిల్ట్ రిమూవల్‌కు ప్రయత్నించి నప్పటికి, నీటి ఎద్దడి విపరీతంగా వున్నది. తెల్లవారుజామున నాలుగు గంటలకు నిలబడినప్పటికి, ఉదయం ఏడెనిమిది గంటలకు ఒక బిందెడు నీళ్లు కూడా దొరకడం లేదు. చాలా దురదృష్టకరమైన పరిస్థితి అక్కడ వున్నది. ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని రిగ్స్ పంపించి పనిచేయించవలసి వున్నది. రాయదుర్గంకు పంపించారు. అక్కడ నుంచి అనంతపురం జిల్లాకు రావాలంటే అయిదారు నెలలు పడుతుంది. బోరింగ్ సెట్స్ ఆ మునిసిపల్ ఏరియాకు పంపించి, ఆ బావులను లోతు చేయించి ప్రభుత్వం, సగం, మునిసిపాలిటీ సగం భరించి నీటి సరఫరాకు తగు ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నాను. అక్కడి పరిస్థితులు చాలా దుర్భరంగా వున్నవి, మునిసిపల్ శాఖామాత్యులు యీ విషయాన్ని ప్రత్యేకంగా దృష్టిలోకి తీసుకుని వెంటనే అక్కడ నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా మరొకసారి మీ ద్వారా వారిని కోరుతున్నాను.

The Minister for Forests and Municipal Administration (Sri N. Chenchurama Naidu) :— Sir, Hindupur is a second grade Municipality, Anantapur district with a population of 32445 as per 1961 census. The existing water supply schemes with the infiltration well of 10 ft. diameter (40–12 ft. deep) in the bed of Pennar river was designed to serve an ultimate population of 40,000 at 10 gpcd (i. e. to supply 4,00,000 gallons per day).

It has been noticed that the maximum and minimum quantities supplied are 2,71,350 gallons in July 19 7 and 1,51,3.8 gallons in May 1968. In addition to the above, the public are also drawing water from a few public and private wells.

According to the reports received from the Municipality there are neither break downs in the protected water supply system, nor any complaints from the public regarding water supply.

The Municipal Engineer, Hindupur, has reported that water is being supplied from the protected water supply system for about one hour in the morning (6 a. m. to 7 a.m.) and about one hour in the evening (4-30 p.m. to 5 30 p m.) He has further reported that the public wells were desilted and deepened and the position has improved.

Due to severe drought consequent of failure of mansoon in 1966 and 1967, the subsoil water level in the infiltration wells of the protected water supply system went down and consequently the expected yield from the above could not be extracted. Keeping the above situation in view, anotner infiltration well of 10 feet diameter is being sunk in Pennar river at a cost of about Rs. 17,200 and the same has been sunk into 42 feet. This well will be put into commission shortly and the water supply situation would improve.

శ్రీ కె. అంజనరెడ్డి :— రెండు గంటలు మాత్రమే అక్కడ వాటర్ వదలడం జరుగుతున్నది. దానివలన సమస్య సాల్వ్ కాదు. పట్టణంలోని ప్రైవేట్ వెల్స్‌లో సిల్ట్ రిమూవల్‌కు ప్రయత్నించినప్పటికి అందులో నీళ్లు లేవు. డీపెన్ చేస్తే తప్ప లాభంలేదు. బోర్ చేయడానికి, వెంటనే సెట్సు పంపించడానికిగాను ప్రయత్నించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటరామనాయుడు :— అవి అనంతపురం జిల్లాలో వేరేచోట్ల వున్నవి. అవి యిక్కడికి తెప్పించడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, కృష్ణా, గోదావరి వాటర్ డిస్ప్యూట్‌పై మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారు అదంతా అయిపోతున్నట్లుగా చెబుతున్నారు. ఇక్కడ మనవద్ద దానికి సంబంధించిన ఇన్‌ఫర్మేషన్ ఏదయినా వున్నదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వుండగా మీరా విషయం అడిగితే బాగుంటుంది.

## PAPERS LAID ON THE TABLE

### THE ANDHRA PRADESH (TELANGANA AREA) ABOLITION OF INAM RULES, 1968

Sri V. B. Raju:—Mr. Deputy Speaker Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh (Telangana Area) Abolition of Inams Rules, 1968 issued in G.O.Ms.No. 634 Revenue dated 11-6-68 and published in Rules Supplement to Part I Extraordinary of the Andhra Pradesh Gazette dated 13-6-68 as required under sub-section (2) of Section 14 of the Andhra Pradesh (Telangana Area) Abolition of Inams Act, 1967.

AMENDMENT TO THE ANDHRA PRADESH SPLITTING OF JOINT PATTAS RULES, 1965.

Sri V. B. Raju :—Sir, I beg to lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Splitting up of Joint Pattas Rules, 1965 issued in G.O.Ms. No. 146 Revenue dated 12-2-68. and published at P.P 66-67 of the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette dated 29-2-1968. as required under section 9 (3) of the Andhra Pradesh Splitting of Joint Pattas Act, 1965.

Mr. Deputy Speaker :—Paperlaid

RULES MADE UNDER SEC. 69 (1) OF THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS ACT. 1959.

Sri T. Ramaswamy :—Sir, I beg to lay on the Table a copy of each of the following notification with which certain rules made under sub-section (1) of section 69 of the Andhra Pradesh Panchayathi Samithis and Zilla Parishads Act, 1959 as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

| Sl. No. | Reference to the G. O. and date with which notification have been published in the Gazette. | Reference to the Gazatte and date. |
|---|---|---|
| 1. | G.O.Ms. No. 855, Panchayat Raj (Rules) Dept dt. 12-12-67. | Pages 23-29 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 29 2-68. |
| 2. | G.O.Ms.No. 883, Panchayati Raj (Rules) Dept. dt. 29-12-67 | Pages 23-24 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 29-2-68. |
| 3. | G.O.Ms. No. 89, Panchayati Raj (Rules) Dept, dt. 28-2-68. | Page 31 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 14-3-68. |
| 4. | G.O.Ms.No 117, Panchayati Raj (Rules) Dept. dt. 12-3-68. | Pages 33-34 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 28-3-68 |
| 5. | G.O Ms No. 129, Panchayati Raj (Rules) Dept. dt. 18-3-68. | Page 38 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dtd. 28-3-68. |
| 6. | G.O.Ms.No. 214, Panchayati Raj (Rules) Dept. dt 10-5-68. | Pages 2[illegible]3-214 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 20-5-68. |
| 7. | G.O.Ms.No. 145, Panchayati Raj (Samithi. III) Department dt. 22-3-68. | Pages 39-40 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 4-4-68. |

NOTIFICATIONS ISSUED UNDER SEC. 217 OF THE ANDHRA PRADESH GRAM PANCHAYAT'S ACT, 1964.

Sri T. Ramaswamy :- Sir, I beg to lay on the Table under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayats Act. 1964, a copy of each of the following notifications which have been published in the Andhra Pradesh Gazette.

| Sl. No. | Reference to the G. O. and date with which notification have been published in the Gazette. | Reference to the Gazette and date. |
|---|---|---|
| 1. | G O. Ms.No. 107, Panchayati Raj (Samithi. III) Dept. dt. 7-3-68. | Pages 31-38 of the Rules Supplement to Part VII of the A.P.Gazette dt. 28-3-68. |
| 2. | G.O.Ms. No.2'3, Panchayati Raj (Samithi. III) Dept. dt 21 5 68. | Pages 215 216 of the Rules Supplement to Part VII of the A.P.Gazette dt. 13-6-68. |
| 3. | G.O.Ms. No 178, Panchayati Raj (Samithi III) Dept. dt. 15-4-68. | Pages 11-13 of the Rules Supplement to Part VII of the A.P. Gazette dt. 2-5-68. |

G. O. Ms. No. 186, PANCHAYAT RAJ (SAMITHI III) DEPARTMENT

DATED 19-4-68 ISSUED UNDER SEC. 69 OF THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLAPARISHADS ACT, 1959.

Sri T. Ramaswamy :—Sir, I beg to lay on the Table under sub-section (.) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959, a copy of G O. Ms No. 186, Panchayati Raj (Samithi. III) Department dated 19-4-68, and published at pages 67-211 of the Rules Supplement to Part VII of the Andhra Pradesh Gazette dated 16-5-1968, as required under sub-section (1) of section 69 of the said Act.

శ్రీ ఎ. మాధవరావు : — ఈ జాయింట్ ప్టాన్‌కు సంబంధించి ఒక క్లారిఫికేషన్ అడగవచ్చునా ?

శ్రీ వి. బి. రాజు : — వ్రాసి పంపించండి, నేను కనుక్కుంటాను.

## GOVERNMENT BILLS

### The Andhra Pradesh (Krishna and Godavari delta Area) Drainage Cess Bill, 1968.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (ఉయ్యూరు) : — అధ్యక్షా, మనరాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. అన్నపూర్ణ యని పేరు కూడ పొందినది. కృష్ణా గోదావరి వంటి నదులు ప్రవహించి భూములను సస్యశ్యామలం చేస్తున్నాయి. సుమారు 3 కోట్ల ఎకరాల భూమి సాగు అవుతోంది. అందులో దాదాపు 77 లక్షల ఎకరాలలో మాగాణి సాగవుతోంది. ప్రతి సంవత్సరం బుడమేరు, కొల్లేరు, ఉప్పుటేరు, గుండేరు వగైరా మురుగుకాలవలవల్ల సుమారు రెండున్నర లక్షల ఎకరాలు మునిగిపోతున్నది. సుమారు 8 కోట్ల రూపాయల పంట నష్టం కూడ సంభవించు చున్నది. 22 లక్షల రూపాయల రెమిషను కూడ యిస్తున్నారు. ప్రభుత్వంవారు నీటి పన్ను వేస్తున్నారు. అందులో పంటనీటికి, మురుగునీటి విడుదలకు — రెండింటికీ సంబంధించి వున్నది. అందువల్ల మురుగుపారుదల సౌకర్యం కలిగించడం ప్రభుత్వ బాధ్యత అయివున్నది. ఇప్పుడు దీనివల్ల లాభం పొందేవారు మాత్రమే యీ బరువు భరించాలి. అటువంటప్పుడు మురుగుతో సంబంధం లేని కృష్ణా, గోదావరి, గుంటూరు జిల్లాలలోని

రైతులు ఎందుకు భరించాలి ? ఎక్కడైనా పెద్ద మురుగుకాలవలు త్రవ్వవలసిన ప్రాంతాలవారి సంగతి సరే. కాని సరాసరి మురుగునీరు సముద్రంలోకి పోయే వసర్లు వున్నవారిని ఎకరానికి 25 రు లు కట్టమనుట న్యాయమా ? ఇది చాల తప్పు. ఒక పద్ధతి ప్రకారం యిది ఏర్పాటు చేయవలసి వుంది. కృష్ణా సెంట్రల్ డివిజనులో నీరు ఏ మురుగుకాలవలో ఎంత పడుతున్నదో చూస్తే అసలు అక్కడివారు ఏమియు కట్టవలసిన పనిలేదు. తప్పనిసరి అయితే ఎకరానికి మొత్తం పది రూపాయలకంటె ఎక్కువ వేయడం మంచిది కాదు. అందువల్ల కృష్ణా సెంట్రలు డివిజనును ఒక ప్రత్యేక డివిజనుగా చేయాలి, లేదా మొదటి డివిజనులో కలపడం అయినా న్యాయంగా వుంటుందని భావిస్తున్నాను. అసలు ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం లేదు. డబ్బు బలవంతాన వసూలు చేసినా అది సక్రమంగా ఉపయోగిస్తారనే నమ్మకం అసలే లేదు. 6 సం.లకు పన్ను వేస్తామన్నవారు తరువాత దీనిని పొడిగించరని నమ్మకం ఏమిటి ? అసలే అధిక పన్నుల భారంతో కృంగిపోతున్న రైతు యీ అదనపు భారాన్ని మోయలేడు. చెరకు రైతుల వద్దనుంచి ఎకరానికి యీ లెక్క అని, ఆ లెక్క అని సుమారు 80 రు.లు వసూలు చేస్తున్నారు. ఏమిటిది అని గ్రామాధికారులను అడిగితే తాలూకానుంచి వసూలు చేయమని ఆర్డరులు వచ్చాయి, కట్టవలసిందే అంటారు. కొన్నిచోట్ల కొందరి దగ్గర కొంత, కొందరి దగ్గర కొంత వసూలు చేయడం గన్నవరం తాలుకాలో జరుగుతూవస్తున్నది. అసలు పన్ను కట్టాలా, ఎంత కట్టాలి, చెరకుకు ఎంత పన్ను ప్రభుత్వంవారు విధించారు అనేది రైతుకు తెలియకుండా అయోమయ పరిస్థితిలో వున్నప్పుడు ఇప్పుడు విధించే యీ మురుగునివారణ పన్ను సక్రమంగా వసూలు చేసి సరిగా ఉపయోగిస్తారని తగు వసర్లు సమకూరుస్తారని ఎట్లా నమ్మాలి ? కనుక, దీనిని ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—అధ్యక్షా, కృష్ణా గోదావరి డెల్టా ఏరియా డ్రెయినేజి సెస్సు బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మొత్తం ఆంధ్రరాష్ట్రానికి అందులో ప్రధానంగా కృష్ణ, ఉభయ గోదావరి, గుంటూరు—యీ నాలుగు జిల్లాలకు ఇది చాల పర్వదినమని చెప్పడానికి ఏమీ సందేహం లేదు. ప్రతి సంవత్సరం కూడ ప్రభుత్వంవారు, తమ రిపోర్టులో చెప్పినట్లుగా దాదాపు 20 కోట్ల రూపాయలు యీ బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలవ, కొల్లేరు ప్రాంతాలలో పంటలు పాడవ్వడంవల్లగాని, ఇండ్లు పాడవ్వడంవల్లగాని, రోడ్లు పాడవ్వడంవల్లగాని పాలీనా—ఏ రూపంలోనైనా కాంపెన్సేషను యిస్తున్నట్లు ప్రభుత్వం అంచనాయే వుంది. 1964 లో ఏలూరు దగ్గర తమ్మిలేరు బాగా పొంగిపొర్లడం వల్ల వచ్చిన నష్టం విపరీతమైనది. బుడమేరువల్లగాని, ఎర్రకాలవవల్లగాని రైతులు విపరీతమైన నష్టానికి గురవుతున్నారు. 365 రోజులు కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకొని పండిస్తే సరిగ్గా పంట చేతికి వచ్చే టైములో వరదలు వస్తున్నాయి. ప్రభుత్వంవారు యిప్పటికైనా బృహత్ప్రణాళిక వేసి ఒక బోర్డును ఏర్పాటుచేసి డ్రెయినేజి సెస్సు ప్రజలనుంచి వసూలు చేసి ఖర్చు పెట్టడానికి చక్కటి ప్లాను వేశారు. అయితే, ప్రజల దగ్గర వసూలు చేయకుండా ప్రభుత్వమే ఎందుకు పెట్టకూడదు, ప్రభుత్వం ముందు ఖర్చు చేసి ప్రజల దగ్గర బెటర్ మెంటు లెవీ క్రింద తీసుకోవచ్చుకదా అని

ప్రభుత్వ పక్ష సభ్యులు, ప్రతిపక్షాలవారు కూడ విమర్శలు చేస్తున్నారు. అసలు ఇప్పుడు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు కనుకనే, ఆర్థిక వనరులు సరిగా లేవు కనుకనే ప్రజల దగ్గర వసూలు చేసి ఖర్చు చేసి, పని చేయడానికి చక్కటి ప్రణాళిక తయారు చేశారు. ప్రతిపక్షాలవారు కూడ యీ ప్రణాళిక అక్కరలేదు, ఇది తప్పు అని చెప్పడం లేదు. అందుకు వారికి ధన్యవాదాలు. రాకపోతే 15 రు.లు వేసిన దానిని ఏడున్నర రూపాయలు చేయమని, 25 రు.లు వేసినదానిని 10 రు.లు చేయమని చెప్పారు కాని ప్రణాళికలో లోపాలున్నాయని ఎవ్వరూ చెప్పలేదు అదృష్టం. పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎకరానికి 25 రు.లు వేశారు. 6 సం.లు అంటే మొత్తం 150 రు.లు అవుతుంది. ఇంత డబ్బు యివ్వకోవాలంటే కష్టం కనుకనే మేము అమెండుమెంటు కూడ యిచ్చాము. అంత పెద్ద మొత్తము మేము భరించలేము 15 రు.లు చొప్పున విధించవలసిందని సవరణ యిచ్చాము. ప్రభుత్వంవారు అట్లా చేస్తే రైతులు చాల సంతోషిస్తారు. ప్రతిపక్షాలవారు ముందు ఖర్చు చేయండి అంటున్నారు ప్రభుత్వాన్ని. డబ్బు లేదయ్యా బాబూ అంటుంటే ముందు ఖర్చు చేయండి అంటే అర్థం ఏమిటి? అసలు జుట్టు అనేది ఉంటే ఏ కొప్పు పెట్టాలి, జడ వేయాలా, ఏ పూవులు పెట్టాలి మల్లెపూవులా, జాజిపూవులా ఇవన్నీ ఆలోచించవచ్చును. డబ్బు ప్రభుత్వం వద్ద లేదు అని చెబుతూంటే ముందు ప్రభుత్వం ఖర్చు చేయాలని చెప్పడంలో అర్థం లేదు. Dissent ఇచ్చిన దానిలో ప్రతిపక్ష నాయకులు రేటును తగ్గించాలని అన్నారే తప్ప మొత్తం స్కీమును వారు కాదనలేదు. వారు కూడా బలపరచినారు. బోర్డు నిర్మాణం, కమిటీ చైర్మెన్‌ల విషయంలో సెలక్టు కమిటీలో తాము చెప్పింది వినలేదు అని ప్రతిపక్షంవారు అపవాదులు పెట్టేసారు. అది అన్యాయం. వారు చెప్పడానికి చాలా అవకాశం ఇచ్చారు. సహనంతో విన్నారు. నాలుగైదు రోజులు చర్చలు జరిగాయి. బోర్డు నిర్మాణం విషయంలో వారు చెప్పిన దానికి ముఖ్యమంత్రిగారు అనుకూలత చూపించారు. వారి కోరికలను చెల్లించుకోవాలనే తప్ప ప్రభుత్వంతో సహకరించాలనే ఉద్దేశం వారికి లేదు. Dissent ఇచ్చిన కడప జిల్లాకు చెందిన రత్నసభాపతిగారు, కర్నూలు జిల్లాకు చెందిన సుబ్బయ్యగారు, వారు కొల్లేరు గురించి చెప్పాలంటే— వెనకటికి ఒక ఆఫీసరుగారు కొల్లేరు అనేది ఒక పశువు పేరు అన్నాడట.

శ్రీ బి. రత్నసభాపతి :—అది imputation, కడప జిల్లా వారికి కొల్లేరు అంటే తెలియకుండా పోలేదు.

శ్రీ డి. వెంకటేశం :—జుట్టేలేదని గౌరవసభ్యులు అంటున్నారు. అందుకే ప్రతిపక్ష సభ్యులు విగ్ పెట్టుకోవలసిందనే రీతిగా లోన్సు తెచ్చి చేయవలసిందని చెప్పారు. రైతుపై భారం ఎందుకు?

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :—సలహాలు ఉచితమని మా ఊరిలో బోర్డు పెట్టారు. సలహాలు చెప్పడం తేలిక, సర్వాంగ సుందరమైన బ్రహ్మాండమైన బిల్డింగ్ కట్టాలంటే ఎన్నో కష్టాలను ఎదుర్కోవాలి. మేము ఈ సెస్సు బిల్లును సమర్థిస్తున్నామంటే మేము ఏమీ పొంగిపొరలడం లేదు. మేము కూడా ప్రజలకు చెప్పుకోవాలి. నిర్మాణ కార్యక్రమాలను చేసేవాడు కష్టాలను ప్రజల విమర్శలను ఎదుర్కోవాలి.

మేమూ ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి. దానిని భరించడంవల్ల ఆరు సంవత్సరాలలో బ్రహ్మాండమైన ప్రాజెక్టులు నిర్మాణం అవుతాయి. ప్రజలకు నచ్చచెప్పాలి కాని ఊరికే గావుకేకలు పెడితే పనులు జరుగవు. ఈ బిల్లును బలపరుస్తూ దీనికి చాలా తక్కువ time ఇచ్చారని అసంతృప్తి వెల్లడిస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ బిల్లులో ఉన్న స్కీము బాగానే ఉంది. The suggestions are very nice. వచ్చిన ఇబ్బంది ప్రజల రక్తాన్ని పీల్చే పద్ధతిలో ఉన్నదనే. ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్టులు ప్రారంభిస్తోంది—నాగార్జునసాగర్, పోచంపాడు ఈ విధంగా. తిరుపతిలో మంగలివాడు గిరాకీ అటు ఇటు పోకుండా అందరికి కొంచెం కొంచెం క్షవరం చేసి ఉంచుతాడు. ఈ పనులు ఆ విధంగా జరుగుతున్నాయి. పిచ్చివాళ్ళ కళ్ళు తుడిచినట్లు నడుస్తోంది. 35 కోట్లవరకు అంచనా వేసారు. చేయదలచుకుంటే లోన్సు తీసుకుని పని ప్రారంభించండి. తరువాత ప్రజలకు appeal చేస్తే ఎవరంతవారే ముందుకు వస్తారు. ప్రతి దానికీ ప్రజల రక్తం పీల్చాలంటే చాలా కష్టం. బ్రిటిషు ప్రభుత్వం మన ప్రజల రక్తాన్ని పీల్చేదని చెప్పే వారము. ఇప్పుడు మనం చేస్తున్నది ఏమిటి? పేరు మార్పు తప్ప ప్రజలపై ఇప్పటికి లెక్కలేనన్ని taxes వేస్తున్నారు. ఏ స్కీము తీసుకోవాలన్నా వేరే డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆదాయం రావాలంటే ప్రొహిబిషన్ రద్దు చేయండి అని మేము చెప్పాము. దానివల్ల కావలసిన డబ్బు వస్తుంది. ఇటువంటి బిల్లుల అవసరం ఉండదు. మేము ఇచ్చిన మంచి మంచి suggestions ను ప్రభుత్వం తీసుకోడం లేదు. పోచంపాడు ప్రారంభించి అట్లాగే ఉంచారు. డబ్బు లేదంటారు. తెలంగాణా డబ్బు 33 కోట్ల రూపాయలు తెలంగాణాలో ఖర్చు చేయకుండా ఎక్కడో ఖర్చు చేస్తున్నారు. తెలంగాణా డబ్బు తెలంగాణాలో ఎందుకు ఖర్చు చేయరు? ఇక్కడ డబ్బు ఎక్కడనో ఖర్చు చేస్తున్నారు. ఇక్కడ పనులు ఆగిపోతున్నాయి. తెలంగాణా డబ్బు ఉంది కాబట్టి తెలంగాణాలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని చెబుతున్నాను. నిజాంసాగర్ ప్రాజెక్టుకు silt పట్టిన సంగతి మంత్రిగారికి తెలుసు. Silt ను తీయడం కూడా ప్రభుత్వానికి చేత కాలేదు. అక్కడ ఎంతో సాగు అవుతుంది. పంటలు పాడైపోతున్నా ప్రభుత్వం పట్టించుకోడం లేదు. ఇటువంటి పనులకు డబ్బు ఖర్చు చేయాలి. బిల్లులోని ఉద్దేశాలు బాగానే ఉన్నాయి. లోను తీసుకుని పని ప్రారంభించడం మంచిదని నా అభిప్రాయం.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అధ్యక్షా, ప్రతిపక్షంవారి ధోరణిచూస్తే పాతశాస్త్రం జ్ఞాపకం వస్తోంది. ఎగదీస్తే బ్రహ్మహత్య; దిగదీస్తే గోహత్య అన్నట్లు ఉన్నది. ఏమీ చేయకపోతే పని చేయడంలేదు అంటారు. ఏదైనా చేయబోతే వద్దు అంటారు. మెజార్టీలో ఉన్న పార్టీ ఏమీ చేయకపోతే మైనార్టీగా అవుతారని వారి ఉద్దేశ్యంగా కనబడుతుంది. ఎంతసేపు చెప్పినా ప్రొహిబిషన్ అంటారు. ఆ విషయంలోనికి వెళ్ళి నాకు ఇచ్చిన అయిదు నిముషాలు వినియోగించదలచలేదు. ఈ బిల్లు తెచ్చినందుకు యువకులైన పి. డబ్ల్యు. మంత్రి సిద్దారెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ సమస్య చాలా chronic జబ్బు; దీర్ఘకాలంగా ఉంటున్నది. యువకుడైన వైద్యుని చేతిలో ఈ జబ్బు నయం అవుతున్నందుకు అభినందిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— యువకుడగు డాక్టరు అంటున్నారు. ముసలి డాక్టర్ల వద్దకు వెళ్ళవద్దు అంటారా ?

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— కొన్ని జబ్బులకు ముసలి డాక్టర్ల వద్దకు వెళ్ళాలి. Discretion ఉంటేనే successful డాక్టరు అవుతాడు. ఇది చాలా అవసరమైన చట్టం. నిన్ననో మొన్ననో రిజర్వ్ బ్యాంక్ గవర్నరు ఝా గారు ఇక్కడకు వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ strategic position లో ఉన్నది అని అభినందించారు. అధికంగా సహాయం చేస్తామని చెప్పారు. భారత దేశం మొత్తంలో food problem ను పరిష్కరించే అర్హత, అవకాశం ఆంధ్ర ప్రదేశ్ కే ఉందని కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలని చెప్పారు. ఆ సహాయం వస్తే మంచిదే. రాకపోతే చేతులు ముడుచుకుని కూర్చోడం కాదుగదా, కూర్చుంటే పంటలు పోయాయని మరల గోల చేస్తారే, అది ఒక habit అయిపోతుంది. తమవంటి పెద్దలు చెబుతారు. There are two things in the world which cannot be overcome. One is habit, and the other is, prejudice. ఈ రెండు ప్రతి పక్షంవారు specialise చేస్తున్నట్లు కనబడుతుంది. World లో scarce commodity atom bomb కాదు; rice, అటువంటి rice ను అధికంగా produce చేసే గౌరవం ఆంధ్ర ప్రదేశ్ కు ఉంది. ఆ విధంగా మన economy వృద్ధి పొందుతుంది. ఇంగ్లండుది అంతా iron economy, ఫిన్లండుది forest economy. వాటితోనే అవి self-sufficient అయినాయి. Rice విషయంలో మనం self-sufficient గా ఉంటున్నాము, ఈ drainage cess scheme కు అభ్యంతరం చెబుతున్నారంటే ఏమి చెప్పాలో అర్థం కావడంలేదు. ఇందులో ఒకటి రెండు సూచనలు చేస్తున్నాను. ఒకటి క్లాజు 4 లో levied on the owner of the land. అన్నారు. మొన్ననే యీ శాసన సభవారు సెక్షను 43 ఆఫ్ ది తెలంగాణా టెనెన్సీ ఆక్టును ఆంధ్రకు వర్తింపచేయడానికి ఒక బిల్లు పెట్టారు. దానిలో ప్రొటెక్టెడ్ టెనెన్సీ ఆక్టు ఆంధ్రకు ఎక్స్టెండ్ అవుతుంది. Land owners includes protected tenant, అనేది డెఫినిషన్సులోగాని మరొక భాగంలోగాని చేర్చడానికి వీలుంటుందేమో ఆలోచించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవది మన ప్రభుత్వం 10 రూపాయలు మెట్ట భూముల శిస్తువరకు భూమి శిస్తు రద్దు చేశారు. అలాంటప్పుడు డ్రెయినేజి సెస్సు పేరుతో సెంటు, కుంట ఉన్న ఒక్క రైతుకు, ఎక్కువ పొలం ఉండి, బలిసిన రైతుకి ఒకే రేటు వేయడం న్యాయసమ్మతంగా నాకు అపీలు కాలేదు. అయితే స్లాబు సిస్టం యింట్రడ్యూస్ చేసి సెంటు మొదలు 5 ఎకరాలవరకు ఒక స్లాబు 5 మొదలు 25 వరకు పెడతారో 10 వరకు పెడతారో అది ఒక స్లాబు పెట్టి. 5 యెకరాలవారకు తగ్గించి లోయస్టు స్లాబుకు తగ్గించినందువల్ల ఏర్పడిన కొరతను హయ్యెస్టు స్లాబుకు ట్రాన్స్ఫరు చేసేవారు ఉద్దేశించిన 27 కోట్లు రావడానికి వీలుంటుంది, సోషల్ అండ్ యెకనామిక్ జస్టిస్ చేసినవారు అవుతారు. ఆ సాంప్రదాయము లాండు రివిన్యూతో ప్రారంభించాము. కనుక దానికి అనుగుణంగా స్లాబు సిస్టం యింట్రాడ్యూస్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బుడమేరు తమ్మిలేరులకు మోడరేటింగు రిజర్వాయరు కడతామన్నారు. ఫ్లడ్డు వచ్చినప్పుడు నిలవ ఉంటుంది తిరువాత ఏమిచేయాలంటే ఆ ప్రాంతంలోని డ్రై లాండును యిరిగేటు

చేయడానికి రూపొందించాలి. ఆ విధముగా చేస్తారో లేక రిజర్వాయరు వాటరును నాన్ ఫ్లడ్సు సీజనులో మామూలు డ్రెయిన్సులోకి వదిలేస్తామంటున్నారు. ఇవి చాలా డబ్బుతో కూడుకున్న పని. ఈ విషయాలు ఆలోచించి మూడరేటింగు రిజర్వాయరు ద్వారా మెరక ప్రాంతానికి ఇరిగేషను ఫెసిలిటీసు ప్రొవైడు చేయడానికి అవకాశం ఉందేమో అది కూడా పరిశీలించాలని మనవిచేస్తున్నాను. మూడవ విషయం ఆపో సమస్య డోర్సు పెడుతున్నారు. కాగానే ఉంచి. టెక్నికలు శాంక్షను అడ్మినిస్ట్రేటివు శాంక్షను యిచ్చేటటువంటి అధికారం కూడా ప్రొవైడ్ చేయబోతున్నారా లేక యిక్కడి నుంచి టెక్నికలు పర్సానలు ఎస్టిమేట్సు తయారు చేసి చీఫ్ ఇంజనీర్ ఆఫ్ ది గవర్నమెంటుకి టెక్నికలు శాంక్షను కోసం సబ్మిటు చేయాలా ? అడ్మినిస్ట్రేటివు శాంక్షను పబ్లికు వర్క్సు వారు యిస్తారా, లేక అటోనమసు బోర్డు యిస్తుందా ? అలా కాకుండా మళ్లా టెక్నికలు శాంక్షనుకు పోవాలంటే చాలా ఆలస్యం అవుతుంది. ఇప్పుడు మన ప్రతిపక్ష సభ్యులు సోదరులు వెళ్ళి మీ దగ్గర ఎకరానికి 25 రూపాయలు వసూలు చేశారు డ్రెయినులో నిలవ అట్లానే ఉండనే ప్రమాదం ఉంది. కనుక అది కూడా పరిశీలించి దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఇది అభ్యుదయకరమైన స్టెప్పు. బెజవాడ సభలో గోపాలకృష్ణయ్యగారు వచ్చారు. ఆ ప్రాంతాలనుండి వచ్చిన రైతులతో నిండిపోయింది. ప్లానింగు పీరియడులో టేకాఫ్ స్టేజి అంటున్నాము. డెల్టావారు టేక్ ఆఫ్ స్టేజి వచ్చినట్లు ఒప్పుకున్నారు. వారిలో సెల్ఫ్ హెల్ప్ సెల్ఫ్ రిలయెన్సు కలుగజేసి అభ్యుదయ మార్గం, విప్లవాత్మకమైనది కూడా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రతిపక్ష సభ్యులు తమ వ్యతిరేకతను విరమించుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ సెషనులో అన్ని బిల్లులు నెం కాన్ గా పాసు అవుతున్నవనుకుంటాను. అందుచేత అడ్డుపడకుండా సహకరించాలి. విడుగురు వెయ్యానికి ఒకటే మంత్రం అనేది వదులుకుంటే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— అధ్యక్షా. పెద్దలు చంద్రరావుగారు అన్నింటికి ప్రతిపక్షం వ్యతిరేకిస్తున్నదని చెబుతున్నారు. మంచి చెడ్డలు గమనించడం లేదని చెప్పారు వారు కూడా కొన్ని సూచనలు చెప్పారు. ప్రతిపక్షంవారు యెక్కువ చెప్పవచ్చును. కాని సవరణలు చెప్పడం తప్పు అని చెప్పడం మంచిది కాదు. కొన్ని కొన్ని అభిప్రాయాలను పరిస్థితులనుబట్టి చెప్పడం, బిల్లుకు సవరణలు యివ్వడం తప్పు కాదు. పన్నులభారం రైతులమీద పడకూడదని ప్రతిపక్షం అంటున్నది. కాని రైతులే భరించాలని నెలకు కమిటీ రిపోర్టులో క్లియరుగా చెప్పారు. ఈ నాడు మనం కృష్ణా గోదావరి రైతుల మీద పన్ను వేస్తున్నాము. నీరు యిచ్చినందుకు పన్ను వేస్తున్నాము పొలానికి పన్ను వేస్తున్నాము. పండించినందుకు పన్ను వేస్తున్నాము. కాబట్టి పండించుకొనడానికి ఫెసిలిటీసు కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఇంటిని అద్దెకు ఇచ్చినప్పుడు ఉండడానికి వీలుగా ఫెసిలిటీస్ కలిగించడం యెంత అవసరమో రైతులు పండించడానికి ఫెసిలిటీసు కలిగించడం కూడా అంతే అవసరం. పన్నులు వసూలు చేసేటప్పుడు చేనులోకి నీరు వచ్చేటట్లు పంట పండేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. నీరు పొలాలకు వెళ్ళడానికి మురుగు అడ్డం వస్తే దానిని తీసే బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉన్నది. దానికి వేరే సెస్సు రైతుల మీద యెందుకు వేయాలని అడుగుతున్నాను. దానికి వేరే

సెస్సు వేయడం చాలా అన్యాయం, అక్రమం, ఘోరం అని చెబుతున్నాను. పొలం మీద వేసిన పన్నును పొలం మీదనే ఖర్చు పెట్టే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. గోదావరి డెల్టాలో గాని కృష్ణ డెల్టాలోగాని వసూలు చేసిన పన్నును అక్కడనే ఖర్చు పెడుతున్నారా అని అడుగుతున్నాను. గోదావరి బ్యారేజి కడితే పన్ను యివ్వండి అంటున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు డబ్బు కావాలంటే లోను యివ్వమంటున్నారు. ప్రతిదానికీ రైతులు యిస్తేనే చేస్తాము అని చెప్పడం న్యాయమా అని అడుగుతున్నాను. బెనిఫిటు చూపించిన తరువాత బెటర్మెంటు టాక్సు వేయడంలో కొంత న్యాయం ఉంది ప్రాజెక్టు కట్టి నీరులేని ప్రాంతానికి నీరు యిచ్చి అనుభవించిన తరువాత వసూలు చేయడం ధర్మం. ఏమీ చేయకుండా పన్ను వసూలు చేయడం, పొలం మీద యేమీ ఖర్చు పెట్టకుండా డ్రెయినేజికి మాత్రం యివ్వండి అని చెప్పడం చాలా అన్యాయం. ప్రతిదానికి యివ్వండి అనే పాలసీ అన్యాయం. ప్రభుత్వ బాధ్యత యేమిటి ? వసూలు చేసినది యేమవుతుంది. రైతులమీద వసూలు చేసిన డబ్బు రైతులకే ఖర్చు అవుతున్నదనే నమ్మకం కలిగినప్పుడే రైతులు యివ్వ గలుగుతారు గాని యేమీ లేకుండా యివ్వండి అనే తత్వం చాలా డేంజరస్ అని మనవి చేస్తున్నాను. ఈ బిల్లులో చెప్పినదానిలో కూడా డెల్టాకి మూక ఉమ్మడిగా వేశారు. అదికూడా దూరదృష్టి లేకుండా వేశారు. ఏ పొలానికి యెంత బెనిఫిటు అవుతుందనే భావం లేకుండా మొత్తం రైతాంగానికి అన్ని పొలాలకు ఒకేరకమైన పన్ను వేయడం చాలా అన్యాయం. కొల్లేరు ఉంది. తమ్మిలేరు ఉంది, ఎర్రకాలువ క్రిందగాని బుడమేరు క్రిందగాని యివన్నీ కృష్ణా గోదావరి క్రింద లేనివి చాలా ఉన్నాయి. డెల్టా యేరియాల క్రింద ఉద్దేశించినటువంటి డబ్బు దానికి ఖర్చు పెడుతున్నారు అనే భావం డెల్టా యేరియాలో ఉందని మనవి చేస్తున్నాను. కృష్ణా. గోదావరి డెల్టా రైతాంగము దగ్గర డబ్బు వసూలుచేసి మురుగు కాల్వలన్నింటి మీద ఖర్చు పెడతారని. దీనివల్ల గోదావరి కృష్ణా డెల్టా ప్రాంతాల రైతాంగానికి అంత ఉపయోగమువుండదనే భావముతో వున్నారు. ఏ drainage schemes పైన ఖర్చుపెట్టదలచుకొన్నారో చెప్పి, దానివల్ల benefit జరిగే రైతాంగమునుంచి ఈ cess ని వసూలు చేయడము ధర్మము కాని అందరినుంచి వసూలు చేయడము ధర్మము కాదని మనవిచేస్తున్నాను. బోర్డును పెడతాము అంటున్నారు. ఎన్నికలలో ఓడిపోయిన వారికి పునరావాసము కల్పించడానికి వీలుగా ఈ బోర్డులున్నవనే అభిప్రాయము ప్రజలలో వున్నది. ఇవి ప్రజల సంక్షేమం కోసము పనిచేసే బోర్డులుకావు. బోర్డులను వేసి ప్రభుత్వ డబ్బు ఖర్చుపెడితె బాధలేదు కాని ప్రజలనుంచి ఈ సెస్సులు వసూలు చేస్తున్నారు. ఈ బోర్డు పవర్సు clean గా చెప్పవలసి వుంటుంది. ఎంత డబ్బు ఖర్చు పెట్టినది, ఎంత progress జరిగినది ప్రతి సంవత్సరము అసెంబ్లీ ముందు ప్రకటన చేయాలని మనవిచేస్తున్నాను. 10 వ క్లాజులో ఈ funds రైతుల దగ్గరనుంచె కాక any other means అని అన్నారు. Any other means అనేది తీసివేసి ఇంకా డబ్బు పడితే ప్రభుత్వమే భరిస్తుందనే సవరణ తీసుకొని రావడము మంచిది. వసూలుచేసిన డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వము ఖర్చు పెడుతుందనే భావము కలుగచేస్తుందని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. ప్రసాదరావు :— అధ్యక్షా, రైతుల అభివృద్ధిని గుర్తుంచుకొని, రైతుల ఉద్దేశానుసారముగా ఇర్రిగేషన్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. ఈ బిల్లుకు ఏ విధమైన వ్యతిరేకత తెలుపకుండా ఏకగ్రీవముగా ఆమోదించివుంటే చాల సమంజసముగా వుండేదని మనవిచేస్తున్నాను. ప్రతి పక్ష సభ్యులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడము లేదు. Drainage cess విధిస్తున్నారన్న కారణముగా వ్యతిరేకిస్తున్నామనే ఒక బలమైన వాదన వారివద్దనుంచి వినిపిస్తున్నది, వరద నివారణ, మురుగు నివారణ పథకాలను ఏ ఇతర పన్నులు లేకుండానే ఏర్పాటు చేయాలనే దృష్టితో మిత్రా కమిటీ సూచనల ప్రకారము స్కీములను తయారు చేయడము జరిగినది. కాని మన ప్రభుత్వానికివున్న ఆర్థిక వనరుల దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వమునుంచి సహాయము రాకపోవడము దృష్ట్యా ఈ పథకాలు పథకాలుగానే వుండిపోయినవి కాని ఇప్పటి వరకు అమలు పరిచే అవకాశము లేక పోయినది. ప్రతి సంవత్సరము 20 కోట్ల రూపాయల వరకు రైతాంగానికి నష్టము సంభవిస్తున్నది. ప్రభుత్వము దగ్గర డబ్బు లేనప్పుడు ప్రజలనుంచి ఈ సెస్సు వసూలుచేసి ఈ పథకాలను అమలుపరిచే పద్ధతిని ప్రభుత్వం ఆలోచిస్తున్నప్పుడు ప్రతిపక్షసభ్యులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థముకావడములేదు. అభివృద్ధిని సాధించే ఏ స్కీమును అయినా వ్యతిరేకిస్తూ వుండడమే ప్రతిపక్షసభ్యుల ఆదర్శముగా కన్పిస్తున్నది. ప్రభుత్వము పన్ను విధించకుండా చేయగలిగిన స్థితిలో వుండి చేస్తే అందరూ సంతోషిస్తారు. కాని ప్రభుత్వానికి ఆ పరిస్థితిలేదు. ప్రభుత్వం యొక్క ఆర్థికపరిస్థితి బాగుపడేవరకు ఊరుకొని ఈ స్కీమ్సును అమలుపరిచే దానికంటే అమలుపరిచేవరకు ప్రతిసంవత్సరము 20 కోట్ల రూపాయల నష్టము భరించే కంటె 30 కోట్లు సెస్సు రూపకముగా యిచ్చి ఈ పథకాలను అమలుచేయించుకొనడం మంచిది. ప్రభుత్వము అభివృద్ధిని సాధిస్తే విమర్శించడానికి అవకాశములేకుండా పోతుందేమో అని ఈ బిల్లును ప్రతిపక్షసభ్యులు వ్యతిరేకిస్తున్నారు అనుకొంటాను. విజయవాడలో కాన్ఫరెన్సు పెట్టారు. రైతుల అభిప్రాయము తెలుసుకొన్నారు. ఎంతఖర్చుఅయినాసరే ఈ పథకాలను అమలుజరుపుకోవాలనే ఉద్దేశ్యముతో వున్నారు. సంవత్సరానికి 25 రూపాయలచొప్పున 6 సంవత్సరాలకు 150 రూపాయలు అవుతుంది. అది కట్టుకోకుండా ఈ పథకాలను ఆపుదల చేసుకోవాలనే ధోరణిలో రైతులు లేరని మనవిచేస్తున్నాను. ఈ సెస్సు వసూలు అయినదాన్నిబట్టి ఈ పథకాలను అమలుజరుపుతామని కాకుండా ఈ బిల్లు చట్టము అయినవెంటనే ఏదోరకమ్ముగా 30 కోట్లు సేకరించి, 1, 2 సంవత్సరాల కాలములోనే వరదనివారణ, మురుగు నీటిపారుదల సౌకర్యాలను కలుగచేస్తే రైతాంగము హర్షిస్తుంది. ప్రభుత్వము విధించే ఈ సెస్సును 6 సంవత్సరాలు చెల్లించడానికి బాధపడరు. అందువల్ల 1, 2 సంవత్సరాల కాలములో పూర్తిచేయాలని కోరుచున్నాను. మిత్రాకమిటీ minor drains ని వదలిపెట్టి major drains వరకే పథకాలను తయారుచేశారు? ఆ మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తే కొన్ని minor drains repairs చేయకుండా వుండిపోతాయి వాటిని బాగుచేసుకోడానికి కొంత శ్రమ, కొంత ఖర్చు అవుతుంది దానివల్ల ప్రజలలో అసంతృప్తి కలుగుతుంది. అందువల్ల ప్రభుత్వ లెక్కలలో నమోదు అయిన drains అన్నింటికి estimates తయారుచేయించి take up చేస్తే ఇప్పుడు

అనుకొన్నదానికి 3, 4 కోట్ల రూపాయలకంటె ఎక్కువ ఖర్చు కాకపోవచ్చు. ప్రభుత్వం అన్ని డ్రెయిన్స్‌కు కాంప్రహెన్సివ్‌గా పథకాలు వేయించి వాటినన్నింటిని అమలు జరిపితే రైతాంగం సంతోషిస్తుంది. చిన్న చిన్న డ్రెయిన్స్ రిపేరు చేయ లేదనే అసంతృప్తి వారిలో రాకుండా పోతుంది. అప్పుడు ఈ సెస్ కట్టటానికి కూడా వారు సిద్ధంగా వుంటారని మనవిచేస్తున్నాను. ఒక బోర్డు అయితే కొన్ని ప్రాంతాలను మనసహాయించాలని అపోహపడటానికి అవకాశం వుంటుంది కనుక ఏ ప్రాంతానికి ఆ ప్రాంతము ఒక జిల్లాఏర్పాటు చేసి వాటి ద్వారా కార్యక్రమం సాగిస్తే అన్ని ప్రాంతాల్లో ఒకేసారి అభివృద్ధి సాధించటానికి అవకాశం వుంటుంది. గోదావరి ఈస్టరిన్ డెల్టాలోగా కృష్ణా వెస్టరిన్ డెల్టాలో కూడా 10 రూపాయలు మాత్రమే సంవత్సరానికి సెస్ విధించవలసిందిగా కోరుతూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ వై. వెంకటరావు: అధ్యక్షా, ప్రభుత్వం ఈ సెస్ ద్వారా 26 కోట్ల రూపాయలు రైతుల నుండి వసూలు చేయటానికి తలపెట్టారు. వారిచ్చిన నోటులో ఎస్టిమేషన్ ప్రకారం 29 కోట్లు అవుతుందని వుంది. అది కూడా చాలక 35 కోట్లు అవుతుందని నా అభిప్రాయం. మిత్రా కమిటి రిపోర్టు సమగ్రంగా లేదని అందరూ ఒప్పుకొన్న విషయం. వారు చాలా ముఖ్యమైనవి వదిలి పెట్టారు. వాటికి కూడ ఎస్టిమేట్స్ తయారు చేయిస్తే అవి 55 కోట్ల వరకు అవుతుందని అంచనా. ఇప్పటికి రైతు ఎన్నోపన్నుల భారంలో కృంగిపోతున్నారు. గ్రామాల్లో నూటికి 60 మంది అప్పుల పాలైనారు. అటువంటి వారిపై మరల ఈ అధిక భారం వేయటం శోచనీయం. మనలకు కేంద్రం మాటిమాటికి బియ్యం సప్లయి చేయమని కోరుతున్నప్పుడు మనం వారికి సహాయం చేయాలని ఎందుకు కోరకూడదు? అడిగాము కాని ఇవ్వమన్నారని చెప్పారు. అది సరైన సమాధానం కాదు. వారిని ఇంప్రెస్ చేయాలి. అవసరం అయితే ప్రెషర్ చేసి అయినా సహాయం పొందాలి. ప్రొహిబిషన్ స్క్రాప్ చేసు కోవచ్చు. రైతు మీద భారం పడకుండా చూడటం మన ప్రధమ కర్తవ్యంగా భావించాలని మనవిచేస్తున్నాను. ముంపు వల్ల ప్రతి సంవత్సరం 8 కోట్ల రూపాయలు నష్టం అవుతున్నదని మిత్రా కమిటి వారు అంచనా వేశారు. ఇక్కడొక విషయం చెప్పవలసి వుంది. దాదాపు కాల్వలు మే 10 వ తేదీన close చేస్తారు మరల జూన్ 1 వ తేదీ open చేస్తారు. మధ్య 20 రోజుల గ్యాప్ మాత్రమే వుంటుంది. ఈ 20 రోజులు కాల్వలు బాగు చేయటం సాధ్యపడదు. డ్రెడ్జెస్ వుంటే నీటిలో కూడా పని చేయవచ్చు. మేము కరెస్పాండ్ చేస్తున్నాము వస్తున్నాయి అని చెప్పటంగాక దీనికి ప్రత్యేకంగా ఒకరిని డెప్యూట్ చేసి తొందరగా ఆ డ్రెడ్జెస్‌ను తెప్పించే బాధ్యత ప్రభుత్వం వహించాలి. ఈ work take up చేసేటప్పుడు సముద్రం వైపు నుండి కనుక - అంటే దిగువ నుండి take up చేస్తే ఉపయోగకరంగా వుంటుందని మనవిచేస్తున్నాను. Work ఒక డివిజన్‌లో ప్రారంభించటంకన్నా ఎక్కువ డ్రెడ్జెస్ తెప్పించి ఒక్కసారే అన్ని డివిజన్స్‌లోనూ work takeup చేస్తే work తొందరగా కావటమే గాక అందరినీ తృప్తిపరచినట్లుగా వుంటుంది. ఏనాడో 100 సంవత్సరాల క్రితం కాటన్ దొర time లో కట్టబడిన కాల్వలు ఓవర్ బర్డెన్ అయివున్నాయి. కొన్ని డ్రెయిన్స్ మీద నారో బ్రిడ్జెస్

కట్టబడి వున్నాయి. నీరు హెడప్ అయి చాలా ఇబ్బందిగా వుంటున్నది. 1,2 పాయింట్స్ కంటే ఎక్కువ హెడప్ అయితే దెబ్బతింటుంది. కనుక వాటిని వైడెన్ చేయాలి. అప్పుడు హెడప్‌గాక ఫ్రీడిస్చార్జికి అవకాశం వుంటుంది. ఈ పని అంతా రిట్రెంచ్ ఇంజనీర్సుకు అప్పగిస్తే బాగుంటుంది. కంట్రాక్టర్లకు అప్పగిస్తే రూపాయలో 15 నయాపైసల కంటే ఎక్కువ work చేయరు. కనుక ఈ పని రిట్రెంచ్ ఇంజనీర్స్‌కు అప్పగిస్తే ఇటు పని సమర్థవంతంగా అవుతుంది, అటువారికి ఉద్యోగం కల్పించినట్లు అవుతుంది. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదంటున్నారు. రైతాంగం loans ఇవ్వటానికి సిద్ధంగా వున్నారు. Easy rate of interest ఇచ్చి వారికి repay చేస్తామని చెపితే బాగుంటుంది కాని ఈ రకంగా పన్నుల భారం వేయటం సబబుగా వుండదు. కనీసం చిన్న చిన్న రైతుల exempt చేయాలి. భూస్వాములందరిపై uniform గా వేయకుండా టరం బేసిస్‌పై వెస్తే ఇబ్బంది వుండదు. ఇదివరకు ఖర్చులు మేమే భరిస్తాం అని ముఖ్య మంత్రిగారు చెప్పి ఇప్పుడు ఆ cost మీరే భరించాలని అంటున్నారు. అది మరీ భారం అవుతుంది. కనుక ఆ ఖర్చులు ప్రభుత్వమే భరించి రైతుల నుంచి loans రూపంలో తీసికొంటే ఎవరికీ ఆక్షేపణ వుండదని తెలియచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) :—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లు తెచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. గుంటూరుజిల్లాలో రేపల్లె తాలూకా చివరి తాలూకా, గుంటూరు తాలూకా, తెనాలి తాలుకాల నుండి వచ్చే మురుగువల్ల మా తాలూకాలో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ బిల్లువల్ల మా తాలుకా ప్రజలు చాలా సంతోషపడుతున్నారు. ఈ బిల్లును అపోజిషన్ మిత్రులు వద్దంటున్నారు. అవసరంవుంటే లేదనటం అలవాటు. మిత్రులు గవర్నమెంటు రైతులను పీడిస్తున్నదని చెప్పారు. గవర్నమెంటు రైతులను పీడించటం లేదు. మురుగే రైతులను పీడిస్తున్నది. అక్కడి రైతులు దివాళాఎత్తి విత్తనాలు కూడా అమ్ముకొన్నారు. మొన్నమధ్య డిప్యూటీకలెక్టరుగారు, వెంగళరెడ్డిగారు వచ్చి మా ప్రాంతాన్ని చూచి ఆశ్చర్యపోయారు. ఈ బిల్లు తీసుకురావటం చాలా అవసరం గనుక దానిని తెచ్చిన సిద్ధారెడ్డిగారిని, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ సెలవు తీసికొంటున్నాను.

( Mr. Speaker in the Chair )

శ్రీ పి. శేషావతారం (పాలకొల్లు) :— అధ్యక్షా, కృష్ణా గోదావరి Drainage Bill సక్రమమైనదే. అది కాదనడానికి ఎవరికి వీలులేదు. అయితే ఈ మురుగు పారుదల విషయంలో సరైన పథకము చేపట్టారు. అయితే దీనిలో మాత్రం సక్రమంగా, అవసరమైన cess ను లాభదాయకమైన పద్ధతిలో విధించడంలేదని మా భావన. మొత్తం 1954, 62, 64 సంవత్సరాలలో ఎక్కువగా, ఉధృతంగా వరదలు వచ్చినమాట యదార్థమే. అప్పుడుకూడా మిత్రాకమిటీ ఏదీ 28 కోట్లకు పథకంవేసి, అది చేపట్టడానికి ప్రయత్నించారు. ఆయినా ఆ ప్రయత్నం మాత్రం కొనసాగలేదు. అందుకు కారణమేమిటంటే మన రాష్ట్రప్రభుత్వం దగ్గర డబ్బు లేకో, లేకపోతే కేంద్రప్రభుత్వంద్వారా చేపట్టలేకపోవడమో జరిగింది. అయితే యిప్పుడు మాత్రం ఈ పథకాన్ని చేపట్టడం సరైన విధానమే. కాని ఇప్పుడు మన రైతులు మాత్రం మామూలుగా సరైనటువంటి పరిస్థితులలో లేరు. రైతులు ఏదో

మేరు పర్వతంలాగా వున్నారని గవర్నమెంటు ఆలోచన. కాని రైతులు మాత్రం అలాగ మేరు పర్వతం లాగలేరు. వారికి మామూలుగా సాలుకు వ్యవసాయ పెట్టుబడులకు, వ్యవసాయ కార్యక్రమాలకు, వాట్లకుకూడా రమారమి ఎకరానికి మూడువందల రూపాయలు ఖర్చు అవుతాయి. దాంట్లో వారికి ఏమీకూడా మిగలడం లేదనేటటువంటి విషయం ప్రభుత్వానికి కూడా తెలుసు. అటువంటి పరిస్థితులలో ఈ రైతాంగం మీద యింతటి భారాన్ని మోపడం మాత్రం మంచిదికాదని, సరైనదికాదని, నేను మనవిచేస్తున్నాను. అయితే యీ గోదావరి బారేజీ గురించి ఎమో 50 రూపాయలు విధించారు. అట్లాగే ఈ గోదావరి తూర్పు డెల్టా, డివిజనులో 10 రూపాయలు అని, మధ్య డెల్టా డివిజనులో 10 రూపాయలు అని, గోదావరి పశ్చిమడెల్టా, కృష్ణా తూర్పు కృష్ణా మధ్య డివిజనుల్లోకూడా 25 రూపాయలు అనిన్నీ మొత్తంమీద ఏమో కృష్ణా పశ్చిమ డెల్టా మీద ఏమో 15 రూపాయలు అనే రకంగా డివిజనుల వారీగా ఏర్పాటుచేసి విధించబోతున్నారు. కాబట్టి మొత్తంమీద సుమారు 22 లక్షల ఎకరాలకు లేదంటే 29 కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని అంచనా వేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే యిది సరైనదికాదని నేను మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే, ఉదాహరణకు ఒకవిషయం చెప్పాను మా area లో వున్నటువంటి drains చాలా వున్నాయి. అందులో గంతేరు drain, మొగల్తూరు drain, ఈ రెండు drains చాలా ప్రాముఖ్యమైనటువంటి drains, బుడమేరు, కొల్లేరు. ఈ ముంపులవల్ల ఈ drains ద్వారా నష్టం జరగదు. అయితే తణుకు తాలూకా, భీమవరం తాలూకా కొంతభాగం మాత్రం కొల్లేరు ముంపువల్ల బాగా దెబ్బ తింటున్నాయి. ఈ నీరంతా మా మీదుగా ప్రవహించి సముద్రంలోకి వెడుతుంది అయితే మామూలుగా శివునియొక్క జటాజూటంలో నుండి గంగ ఏ రకంగా ప్రవహిస్తూ వస్తుందో ఆ రకంగానే ఈ drains, ఈ నీరంతా మమ్మల్నందర్నీ ముంచుకువచ్చి సముద్రంలో పడుతుంది. అంటే మా area లోని భూములన్నీ ఆ పైనవచ్చిన మురుగునీరు మా area మొత్తం మీదుగానే ప్రవహించడం వల్ల మామూలుగా మిగతా ప్రాంతాలకన్నా ఎక్కువగా మా ప్రాంతపు భూములు అంటే నరసాపురం తాలూకా భూములు చాలా దెబ్బ తింటాయి. అందులోనూ మా area లోని భూములు, saline nature భూములు కావడంవల్ల చాలా దెబ్బతింటాయి. మా ప్రాంతపు భూములు మిగతా భూములకంటే చాలా దెబ్బతింటున్నాయి. అందుచేత మా నర్సాపురం తాలూకాలోని క్రింది భూములన్నింటినీ కూడా ఈ drainage cess విధించకుండా ఈ పథకంలోనుంచి మినహాయించి చేపట్టాలని మనవిచేస్తున్నాను. ఒకవేళ దానిని ఆ రకంగానే చేపట్టాలనే ఉద్దేశ్యం వున్నట్లయితే 5 ఎకరాలు వున్నటువంటి రైతుల మీద మాత్రం దీనిని వేయవద్దని, తరువాత ఏ ప్రాంతాలలో ఆ ముంపుల వల్ల నష్టం సంభవిస్తున్నదో ఆయా ప్రాంతాలలోని రైతులపైన ఈ drainage cess ను విధించుతూ ఆ రకంగా చేయాలని మనవి చేస్తున్నాను. మొన్న బెజవాడలో ఈ విషయమై జరిగినటువంటి మీటింగుకు ప్రజలు చాలా మంది చాలా ఎక్కువగా వచ్చారని ప్రభుత్వంవారు చెప్పుతున్నారు. నేను కూడా ఆ రోజున వెళ్లినాను. ప్రజలు ఎక్కువగా ఏమీ రాలేదు. వచ్చిన వారంతా M L Aలు M L Cలు తరువాత సమితి ప్రెసిడెంట్లు, జిల్లా పరిషత్తు చైర్మనులు మాత్రమే.

వారు మాత్రమే వచ్చారు. అందుచేత నేను మనవిచేసేదేమిటంటే సామాన్య రైతులకు ఎవరికీ ఈ విషయం తెలియదు. రైతుల వద్దకు పోయి ఈ విషయాలు మేము తెలియజేసినప్పుడు ఈ స్కీము నిమిత్తం రైతులమీద మాత్రం యింత డబ్బు భారం వేయడం చాలా అన్యాయం, దారుణం అని వారి ఉద్దేశ్యం చెప్తూ వచ్చినారు. రైతుల పైన ఇంత భారం పడకుండా ఏదో రకంగా దీనిని చేయవలసిందని మాకు అనేక టెలిగ్రాంలు, కాగితాలు వస్తున్నాయి. అందుచేత ప్రభుత్వం ఈ విషయమై బాగా ఆలోచించి తక్కువ డబ్బుతోనే, రైతులపై తక్కువ భారం పడేటటువంటి విధంగానూ రైతులకు ఉపయోగకరంగానూ వుండేటట్లుగా చేయాలని మనవిచేస్తున్నాను. అయితే ఈ పథకం విషయంలోఈ cess పన్నును ఎక్కువగా విధిస్తున్నారనే మాటను మాత్రం నేను వ్యతిరేకిస్తూ ఈ సావకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞత తెల్పుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. నారాయణమూర్తి (పెద్దాపురం) ---- అధ్యక్షా ! కృష్ణా గోదావరి డెల్టా area లలోని మురుగు ప్రాంతాలలో మురుగు పారుదల పనులు యిపుడు ప్రస్తుతం చేయ బూనడం మంచిదే. కాని, అందుకోసమని కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా areaల లోని మొత్తం రైతులందరిపైనా ఈ పన్ను విధించపూనడం అనేటటువంటిది మాత్రం సరైనటువంటి పద్ధతికాదు. ఎందుకంటే ఇదివరకు అనేక సంవత్సరాలనుంచీ కృష్ణా గోదావరి, డెల్టాల క్రింద వున్నటువంటి మురుగుపారుదల పనులు, కాలవల మరమ్మతులు కాని, తూముల మరమ్మతులు కాని, కాలువలు వెడల్పు చేయడం కాని మొదలైనటువంటి పనులు చేయకుండానే నిర్లక్ష్యం చేసినందువలన యిప్పుడు ఈ పరిస్థితి కూడా రావచ్చును. అందువల్ల అనేక సంవత్సరాల నుంచి గోదావరి డెల్టా క్రింద వున్నటువంటి భూములకు రైతులు అనేక కోట్ల రూపాయలు పన్నుల రూపేణా ప్రభుత్వానికి చెల్లించి వుంటారు. ఈ వేళ ఈ పరిస్థితిలో కూడాను పాత డెల్టాను బాగు చేయాలని చెప్పి అందుకు డబ్బు కావాలంటున్నారు. ఇంకా క్రొత్త పనులు చెయాలంటే వాటి విషయంలో కూడా డబ్బు కావాలంటున్నారు. బారేజి పని విషయంలో 50 రూపాయలు కావాలన్నారు అదేవిధంగా ఏలేరు రిజర్వాయరును చేపట్టాలంటే ఒక్కో ఎకరానికి రెండు వందల రూపాయలు కావాలన్నారు. అలాగే Electricity Board విషయంలో కూడా జరుగుతున్నది. ఇంకా అనేక విషయయాలలో ఈవేళ డబ్బు యిస్తేనే కాని ఏ పనీ చేపట్టమనే పరిస్థితి ప్రభుత్వానికి అలవడిపోయింది. అందువల్ల ఈవేళ రైతుల పరిస్థితి చూసినట్లయితే చాలా కష్టతరంగా వుంది. ఈ మధ్యనే విధించినటువంటి అదనపు భూమిశిస్తు చట్టంవల్ల కృష్ణా గుంటూరు డెల్టా ఏరియాలో ఎకరానికి 32 రూపాయల నుంచి 48 రూపాయలవరకు ఆ రైతులచే ఈవేళ పన్ను చెల్లింపువున్నది. ఇదికాక బారేజి నిర్మాణానికి గాను 50 రూపాయలు చెల్లించుకోవాలి. వీటన్నిటితోపాటు యిది కూడా చెల్లించవలసివచ్చేటట్లయితే రైతుల పైన చాలా అదనపు భారం పడుతుంది. గోదావరి డెల్టాలోని రైతులమీద ఎకరానికి 92 రూపాయల నుంచి 108 రూపాయలవరకు భారం పడుతుంది. ఇదేకాకుండా ఈవేళ వున్నటువంటి పరిస్థితి చూసినట్లయితే తూర్పు గోదావరిజిల్లాలో డెల్టా క్రింద వున్నటువంటి రామచంద్రపురం, కాకినాడ ప్రాంతాలలో వేరువేరుగా చూసినట్లయితే ఆ భూములన్నిటి మీదా సమానంగా పన్నులు విధించడం న్యాయంకాదు. అంతేకాకుండా ఆ

భూములన్నీ కూడాను ఒకే తరగతికి చెందినటువంటివి కాదు. వాటిలో ఒకే పంట పండేటటువంటి భూములు వున్నాయి. వర్షాలు ఎక్కువైతే ఆ పంటకూడా నష్టపడే భూములున్నాయి, lift irrigation వల్ల సాగయ్యే భూములున్నాయి. ఈ విధంగా అనేక తరగతులకు చెందివున్నటువంటి భూములు మొత్తంపైన ఒకే రకమైనటువంటి పన్నును విధించే పద్ధతి సరైనది కాదని చెప్పి మనవిచేస్తున్నాను. అదేవిధంగా ఈ వేళ వసూలు చేస్తున్నటువంటి పన్నుకూడా ప్రభుత్వ నిధికి జమకట్టుకొని వసూలుచేసినటువంటి ఖర్చులుపోను మిగిలినటువంటి డబ్బులోనుంచి ఈ కమిటీలకని, ఒక మండలి ఏర్పాట్లుకని అయేటటువంటి ఖర్చులనుకూడా మినహాయించి మిగిలిన డబ్బుతోనే ఈ పనిని చేయటానికి పూనుకొంటామని చెప్తున్నారు. ఇదికూడా నమ్మడానికి వీలులేని పరిస్థితిలో వుంది. ఎందుకంటే ఉదాహరణకు Sugar Factories వున్న area లలో sugar cane cess ను వసూలు చేస్తున్నారు. ఈ Sugar cane cess ను Sugar Factory area లలో వుండేటటువంటి రోడ్లను అభివృద్ధి చేయడానికి గాను అని చెప్పి టన్నుకు 5 రూపాయలు చొప్పున factory ల నుంచి అనేక లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం వసూలు చేస్తున్నారు. ఆ లా వసూలు చేసి factory area లలో Sugar Cane Development Committee అనేటటువంటి దానిని ఒకదానిని వేశారు. ఆ కమిటీకి సర్వాధికారాలు కూడా వున్నాయని ఆ చట్టంలో నిర్వచించబడి వున్నది. అయినప్పటికిన్నీ కూడా ఆ డబ్బు అంతా కూడా Sugar cane cess అంతా కూడా ప్రభుత్వ నిధికి జమకట్టబడి అందులో చాలా కొద్ది మొత్తాలకు మాత్రమే Zilla Parishad లకు యిస్తున్నారు. ఈ విధంగా factory area లలో రోడ్డు బాగు చేస్తామని, వాటి అభివృద్ధికని చెప్పి వసూలు చేసినటువంటి ఈ Sugar cane cess అంతా కూడా ప్రభుత్వ నిధికి జమకట్టుకోబడి దానికి వినియోగించబడకుండా పోతున్నది. అదేమాదిరిగా ఈవేళ యిది కూడాను అలాంటి ప్రమాదానికి దారితీసేటటువంటి పరిస్థితి కూడా వుంది. గత 10 సంవత్సరాలుగా ఏ భూములైతే ఈ ముంపుకు గురవుతున్నాయో ఆ భూములమీద మాత్రమే ఈ పన్నును విధించేదానికి పూనుకోవాలని చెప్పి ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను. అందుకు గాను గోదావరి డెల్టాలలో సాగయే భూములన్నిటిపైనా ఈ పన్నును విధించబడడం సబబైనది కాదని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను. 5 ఎకరాలు కాని, ఆలోపు భూములున్నటువంటి రైతాంగం మీద ఈ పన్ను విధించకుండా మినహాయించాలని కోరుతున్నాను. అదే విధంగా 5 ఎకరాలు పైబడి 10 ఎకరాలవరకు తరువాత 10 ఎకరాలకు పైబడి 20 ఎకరాలవరకు కొంచెం హెచ్చు పన్ను, 20 ఎకరాలుపైన ఉన్నవారికి ఇంకా హెచ్చుగాను, ఆ విధంగా హెచ్చు భూములున్నవారిమీద graded taxation ప్రకారం పన్నులు వేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. అదే విధంగా మీరు ఈ పన్ను వేసేముందు, గోదావరి బ్యారేజీకి యే విధంగా రైతులయొక్క అభిప్రాయం సేకరించారో అదే విధంగా ఈ మురుగు పారుదల ముంపులకు గురి అయ్యే area లో కూడా రైతుల అభిప్రాయాన్ని సేకరించి, ఈ పన్ను విధించడం సబబని నేను మనవిచేస్తున్నాను. ఈ పన్ను, ఈ రోజున కేవలం డబ్బు లేదు కాబట్టి ఈ పనులు చేపట్టలేకపోయామనే వాదన నిజమయితే, ప్రభుత్వం అందుకోసం పన్ను విధించవలసిన అవసరం లేదు. అనేక scheme ల కొరకు, ప్రభుత్వం అనేక రకాలుగా యే విధంగా అప్పులు

చేసిందో, అదే విధంగా దీని నిమిత్తం కూడా అప్పు తీసుకొనడానికి అవకాశం వున్నది. అదే విధంగా కృష్ణా, గోదావరి delta క్రింద వున్న, యివ్వగలిగిన, ధనిక రైతుల నుంచి ఈ scheme నిమిత్తం అప్పులు తీసుకొనడానికి అవకాశం వున్నది. ఆ విధంగా తీసుకుంటే యిచ్చేవారికి కూడా వడ్డీ వస్తుంది. తిరిగి చెల్లించే అవకాశం వున్నదని ఆ area లో ఈ ముంపు నివారణ కార్యక్రమాలు గాని, పథకాలు గాని నెరవేరినట్లయితే ఆక్కడ రైతులకు లాభం కలుగుతుందనే విశ్వాసం కూడా రైతులకు వుంటుంది. అందువల్ల ఈ పన్ను విధించేదాని కన్నా, దానికోసం loans తీసుకోవడం మంచిదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. చిననాగయ్య (పత్తిపాడు) :—ఈ రోజు మన నీటి పారుదల మంత్రి గారు drainage cess గురించి, ఈ బిల్లును ప్రవేశపెట్టడం చాల అవాంఛనీయంగా కనిపిస్తున్నది. కారణం ఈ drainage cess అనేది–సాధారణంగా delta ప్రాంతంలో ఒక scheme తీసుకున్నప్పుడు, technical సిబ్బంది, Engineering సిబ్బంది, మురుగునీటి పారుదలకు వసరలు కూడా, ఆ scheme లో వుండవలసింది అనేటటువంటిది మనకందరికి తెలిసిన విషయమే అయితే ఈనాడు ఒక్కొక్క scheme తీసుకుని ఆ scheme ప్రకారంగా projects నిర్మిస్తున్నారు గాని, దానికి మురుగు వసరులు మటుకు శూన్యం, ఆ పరిస్థితుల్లో, ఆ estimates లో గాని, plans లో గాని provision చూపించకుండా, వ్యక్తపరచకుండా వదిలివేస్తున్నందువల్ల ఈనాడు ఈ పరిస్థితులు యేర్పడుతున్నాయి. ఈ drainage cess విధించే అవసరం మాకు అర్థం కావడంలేదు. ఎందుకంటే సాధారణంగా మాగాణికి నీరు యిచ్చే బాధ్యత ప్రభుత్వానికి వున్నప్పుడు, నీటి ఛార్జీ 10, 15 అని చెప్పి విధించి, maintenance కు గాను, నీటి తీరువ వేస్తున్నప్పుడు దానిలో ఒక భాగం కూడా ఈ drainage problems కొరకు కేటాయించి, ఆ problems తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నదని నేను మనవిచేస్తున్నాను. ఈలాంటి పరిస్థితుల్లో, అసలే పన్నుల భారం అధికంగా వున్నదని ఘోషపెడుతున్న పరిస్థితుల్లో, ఈనాడు ఈ రైతుల మీద drainage cess ప్రత్యేకంగా వేయడం న్యాయంకాదు. ఈ నాలుగు జిల్లాల్లోని 20 తాలూకాల్లోని రైతుల నెత్తిమీద 27 కోట్ల రూపాయలు రుద్దబోతున్నారంటే అది హాస్యాస్పదమని ప్రజలు గుర్తిస్తారని మనవిచేస్తున్నాను. కనీసం సిద్ధారెడ్డిగారికి కూడా దయాదాక్షిణ్యం వున్నదా లేదా అని అనుకుంటారు. ఈనాడు మిత్రా కమిటీ సిఫార్సుల ప్రకారం ఈ 20 తాలూకాల మీద 27 కోట్ల రూపాయలు విధిస్తున్నామన్నారు. అయితే practical గా యిప్పటి పరిస్థితిల్లో ఇది estimate చేస్తే 27 కోట్ల రూపాయలే కాదు, యింకో 50 కోట్లవరకు పోతుందని అర్థం అవుతుంది. ఈ విషయాలు వారికి తెలుసు. అయితే మిత్రా కమిటీలో major portion లో schemes చూపెట్టి వున్నాయి కనుక, చిన్న చిన్న schemes చిన్న చిన్న వసరులు, మురుగుపారుదల వాగులు యివి అన్ని కూడా ఈ మిత్రా కమిటీలో లేవు కనుక ఈ 27 కోట్ల రూపాయల ఈ schemes అన్నీ కూడా ఉదహరించకపోవడంలో ఈ estimate యొక్క స్వరూపం, నిష్పత్తి యే విధంగా రూఢిగా బయట పెడుతున్నారో, ఈ select Committee వారు కూడా దానిని అంత లోతుగా పరిశీలన చేసి వారు గుర్తుకు తీసుకు రావడమే జరిగిందని మాకు బోధపడుతుంది. అందువల్ల మరి ఈ పరిస్థితుల్లో

ఈ స్కీములు—నేను పోయిన దఫా 22 న మన ముఖ్యమంత్రిగారు యిక్కడ సమావేశం యేర్పాటు చేసినప్పుడు కూడా, ఈ sheme drainage cess అంతే మొత్తం complete గా ప్రభుత్వం దగ్గరకు ఈ సొమ్ము సేకరించి, ప్రభుత్వంయొక్క అజ్మాయిషీలో పెట్టి ఈ మురుగు వసరులను నిర్మాలించడానికి యేర్పాటు చేస్తామని, అక్కడ యేర్పాటు చేసినప్పుడు జిల్లాలవారీగా ప్రతి చిన్న scheme కూడా రైతులకు తెలిసి వుండాలని, ఆ యొక్క ప్రాంతంలో ఏ యొక్క catchment area అంటే నీరు ఎక్కడ నుంచి వచ్చి ఈ drain లో పడుతుంది. ఎంతవరకు దీని ప్రభావం ఉంటుంది—ఆభారాన్ని ఆ రైతులు మోసేది, వారికి అర్థమైయున్న పరిస్థితుల్లోనే, ఆనాడు వారు యివ్వడానికి సుముఖంగా ముందుకు వస్తారు. అది అప్పుడు ఆచరణ యోగ్యంగా వుంటుందని వారికి మనవిచేసాం. ఇప్పుడు నాలుగు divisions పెట్టారు. ఈ divisions కూడా ఒక తమాషాగా చేసారు. ఆ divisions వున్నాయి. Committee అన్నారు. ఒక Adhoc Board అట. ఆ Board యొక్క powers చూటుకు దీనిలో ఊరికే నామకః మాత్రమే Board గా కనిపించే పరిస్థితుల్లో దీనియొక్క స్వరూపకాన్ని అర్థం చేస్తున్నది. అందువల్ల ఖచ్చితంగా ఈ board పెట్టిన విధంలో ఆ Board యొక్క హక్కుల, board కు వున్నటువంటి rules, regulations వారి అధికారం, కూడా ఏమీ పొందుపరచలేదు. అందువల్ల ఈ drainage cess వేసినప్పుడు ఈ రైతులు యిచ్చుకోవడం అంటే ఈనాటి పరిస్థితుల్లో చాలా అన్యాయంగా కష్టతరంగా వున్నది. అయితే మురుగు వసరులు యేర్పాటు చేయడానికి సంతోషిస్తారు. దానికి కావాలంటే electricity board loans అని, అనేక రకాలైన loans మూలంగా ప్రభుత్వంవారు డబ్బు రాబట్టుకుంటున్నారు. అదే మోస్తరుగా అయితే ఈనాడు రైతులు ఉత్సాహంతో 5 సంవత్సరాలలో లేకపోతే 10, 20 సంవత్సరాలలో loans యిచ్చే పద్ధతిలో రైతులు యివ్వడానికి సిద్ధంగా వుంటారు. ఆ విధంగా చేస్తే త్వరలో మీరు ఈ scheme ను విజయప్రదం చేయగలరు. పైగా రైతులు appeal చేసుకోవాలంటే Judicial Court కు కూడా అధికారం లేనట్లు దీనిలో కనిపిస్తున్నది. కనుక యివి అన్నీ ప్రభుత్వంవారు దృష్టిలో వుంచుకుని ఈ scheme త్వరగా implement చేయాలంటే చిన్నతరహా ఐదు ఎకరాల లోపువారిని మినహాయించి, loan system arrange చేస్తే బాగుంటుంది. ఈనాడు పన్నుల భారం పెరిగింది కనుక drainage cess విధించడం సమంజసం కాదని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా! అడిదము సూరకవి ఒక పద్యం చెప్పాడు-"ఎండినయూళ్ళగోడు ఎరిగింపడొక్కడు, పండిన ఊళ్లకే ప్రభువునందరు" కేంద్రప్రభుత్వంపనికూడా యిల్లాగే వుంది. పండిందంతా మాకు పంపించండి, కాని మీ మురుగుకాల్వల వ్యవహారం మాకక్కరలేదు అంటున్నారు. విదేశాలకు పెట్టిన 500 కోట్ల రూపాయల ఖర్చులో 5 కోట్లు యిక్కడ ఖర్చుపెట్టడానికి వీలుకాదా? అట్లా అడక్కుండా charity must begin at home అనే వేదాంతం యిక్కడ ఎలా ప్రారంభిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. ఈ బిల్లుద్వారా సెస్సుకూడా వేస్తున్నాం అన్నారు. పనిమాత్రం మంచిదేకాని ఈ బిల్లుమాత్రం మంచిదికాదు. ఈ సెస్సు అక్కడ వున్న పరిస్థితులనుబట్టి తేడాలుగా వేస్తున్నాం అన్నారు. అది తగ్గించాలి. దీనిని నిర్వహించడానికి ఒక కమిటీ వేస్తున్నాం అన్నారు. కాని మొదటచెప్పింది

అదికాదు. అది ఒక advrisory కమిటీగా వుంటుందనే అభిప్రాయంతో మేము వున్నాం. కాని Administration అంతా ఆ కమిటీకే యిచ్చేట్లు, Administration staff అంతా వాళ్ళ చేతులోనే వుండేట్లు, ఖర్చు అంతా వాళ్ళే పెట్టేట్లు వుంది. ఈ వ్యవహారం చూస్తే అది మన చేతికి అందకుండా శాసనసభాలోచనలోకి రాకుండా అదొక అటానమస్ బాడీగా తయారై అక్కడ ఏమి జరిగినా అడిగే వీలులేకుండా పోయేట్లుంది. ఇదివరకు sugar cess తీసుకువచ్చి వాడుకున్నారు. ఇప్పుడు ఇది వేరే పెడుతున్నాం అంటున్నారు. దానికే అంతా ఖర్చుచేస్తున్నాం అంటున్నారు. అంతవరకు బాగానేవుంది. కాని నేను దాన్ని వ్యతిరేకిస్తున్నాను అటానమస్ బాడీ పెట్టడానికి వీలులేదు. నామినేటు చేసేబదులు లక్ష యెకరాలకు ఒక మెంబరుచొప్పున ఆయకట్టుదారులనుండి elect చేసుకుంటే యిది representative body అవుతుంది. కనుక ఆవిధంగా చేయడం అవసరమని నేను భావిస్తున్నాను. కొద్ది డబ్బే కదా అంటున్నారు. నన్నడిగితే రైతులు ఎవరోకూడా డబ్బు యివ్వడానికి మొహమాట పడ్డంలేదు. కాని ఎందువల్ల మేము వద్దంటున్నామంటె రోజా లంచాలక్రిందP.W.D.లో లంచాల సంగతి చెప్పనవసరమే లేదు. ఏవైపుచూసినా రైతుకు బాధలు తప్పడం లేదు. లోన్సు వసూలుచేసేటప్పుడుకూడా వాళ్ళదగ్గర contribution లాగుతున్నారు. ఇన్ని contribution లో ఈ contribution కూడ యెక్కడ కలుపుతారు? అవన్నీ ఆపుతామని హామీ యిచ్చి ఎరువులు సరైనపద్ధతిలో యిచ్చి నీళ్లు సక్రమంగా సరఫరా చేస్తే వాళ్ళకు బాధలేదు. కాని ఆ బాధ ఈ బాధ రైతులమీద రుద్ది వాళ్ళను క్రుంగ తీయడానికి ప్రయత్నించడం న్యాయంకాదని చెబుతున్నాను. కేంద్రప్రభుత్వందగ్గర వసూలుచేయడం చేతగానితనానికి ప్రతిబింబమే ఈ శాసనంయొక్క రూపం అని నేను భావిస్తున్నాను. Exemption లేకుండా అందరిదగ్గరా వసూలుచేయడం అనేది సరైన పద్ధతి కాదని చెబుతున్నాను. అయిదెకరాలో, లేకపోతే రెండెకరాలో వున్నవాళ్ళను exempt చేయకుండా చట్టం చేయడం చాలా అన్యాయం. ఇంకో విషయంకూడా నేను చెప్పదలచుకున్నాను. వీటిమీద యిదివరకే అప్పులు తెచ్చుకున్నారు. ఈ అప్పులు యే సంవత్సరానికి ఆ సంవత్సరం తీర్చవలసివుంది. గోదావరి Western Division గోదావరి బారేజికి డబ్బు కట్టాలి. ఆ రెండు కట్టడానికి వీళ్ళకు సత్తా వుందా అనేది కూడా ఆలోచించాలి. లేక యింకో విధానం యేదైనా మీరు ఆలోచిస్తారాఅంటే అదీ లేదు. అందువల్ల అందులోవున్న విషయాలకు ఎక్కువగా పోకుండా main గా అటానమస్ బాడీ వుండకూడదు. డివిజన్ కో అడ్వైసరీ కమిటీ వేస్తామన్నారు. దానికి ఒప్పుకున్నాం. మొత్తంగా కలిపి Advisory Committee వేస్తే చాలా బాగుంటుంది. రేపు యెప్పుడో నిర్ణయిస్తామని కాకుండా దాని members ఎవరై వుంటారో ఎంతమంది వుంటారోకూడా యిప్పుడే చెబితే బాగుంటుంది. Nomination పద్ధతి అయితే ప్రభుత్వం తన యిష్టంవచ్చినట్లు వీలుంటుందిగనుక అదిమాత్రం correct కాదు. Legislators కో లేక. ప్రజలకో సంబంధించి వుండాలి. ఎంతమంది వుండాలోకూడా వారే నిర్ణయిస్తామంటున్నారు. దాని విషయమైకూడా యింతవరకూ ఒక idea లేదు. అంటే ఎప్పుడు ఏ ఇబ్బందివస్తే ఆ సంవత్సరం మళ్లీ G O. మారే పద్ధతి కొన్ని కమిటీలలో ఉంది. ఆ పద్ధతే ఇక్కడకూడా పెడితే చాలా ప్రమాదం.

అసలు ప్రభుత్వానికి దీని మీద డబ్బు వసూలు చేసే Moral right లేదు. కృష్ణా ఆనకట్ట కట్టినప్పుడు దానికైన ఖర్చు 60 లక్షల రూపాయలు మాత్రమే.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—రెండు కోట్లు అని యిక్కడ వ్రాసివుందండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అది తరువాత వేసిన లెక్క అయి వుంటుంది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—వ్రాయడం తరువాత వ్రాసినా లెక్క అప్పటిదేనండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సరే రెండు కోట్లు అన్నారు. బాగానే వుంది. ఆ రెండు కోట్లు—Capital investment గా పెట్టిన ఆ డబ్బు—మీకింత వరకూ వచ్చిందా లేదా? Return వచ్చిందా? వచ్చింది. మద్రాసుతో కలిసి వుండగా ఆ లెక్కలు చూస్తే తెలుస్తుంది. ఆ లెక్కలు నాకు దొరక లేదు. ఎంత capital పెట్టారు? ఏ సంవత్సరం వసూలు చేశారు? గోదావరికి గాని, కృష్ణకు గాని ఆ capital accounts గవర్నమెంటుకు 'ప్లస్' లో వుందేకాని 'మైనస్' లో లేవు. డ్రైనేజ్ దానిలో ఒక భాగమే. దాన్ని ఎందుకు అమలు పరచలేదు మీరు? ప్రతి సంవత్సరం తీసుకున్న పన్నంతా యింకోదానికి ఖర్చు పెట్టడం దేనికి? Capital Investment అంతా అయిపోయింది. Cost accounts కనుక maintain చేసే వున్నట్లయితే మీరే వాళ్ళకు తిరిగి యివ్వవలసిన స్థితి వచ్చేది. Cost accounts maintain చేయడం లేదు కాని పన్ను వేస్తున్నాం—అందుకే రమేష్ దత్తుగారు ఏమి చెప్పారంటే—Agriculture is now virtually the only remaining na ional wealth in India. India కు కాదు-మన గతి కూడా అదే పట్టింది. The Economic of History India అనే ఈ పుస్తకం రమేష్‌దత్తు గారు చాలా పాత రోజుల్లో వ్రాసింది. ఇందులో వారు "And 4/5 of the Indian People and Andhra people depend on agriculture and the land tax levied by the British Government is not only excessive.'' but what is worse it is fluctuating and increasing. అని చెప్పారు. అందువల్ల మన province లో పన్ను పెరుగుతూనే వుంది. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే-ఇది న్యాయంకాదు. ఈ డబ్బు దానికే ఉపయోగపర్చాలి. అటనమస్ బాడీ వుండకూడదు. క్రింది వాళ్ళను admit చేయాలి. ఈ విషయములనన్నింటిని పునః పరిశీలన చేసే నిమిత్తము ఈ బిల్లును తిరిగి Select committee కి పంపమని కోరుతూ నా సవరణను ప్రతిపాదిస్తున్నాను.

Sir, I move : "That the Bill be recommitted to the Select Committee.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, ఈ బిల్లు చూడ్డానికి చాలా చిన్నదిగానే వున్నది. మూడు, నాలుగు పేజీలు 14 సెక్షన్లు వున్నాయి. కాని taxation కు సంబంధించినంత వరకూ ఇంత పెద్ద ఎత్తున ఏ బిల్లునూ ప్రభుత్వం ఎలెక్షన్లు అయిన తరువాత తీసుకురాలేదు. దాదాపు 20 లక్షల ఎకరాలకు, ధాన్యం పండుతున్న పొలాలకు

సంబంధించిన విషయమిది. ఇందులో సంవత్సరానికి 10 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. ఈ నష్టాన్ని మనం ఏ విధంగా అప్పుచల చేయాలి? దేశం మొత్తానికి ఈ ప్రాంతంలో పండే ధాన్యం ఉపకరిస్తుంది. అనే దృష్టితో ఈ బిల్లు తీసుకు వచ్చాం అన్నారు. కాని ఒక విషయం అర్థం కాలేదు. మొదటి నుంచి మనం పన్నులు వేస్తున్నాం కాని యిట్లాంటి ఒక ప్రాంతానికి సంబంధించిన స్కీములు ఒక ప్రాంతానికి సంబంధించిన స్కీములు ఒక సెక్షనల్ ఇంటరెస్టును serve చేసే స్కీములు పన్నుల మూలకంగా యింత వరకూ వేయలేదు. అంతే కాదు, 1967 సంవత్సరపు చట్టం చేసిన తరువాత, పన్నులు రెడింతలు చేసిన తరువాత మళ్ళి ఈ రోజు ఈ పన్నులు వేయడం చాలా దుర్మార్గం అని నేను మనవిచేసుకుంటున్నాను. 22 లక్షల ఎకరాలలో సంవత్సరానికి పది కోట్లు రూపాయలు నష్టం వస్తోందని మీరే ఒప్పుకున్నారు. ఈ పది కోట్ల రూపాయలూ రైతులు నష్టపడుతున్నారు. 1967 సంవత్సరం చట్టం చేసిన ప్రకారం హెచ్చింపు పన్నులు కడుతున్నారు. గోదావరి బారేజీకి కావలసిన పన్ను పది రూపాయలు వేస్తున్నారు. మళ్ళీ ఈ రోజు డ్రైనేజీ స్కీము సెస్సు గురించి 10 నుంచి 20 రూపాయల వరకూ పెంచుతున్నారు. ఇవన్నీ అట్లావుంచి ఈ రోజు మన దేశాన్ని ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఆహార ధాన్యాల సగఫరా సమస్య. మనం ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం. సంవత్సరానికి 156 కోట్ల రూపాయలు విలువగలిగిన ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. అటువంటప్పుడు సెంట్రల్ గవర్నమెంటు వారిని-సంవత్సరానికి పది కోట్ల రూపాయిల చొప్పున 5 సంవత్సరాలకు 50 కోట్ల రూపాయిలు మీకు ఆదాయం చూపెటుతున్నాం గనుక ఈ 50 కోట్ల రూపాయిలూ మాకే యివ్వండి అని మన ప్రభుత్వంవారు వారిని ఎందుకు impress చేయలేకపోయారో అని నాకు ఆశ్చర్యంగా వుంది. ఇది చాలా ముఖ్యమైన విషయం. మన ప్రభుత్వం వారు కేంద్రప్రభుత్వం వారితో పోట్లాడి సంపాదించవలసిన విషయమిది. వారు ఎక్కువ శ్రద్ధవహించి కృషి చేసి వుంటె అయివుండేదేమో! ఎందువల్ల అట్లాచెయలెదో అర్థం కావడం లేదు. ఇంకోటి కూడాచెప్పాం. ఈ రోజుకే యిన్ని పన్నులు వేస్తున్నారు, మళ్లీ యిది వేయడం అన్యాయమౌతుంది గనుక బ్యాంకులనుండిగాని. insurance సంస్థలనుంచి గాని, కేంద్ర ప్రభుత్వంవారి దగ్గరనుండిగాని, పెద్ద పెద్ద రైతుల దగ్గర్నుంచిగాని లోను రూపంగా వసూలుచేసి ఈ ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయిన తరువాత. 5 సంవత్సరాల తరువాత ఈలోను తిరిగి కట్టడానికి సదుపాయాలు రైతుల దగ్గరనేచేసి వున్నా కొంతవరకూ బాగుండేదని సలహాకూడా యిచ్చాము. పదికోట్ల రూపాయలు నష్టం తగ్గిపోయి పది కోట్ల ఆదాయం ఎక్కువ వస్తుంది గనుక తిరిగి లోను ఎట్లా తీర్చాలా అనే సమస్యకూడా వుండదు. కాని అదికూడా Select Committee లో consider చేయలేని స్థితికి ప్రభుత్వం వారు వచ్చారు. ఆ తరువాత, అధ్యక్షా, ఇంకొక ముఖ్యమైనటువంటి విషయం ఇందులో పొందు పరచారు. ప్రజలంతా దీనిని కావాలంటున్నారు, ప్రజాభిప్రాయం ఈ బిల్లుకు అనుకూలంగా ఉన్నది. support చేస్తున్నారు కనుక మేముచేస్తున్నాము అన్నారు. మరి ఇందులో ఎంత న్యాయం ఉన్నదో, ఎంత నిజము ఉన్నదో ఎంత సత్యం ఉన్నదో నాకు తెలియదు. అందుకనే వారిని అడిగాను నిజంగా ప్రజలందరు గనుక మేము తయారుగా ఉన్నాము, డబ్బులు

కడతాము. ముందుగానే మీకు ఇస్తాము తీసుకొని ప్రాజెక్టులు కట్టండి అని గవర్నమెంటువారు చెప్పిందే నిజమైతే. మేము అడిగాము Select Committee లో Select Committee ని ప్రజలదగ్గరకు తీసుకుపొండి అని మొత్తము నాలుగు జిల్లాలకు తీసుకుపోవడానికి వీలుకాకపోతే, ముఖ్యంగా ఈ భారము ఎవరిమీద ఎక్కువగా పడుతుందో వారిదగ్గరకు తీసుకుపోండి, మేముకూడా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తాము, వారుచెప్పింది వింటాము, మీరు ఉంటారు సమక్షంలోనే. ప్రజాభిప్రాయం ఈ బిల్లుకు అనుకూలంగా ఉంటె, మేముకూడా support చేసేందుకు వీలుంటుందని చెప్పుతున్నాను. సలహాను ప్రభుత్వం ఒప్పుకొనేటటువంటి స్థితిలో లేదు. మరి ప్రజాభిప్రాయము ఈ బిల్లుకు అనుకూలంగా ఉన్నదంటె మరి ప్రభుత్వం వారు Select Committee ని అక్కడికి తీసుకుపోవడానికి ఎందుకు hesitate చేస్తున్నారు అని నేను అడుగుతున్నాను. తరువాత ఇందులో legal complication చాలా ఉన్నాయని మొదటే చెప్పాము. ఈ రోజు ఆంధ్ర దేశంలో ఒకటి ఉన్నది. ఏ చట్టము చేసినప్పటికినీ ఈ శాసన సభలో అది కోర్టుకు పోయేటప్పటికి అసలు అది మొట్టమొదట admission లోనే ఇది రాజ్యాంగ చట్టానికి విరుద్ధమనేటటువంటిది మనకు అనుభవం కలుగుతున్నది. కనుక ఇది కూడా అదే గతి పడుతుంది. కనుక ఇది రాజ్యాంగ చట్టానికి విరుద్ధంగా లేనటువంటి అంశాలను పొందుపరుస్తామని చెప్పాము, మీరు గనుక ఒప్పుకొన్నట్లయితే. అది కూడా వినలేదు. అక్కడ నిర్వచనం ఇచ్చారు. Cess అంటె ఏమిటి ? Is it a tax or a levy. Law Department వారు దానిని tax అన్నారు. అధ్యక్షా, tax అయితే చాలా ప్రమాద పరిస్థితి వస్తుంది. Tax అన్నతరువాత, కట్టేవాళ్లు మేము డబ్బు కడుతున్నాము, మాకు ఈ లాభము రావాలి అని అడిగేటటువంటి హక్కు వాళ్లకు లేకుండా పోతుంది. అది బాగా గమనించండి. Tax is not a QUID PRO QUO measure. Tax is collected from the people and in this tax system the absence of QUID PRO QUO is there.

Economic expert PLEHN defines taxes thus: "Taxes are generally compulsory contributions of levy levied upon persons, entirely or great part, to defray the expenses incurred in conferring common benefits upon the residents of the State." This definition brings out the true nature of a tax. The essence of a tax is (a) that it is a compulsory levy under certain conditions and (b) it is meant for the general purposes of the State. The individual cannot expect that the State should render him a specific service in return for the tax. There is no direct QUID PRO QUO. The taxes are meant to meet the general expenses of the Government which confer a common benefit.

In the words of TAUSSIG "the essence of a tax as distinct from other charges by Government is the absence of any direct QUID PRO QUO between the tax-payer and the public authority." కనుక ఇది tax అని define చేస్తే, రేపు ఇది court కు పోయిందంటె మొట్టమొదట admission లోనే మీ point ఎగిరిపోతుందని మనవిచేస్తున్నాను. ఇది tax కాదు, levy అని correct చేయండి. లేక Betterment Levy Tax క్రింద అయినా తీసుకు

రండి. ఈ రోజు మనకు చట్టాలు ఉన్నాయి. కొత్త చట్టము చేసుకోవలసిన అవసరం లేదు. Betterment Tax Act ఉన్నది. ఇది రైతులకు మనం చేసేటటువంటి పనులు కట్టేటటువంటి ప్రాజెక్టులు, అవి materialise అయి పూర్తి అయిన తరువాత వాళ్లకు వచ్చిన లాభములో, అధికోత్పత్తిలో ఈ tax ను కట్టడానికి అవకాశాలు కల్పించారు. ఈ Betterment tax వల్ల, ప్రభుత్వము ఇంకొక చోటనుంచి డబ్బు తీసుకువచ్చి కట్టి అది ప్రభుత్వము భరించవలసిన అవసరం లేదు. Consolidated Fund లో నుంచి వేయవలసిన అవసరం లేదు. Act కు apply చేసి దానిలో ప్రజాభిప్రాయాన్ని తీసుకోడానికి అవకాశాలు కలిగించారు. కొత్త చట్టాన్ని చేయకుండా ప్రజాభిప్రాయాన్ని తూలనాడకుండా వారిని మధ్య పెట్టకుండా అన్ని రకాలుగా కూడా ఈ Act ను వర్తింపజేశారంటె, ఈ రోజు tax సక్రమంగా వసూలు చేయడానిక అవుతుంది. ఈ legal complications లేకుండా పోతుంది. ఆ తరువాత ఇంకొకటి. దీంట్లో 4 divisions చేశారు. ఒక్కొక్క ప్రాంతములో ఉన్న పరిస్థితిని బట్టి అక్కడ ఎకరము ఎంత రేటు వేయాలనేది నిర్ణయించారు. దానికోసం division చేశారని నేను అర్థం చేసుకొంటున్నాను. ఒక ప్రాంతములో 10 రూపాయలు వేశారు. ఇంకొక ప్రాంతములో 25 రూపాయలు వేశారు. ఇంకొక ప్రాంతములో 15 రూపాయలు చేశారు. 1967 Act ప్రకారం ఇది discriminations అవుతుందని మనవిచేస్తున్నాను. ఒకటే area లో ఒక పన్ను వేసేటప్పుడు 4 రకాలు పన్ను వేయడానికి అవకాశం ఉన్నదా? ఒక point, ఆ తరువాత, ఈ projects కట్టినతరువాత ఒక ప్రాంతములో ఉన్నటువంటి పొలానికి ఒక రకంగా లాభము వస్తుంది. ఇంకొక ప్రాంతములో ఉన్నటువంటి, ఒక division క్రింద ఉన్నటువంటి, ప్రాంతములో ఉన్న పొలానికి ఇంకొక రకమైన benefit accrue అవుతుంది. Even there, there is discrimination. ఈ విధంగా ఇది కూడా legal complications కు, discrimination కు దారి తీస్తుందని మనవిచేస్తున్నాను. కాకపోతే మనకు టరమ్సు ఉన్నాయి. That is now found to be the most scientific basis by the Court. Assessment చేయడానికి, settlement survey చేయడానికి ఒక most scientific basis అన్నారు. ఆ విధంగా classify చేసినటువంటి lands ను ఏ విధంగా ఒకటవ తరము, రెండవ టరము, మూడవ టరము అని అన్నారో, దానిని ఆధారము చేసుకొన్నప్పటికీ, కొంత వరకు ఈ legal complications లేకుండా పోయేది. Four divisions చేశారు. వీటిని ఏ ఆధారాన్ని బట్టి ఏ rational బట్టి, ఏ న్యాయాన్ని బట్టి, ఏ పద్ధతిని బట్టి ఈ divisions చేశారు అని మేము అడిగాము. కాకపోతే Select Committee లో మాకు ఇచ్చినటువంటి సమాధానము ఒకటి మిత్రా కమిటీవారు మాకు ఒక division గా చెప్పారు. ఆ division కు సంబంధించినంతవరకు వారు ఇచ్చినటువంటి division మేము ఒప్పుకొన్నాము, వారు ఇచ్చిన సలహా ప్రకారం మేము divide చేశామని అన్నారు. కాని దానికి ఉన్న rational ఏమి. మాకు ఒక note supply చేశారు. అందులో ఉన్నటువంటి విషయాలన్నీ చదివినప్పటికీ కూడా నాకు అర్థం కాలేదు. మంత్రిగారిని అడుగుతున్నాను. వారి ఉపన్యాసములో నాకు అది clear చేయమని. నాలుగు divisions చేశారు. 3 వ division కొల్లేరు lake, ఉప్పుటేరు, తమ్మిలేరు

అన్నీ కలిపినారు అందులో. ఈ division లోనే ఎక్కువ ఖర్చు కాబోతున్నది. మనకు 18 కోట్లు వసూలు అయితే, 16, 17 కోట్లు రూపాయలు ఒక కొల్లేరు ప్రాంతములో ప్రాజెక్టుకే ఖర్చు కావాలనేటటువంటిది నాకు కనిపిస్తుంది. అది నిజమో అబద్ధమో నాకు తెలియదు. ఎందుకంటె estimate పూర్తిగా తయారు చేయాలి. Estimates లోప భూయిష్టం అయితే మనకు తెలియదు. ఆ ప్రాంతములోనె ఇంకా చిన్న చిన్న minor projects, drainage schemes కట్టవలసిన అవసరం ఉన్నది. కనుక వారికి ఈ కొల్లేరు ప్రాజెక్టు కట్టినందువల్ల వారికి ఎక్కువ లాభము అవుతుంది. వాళ్లకేమో 25 రూపాయలు వేయడంలో తప్పులేదు. కాని ఆ division లోనే కొంతమందికి కొల్లేరు project కట్టినందువల్ల పెద్దగా లాభము వచ్చేటట్లులేదు. వాళ్లకు minor drainage schemes కట్టవలసిన అవసరం ఉన్నది. వాళ్ల దగ్గర 25 రూపాయలు వసూలు చేయవలసిన అవసరం ఏమున్నది? వాళ్ల schemes కు 10 రూపాయలు వసూలు చేసినప్పటికీ ఇంకా ప్రభుత్వ బోర్డుకు మిగులు ధనం వచ్చే పరిస్థితి ఉన్నది. కాబట్టి వాళ్లకు proportionate గా, వాళ్ల expenditure ఎంత, వాళ్ల దగ్గర రావలసినటువంటి డబ్బు ఎంత, వాళ్ల requirements ఎంత, అని ఈ విధంగా scientific గా rational basis మీద చేస్తే న్యాయంగా ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో మీరు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. వాళ్లకు కావలసిన ధనం తక్కువగా ఉన్నట్లు ఉన్నది. అందువల్ల ఈరోజు అందరి దగ్గర ఒకటే రకంగా వసూలు చేశారంటె అది indiscrimination కు దారితీస్తుంది. కొంతమందికేమో ఎక్కువ లాభము వస్తుంది, కొంతమందేమో బాధపడతారు. అందువల్ల ఈ division irrational, illogical, అందువల్ల దీనిని సక్రమంగా ఆలోచించి చేయాలి. ఈ మూడవ division ను రెండుగాచేసి ఈ కొల్లేరు ప్రాంతానికి సంబంధించిన area అంతా ఒక division చేసి మిగతా area ఒక division చేస్తే, ఇందులో imply అయినటువంటి irrationationality పోతుందని కూడా సలహా ఇచ్చాము. మరి ఏ కారణం వల్లనో ప్రభుత్వంవారు ఆ సలహాను కూడా తీసుకోవడం లేదు ఆ తరువాత చాలా ముఖ్యమైనటువంటి విషయం ఒకటి ఉన్నది. అది constitution and composition of the Board. ఈ clause చాలా vague గా ఉన్నది. ప్రభుత్వం వారు ఎన్ని రకాలుగా దానిని ఉపయోగించుకోడానికి అవకాశాలు కలుగవలెనో అన్నిరకాలు అందులో కలిగించారని నా అభిప్రాయము. నాకు తోచినంతవరకు legal complication రాకుండా ఈ బోర్డుయొక్క character ను define చేయడానికి ప్రయత్నం చేశాము. ఇది కేవలం Electricity Board లాగా, Road Transport Board లాగా, autonomous బోర్డా? లేకపోతె దీనికి ఒక కొత్త పేరు పెడతారా అని అడిగాము. ఇది కేవలం గవర్నమెంటులో P.W.D. Department లో ఒక భాగంగా పెడతారా లేక autonomous గా చేస్తారా ఇది స్పష్టంగా తేల్చమని అడిగాము. దానికి సమాధానం లేదు. తరువాత, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు సంబంధించినంతవరకు ఎంతవరకు భాగస్వాములుగా ఉంటారు, జరిగే వ్యవహారాలు ప్రజలకు ఎట్లా తెలియాలి — అనేది చూస్తే యిప్పుడు యీ బిల్లు ద్వారా 2.7 కోట్లు వసూలు చేస్తారు ప్రతి రైతుకు — రు. 10; 15; 20; యీ విధంగా కట్టేవారికి

యిది ఎంతవరకు ఉపయోగపడుతుంది? వారి నుంచి వసూలు చేసిన డబ్బు వారి అభివృద్ధికి ఎంతవరకు ఉపయోగపడుతుంది అనే సమాధానం చెప్పేవారు ఉండాలి.— అందువల్ల యిందులో M L As కు ప్రాతినిధ్యం ఉండాలని తెలియజేశాము కాని చీఫ్ మినిస్టరుగారు ఒప్పుకున్నట్లు ఒప్పుకొని మళ్లీ వెనక్కు తీశారు. బోర్డు అయోమయ పరిస్థితిలో ఉన్నది. అది అటానమస్ బాడీయా లేక డిపార్టుమెంటులో భాగమా? పేరుకు అటానమస్‌గా చేసి దానిని ఉపయోగించుకొనుటకంటే మంత్రిగారు చైర్మనుగా ఉండి, ఆ సంఖ్యలో సగం M L As కు ప్రాతినిధ్యం ఉండాలని చెప్పాము. కాని వదిలేశారు—రూల్సులో provide చేస్తామన్నారు. ఇంతవరకు ఏ చట్టములోకూడా, బాధ్యత వహించే యిటువంటి బోర్డు యింత అయోమయ పరిస్థితిలో ఎప్పుడూలేదు. దీని Character, Constitution, యిది ఏ విధంగా ఉండాలనేది మంత్రిగారు స్పష్టంగా clear చేస్తారని కోరుతున్నాను. Exemption గురించి చెప్పాము. ఈ రోజున పన్నుల భారం ఎంతవరకు పెరిగిందో తమకు తెలుసు. మన రాష్ట్రంలో రైతులపైన పడేభారం తలకు దాదాపు రు. 5ల పన్ను. భారత దేశంలో ఏ రాష్ట్రంలోను రైతుకు తలసరి పన్ను యింతలేదు. మిగతా రాష్ట్రాలలో పన్నుల భారం ఎక్కువ ఉన్నచోట exemption యిచ్చి, relief యిచ్చి చేయడానికి ప్రయత్నిస్తున్నారే గాని ఎక్కువ చేయుటలేదు. శక్తి ఉన్నవారిమీద, ఆదాయం వచ్చేవారిమీద, ధనికులు, భూస్వాములుగా ఉన్నవారికి వేయండి, కట్టె స్తోమత ఉన్నది. కాని కొందరికి exemption provide చేయాల్సిన క్లాజు యీ ఆక్టులో చేర్చాల్సిన అవసరం ఉన్నదని చెప్పాము. 5 ఎకరాలలోపు రైతుకు exemption provide చేయాలని చెప్పాము; అక్కడనుంచి 2½ ఎకరాలవరకు వచ్చినా ఒప్పుకోలేదు, ప్రభుత్వం నిర్మోహమాటంగా చేయడానికి వీలులేదన్నారు. లంకభూములు పాడుగాలు భూములు ఉన్నవి. గోదావరి డెల్టా ఏరియాస్‌లో పేదవారికి అనుభవం వున్నది. కో-ఆపరేటివ్ సంస్థలు ఉన్నవి. ఆ భూములు పేదలు చేసుకొంటున్నారు. లాభం వచ్చేపరిస్థితి లేదు. అటువంటివారికి ఏదైనా exemption provide చేయుట అవసరమని చెప్పాము. దానికికూడ మంత్రిగారు తిరస్కరించారు. ఇంకొక ప్రధానమైన విషయం ఉన్నది. ఏ చట్టం చేసినా ఒక్క విషయంమట్టుకు తు. చ. తప్పకుండ ప్రతిబిల్లులో చూపిస్తున్నారు. చట్టం అమలుజరిపే విషయంలో పొరపాట్లు జరిగినా అన్యాయాలుజరిగినా రైతులు కోర్టుకు పోయేదానికి వీలులేదనే ప్రొవిజన్ ప్రతిచట్టంలో యిమిడుస్తున్నారు. ఇది దీర్ఘంగా ఆలోచించాల్సిన విషయం. ప్రజాస్వామికంలో మూలసూత్రం-ప్రభుత్వంలో అక్రమాలు అన్యాయాలు జరిగే పరిస్థితి ఏర్పడినప్పుడు- fundamental right ప్రతివ్యక్తి న్యాయం సంపాదించుకోవాలంటే కోర్టే ఆధారం. నియంతృత్వానికి ప్రజాస్వామికానికి ఉన్నతేడా అదే. అటువంటప్పుడు అది తీసేస్తే ప్రజాస్వామికానికి అర్థంలేదు. నిరుపయోగమైన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి 5 సంవత్సరాలకు ఎలెక్షన్ జరుగుతుంది. మళ్ళీ ఎలెక్షన్స్ జరిగేవరకు ప్రజలకు జరిగే అన్యాయాలకు, ఏవ్యక్తికైనా పౌరహక్కులకు అన్యాయంజరిగితే కోర్టు ఉంటే న్యాయం చేకూర్చుకునే అవకాశం ఉంటుంది. కాని ఇది ఎందుకులేకుండా చేస్తున్నారో అర్థంకాదు. 11 సెక్షన్స్ ప్రకారం రైతుకు అన్యాయంజరిగితే ఏకోర్టుకూ పోవడానికి వీలులేదు. హైకోర్టులో రిట్ వేయాలి, దానికి డబ్బుకావాలి. ఎవరికి అవకాశం ఉంటుంది? ఇట్లాచేయుట

వలన పౌరహక్కులకు భంగంకలిగించుట లేదా? మళ్ళీ దీనిని సంపాదించడానికి కోర్టుకు పోవాలా? ఎందుకు ప్రజలను రెచ్చగొట్టాలి? అన్యాయంజరిగితే దగ్గరఉన్న కోర్టుకుపోయి న్యాయంకలుగజేసుకునే అవకాశంలేదా? ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించి యీ క్లాజు తీసివేయాల్సిన అవసరం వున్నది. రాజుగారు సెలెక్టు కమిటీలో చెప్పారు. Land Revenue కు సంబంధించి ఉన్నట్లు, అన్యాయంజరిగితే, relief కోసం దీనిలో క్లాజు పెట్టుతామన్నారు. దానికి నేను సుముఖంగాలేను. అట్లాంటి ప్రొవిజన్ ఉంటే దుర్మార్గం జరగడానికి అవకాశం వుంటుంది. కేవలం మంత్రులకు, వారికి కావలసిన వారికి, తమకు అనుకూలమైనవారికి న్యాయం కలుగజేయడానికి అవకాశం ఉంటుంది గాని సామాన్యజనానికి ఆ ప్రొవిజన్ వుపయోగపడదని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదములు చెబుతూ విరమిస్తున్నాను.

Sri C. V. K. Rao :—Sir, I move :

"That the Bill as reported by the Select Committee be circulated for the purpose of obtaining public opinion.

Mr. Deputy Speaker : —Motion moved.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—అధ్యక్షా, గౌరవసభ్యులు దాదాపు 23 గురు నిన్న యీ రోజు చాలా దీర్ఘంగా అనేకవిషయాల గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు కొంతమంది సభ్యులు విమర్శించినప్పటికీ, సంతోషించదగిన విషయం. యిది చాల అవసరమైనటువంటిదని, యిప్పటికే చాల ఆలస్యమైనదని, అందువలన ఆ ప్రాంత రైతాంగానికే కాకుండ, దేశానికీ, రాష్ట్రానికీ ఎంతోనష్టం అవుతోందని, యీ డ్రైనేజికీ సంబంధించి ఏదోవిధంగా సదుపాయం కలుగజేయాలనే దానిలో వేరు అభిప్రాయం ప్రకటించలేదు. ఇది మంచిఉద్దేశంతో ప్రభుత్వం తెచ్చింది. ఈ బిల్లు తేవాలని ఎంతోకాలంగా ఆలోచనలో ఉన్నప్పటికీ యింతవరకు తీసుకురాలేకపోయాం. అసెంబ్లీలో, కౌన్సిల్‌లో గౌరవసభ్యులు చాలసార్లు చెప్పడం, ప్రభుత్వంకూడ ఆలోచించడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ సెస్ వేయాలని ఉన్నదా? Annual report లో ఎక్కడాలేదు, డ్రైనేజ్ సెస్ వేయాలని.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—దీని అవసరం ఉన్నదని, ప్రభుత్వంకూడ తనబాధ్యత గుర్తించింది. అనేకమంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆంధ్ర రాష్ట్రంలో ఉత్పత్తి ఎక్కువగాఉన్నది. ఇతర రాష్ట్రాలకు మనం supply చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఎక్కువ డబ్బు తీసుకువచ్చి సాధించింది అనే ఉద్దేశ్యంతోనే యింత కాలం కాలయాపన జరిగింది కాని ఈ నాడు ఉన్న పరిస్థితిలో మనం ఎంత చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరంగాని, ఈ ప్రణాళికలోగాని ప్రత్యేకించి దాని కోసం కొంత అదనంగా డబ్బు యిచ్చే అవకాశం ఏ మాత్రం లేదు. కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి వాళ్ళదగ్గరనుంచి వస్తేనే చేద్దాము అంటే 4 th Plan లో కాదు, 5 th Plan లో ఆలోచిద్దాము అంటే ఆ ఆలోచన కోసం ఆగవచ్చు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి నేను వేరుగా చెప్పవలసిన పనిలేదు. ఇప్పుడు మనం

చేపట్టిన ప్రణాళికలో లెక్కవేస్తే యిది పూర్తి కావడానికి కనీసం 100 కోట్లు ఉంటేనేగాని యిప్పుడు ప్రారంభంచేసిన కార్యక్రమాలు పూర్తికావు. పోచంపాడు గాని, నాగార్జునసాగర్ గాని ప్రారంభం చేసినవికాకుండా యింకా చాల కార్యక్రమాలకు యిదివరకే foundation వేశారు. రాయలసీమ ప్రాంతంలోకావాలి, అట్లాయిట్లా గౌరవ సభ్యులందరు చెప్పేవి చాల ఉన్నాయి. నెల్లూరులో సోమశిల కడపలో చెయ్యేరు యిట్లాంటివి అనేక కార్యక్రమాలు ఉన్నాయి. అవికూడ మేము 4 th Plan లో మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. ఇవన్నీ ప్రారంభం చేసి మొదలు పెట్టాలంటే యింకా అదనంగా 50 కోట్లు అయితే గాని సాధ్యంకాదు 4వ ప్రణాళికలో irrigation కు 150 కోట్లు రూపాయలు వస్తాయి. అంతే అది అర్థంలేని మాట అని మనవిచేస్తున్నాను. ఆ కార్యక్రమాన్ని ఆపుచేసి ఈ కార్యక్రమం మొదలుపెట్టమంటారా చెప్పండి. తెలంగాణాలో పోచంపాడు ప్రాజెక్టును ఆపుచేసి రాయలసీమలో High Level Canal ను ఆపుచేసి (interruption) అన్నీ చేయడానికి మాకు యిష్టమే మాకేమి అభ్యంతరం లేదు. ఇందాకనే సభ్యురాలు ఈశ్వరీబాయిగారు ఒక మాట చెప్పారు. అది గుర్తించుకోవాలి. తిరుపతి క్షవరంలాగా అన్ని ప్రాజెక్టులు మొదలుపెట్టి ఏదీపూర్తికాకుండా ఉంటే ఏమి లాభం వస్తుంది. అట్లా మొదలు పెట్టకోకండి. ఉన్న డబ్బుతో ఏదైతే సాధ్యం అవుతుందో అది మొదలు పెట్టమన్నారు. ఒక విధంగా ఆవిమర్శ కూడ వస్తూనే ఉన్నది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం మీదనే ఆధారపడి ఈ కార్యక్రమం చేయాలంటె 4 th Plan వరకు మనం మాట్లాడడానికి వీటులేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలో దీని వ్యవహారం చేయాలంటే 4వ ప్రణాళికలో 520 కోట్లు రూపాయలు ఉంటే అప్పుడు మిగతా industries వాటన్నిటికంటె ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి irrigation కు 105, 110 కోట్లు రూపాయలు పెట్టినా Head drainage కోసం 5 కోట్ల రూపాయలకంటె ఎక్కువపెట్టే పరిస్థితులలో మనం లేము, 4వ ప్రణాళిక నడిచిపోతే ఎంత నష్టం వస్తుంది? ఇది ఏమైనా సరే అచ్చంగా కేంద్ర ప్రభుత్వం యిచ్చే డబ్బు మీద ఆధారపడి చేసుకుందాము అనే నిర్ణయం అయినా చేసుకోవాలి. లేదా కేంద్రం యివ్వకపోతే యివ్వలేకపోయింది. రాష్ట్ర పరిస్థితి బాగుపడినప్పుడు రాష్ట్ర ప్రణాళికలో దీనిని యిమిడ్చి రాష్ట్ర budget లో చేసుకుందాము అనే ఉద్దేశ్యంతో అప్పటి దాకా ఆగాలి. లేదా యింకో పద్ధతి అవలంబించాలి. సభ్యులు చాల మంది Loans తీసుకోకూడదా, prohibition తీసివేయకూడదా అని మనవిచేశారు. అది కూడ ఆలోచించదగ్గ విషయమే. కాని యిప్పటికే మనం అనేక loans float చేస్తూనే ఉన్నాము. Electricity కి యింకా రాష్ట్ర మొత్తానికి సంబంధించిన వాటికోసం loans float చేస్తున్నాము. ఇక్కడ కూడ loans తీసుకుంటే యిది రాష్ట్ర ప్రభుత్వం మీద commitment అవుతుంది. ఆర్థిక వనరులు పెరిగినా, తెలంగాణాకు రాయలసీమకు, యింక irrigation కు వేరే కొన్ని projects తీసుకొని ఖర్చు పెట్టడం న్యాయమా, లేకపోతే దీనికి ముందు preference యిచ్చి చేయాలా అనేది కూడ చర్చనీయాంశమేనని మనవిచేస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టు పూర్తి చేయాలంటే యింకా 30 కోట్ల రూపాయలు కావాలి. మనదగ్గర 30 కోట్ల రూపాయలే ఉంటే దానిని పోచంపాడు

ప్రాజెక్టుకు ఖర్చు పెట్టి 5 లక్షలు, 6 లక్షలు, తెలంగాణా ప్రాంతంలో వెనకబడ్డ ప్రాంతంలో మొట్టమొదట మాగాణి చేయడం న్యాయమా, లేక floods కోసం పోచంపాడు ప్రాజెక్టును అట్లా ఉంచి ఈ 30 కోట్ల రూపాయలు దీనికి divert చేయడమా అనేది కూడ చర్చనీయాంశమని మనవిచేస్తున్నాను. ఆ విధంగా గౌరవ సభ్యులు నిర్ణయం చేస్తే మాకేం అభ్యంతరం లేదు.

శ్రీ బి. నిరంజనరావు: ఏటా కోటి, రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి లేదా ?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:— 5వ ప్రణాళికలో flood and drainage problems కోసమని 5 కోట్ల రూపాయలు నిర్ణయించడం జరిగింది. సభ్యులు చాల మంది దీనిని నిర్లక్ష్యం చేస్తూ వచ్చారన్నారు. గోపాలకృష్ణయ్యగారు ఏదో accounts చెప్పి అప్పుడెప్పుడో రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు Accounts maintain చేసినట్లయితే యిదంతా మీకు వాపసు వచ్చేది. వాళ్ళే యింకా యివ్వాలనే ధోరణితో ఏదో మాట్లాడినారు. ఆ విధంగా లెక్క చూస్తే ఏ irrigation project అయినా కొన్ని సంవత్సరాల తరువాత దాని బాకీ పోతుంది మనం ఏ irrigation క్రింద కూడ ఏమి కానీ డబ్బు వసూలు చేసుకోకుండా ఉండాలి. అయితే మరి మిగతా కార్యక్రమాలు ఎట్లా సాగాలి. ఆలోచించండి. దాదాపు 2 కోట్ల రూపాయలు 100 సంవత్సరాల క్రితం ఈ ఆనకట్టకోసం ఖర్చు పెట్టాము అంటే అది ఈనాడు 200 కోట్ల రూపాయలు అవుతుంది అనుకుంటాను. ఆనాడు రెండు కోట్ల రూపాయలు సంపాదించడం ఎంత కష్టమో, ఎంత బాధాకరమో, ప్రభుత్వంయొక్క budget ను దృష్టిలో పెట్టుకుంటే ఈనాడు 200 కోట్ల రూపాయలు కూడ అంతే. ఆనాడు అక్కడ 2 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము అంటే అది అక్కడి వాళ్ళ డబ్బు కాదు. ఆ రోజులలో ఆ ప్రాంతంలో కరువు వస్తూ ఉండేది. ఎప్పుడూ floods వస్తూ ఉండేవి. అదంతా కరువు ప్రాంతంగా ఉండేది. ఆనాడు మద్రాసుగవర్నమెంటు గాని ఇంకో గవర్నమెంటుగాని రాష్ట్రం మొత్తంమీద వచ్చిన ఆదాయాన్ని తీసుకుపోయి అక్కడ ఖర్చుపెట్టింది. అందువల్ల ఎక్కడ డబ్బు అక్కడ వాళ్ళదే అనుకోవడం పొరపాటు అని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ కోసం 200 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవచ్చు. అదంతా అక్కడ రైతులు ఇచ్చినదేనా ? ఏ కార్యక్రమం చేసినా ప్రభుత్వం మొత్తం బొక్కసం నుంచి ఖర్చు పెడుతున్నాము. అదేదో వాళ్ళ స్వంతం వాళ్ళు యిచ్చారుఅని మాట్లాడడం అంత సబబు కాదని మనవిచేస్తున్నాను. మిత్రా కమిటీ report సంగతి మాట్లాడారు మిత్రా అంటే ఒక Expert. చాల మంది సభ్యులకు తెలుసు. ఇది technicalities తో కూడుకొన్న వ్యవహారం. ఆయన ఒక Chief Engineer మన నరసింగరావుగారు ఉన్నారు. కొంతమంది foreigners కూడ వారికి సహాయపడ్డారు వాళ్ళంతా ఆ ప్రాంతం అంతా చూసివారికి ఉన్న time లో వారికి దృష్టికి వచ్చినటువంటివి చాల వివరంగా వ్రాశారు. అందరు సభ్యులు అంగీకరించినది ఏమిటంటే వారు యింకా కొన్ని ప్రాంతాలు చూడలేదని, ముఖ్యమైన drains దీనిలో చేర్చలేదని, లేదా చిన్న చిన్న drains విషయం వారు పట్టించుకోలేదని చెప్పారు. మిత్రా కమిటీవారు వ్రాసినంత

వరకే యిది limit అయి ఉంటుందని మనవి చేయడం లేదు. మిత్రా కమిటీవారు యిచ్చిన report మనకు ఒక basis తప్ప దీనిలో ఉన్నవే చేసి మిగతావి చేయ కూడదనే ఆలోచన ఏమి లేదు. మనం ఒక master plan చేయబోతున్నాము. మిత్రా కమిటీలో ఉన్నవే కాకుండా యిప్పటికి ప్రభుత్వ దృష్టికి వచ్చినవే కాకుండా, యిప్పటికి ప్రజలు అనుకొంటున్నవే కాకుండా అక్కడ అవసరం ఆయినది ఏదైతే ఉంటుందో వాటినన్నిటిని సమగ్రంగా ఆలోచించి మళ్ళీ ఒక master plan తయారు చేసి చిన్నవిగాని పెద్దవిగాని ఈ problem శాశ్వతంగా వచ్చే 20, 30 సంవత్సరాల దాకా రాకుండా ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సమస్య పరిష్కారం చేయడం కోసం చేస్తున్న ప్రయత్నముగాని మిత్రా కమిటీ వారు చేసినదాని కోసమే యిది limit అయి ఉంటుందనే ఆలోచన పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. Public opinion విషయం చాలమంది మనవి చేశారు. ఈ బిల్లు circulate చేయమని. Public opinion అంటే దానికి అర్థం ఏవిధంగా చెప్పాలో తోచకుండా ఉన్నది. గౌరవ సభ్యులు చాలమంది సూచనలు యిదివరకే చేశారు. ముఖ్యంగా ఆ జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులను ముఖ్యమంత్రిగారి అధ్యక్షతలో గత మార్చి నెలలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. Division ఏ విధంగా ఉండాలి, rate ఏ విధంగా ఉండాలి. అనేదానిలో అభిప్రాయబేధాలు తప్ప on the whole సూత్రప్రాయంగా దీనికి అంగీకరించినది. అంతేకాకుండా బెజవాడలో పెద్ద conference....(interruption) ప్రజా అభిప్రాయం అంటే—287 మంది ఉండే శాసనసభలో 200 మంది చెపుతూఉంటే ప్రతీదానికి పేచి పెట్టడం ఎందుకు ? ప్రజాభిప్రాయం అంతకన్నా ఏమి కావాలి ? బెజవాడలో రైతులు జిల్లా పరిషత్ అధ్యక్షులు, పంచాయతి సమితి అధ్యక్షులు శాసన సభ్యులు అందరితో సమావేశం ఏర్పాటు చేశాము, వాళ్ళు ఏకగ్రీవంగా cess వేయవలసిందిగా తీర్మానం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం యొక్క ఆర్థిక యిబ్బందులు, ఆర్థిక వసతులు వారు బాగా దృష్టిలో పెట్టుకొన్నారు. ఇక్కడ Select committee లో రత్నసభాపతిగారు మమ్మలనందరినీ అక్కడికి తీసుకుపోవాలి అన్నారు. ఈ రోజులలో తీసుకుపోతే, ఏ రైతు రాడేమోనని నా అభిప్రాయం. ఎందుకంటే—ఊడ్పులు జరుగుతున్నాయి. మన కమిటీ మెంబర్స్ పోయామని వాళ్ళంతా పనులన్నీ వదలి పెట్టుకొని మన దగ్గరకు వచ్చి ఏదో represent చేస్తారు అంటే అదేమి లేదు, కాని వారు ఒకమాట చెప్పారు. ఆ flood ఎంత తీవ్రంగా వస్తుందో నష్టం ఏ విధంగా ఉంటుందో వారు చూస్తాము అంటే మేము తప్పకుండా చూపిస్తాము అన్నాము. అదృష్టం ఉండి వరదలు రాకూడదు. రత్నసభాపతిగారు చూడాలంటే యివి రావాలి. అట్లాంటి దురదృష్టం వస్తే తప్పకుండా రత్నసభాపతిగారికి చూపిస్తాము.

శ్రీ జి. లచ్చన్న: —దగ్గరఉండి చూపిస్తారా ?

